మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY









| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 21.08.2026 | సంపుటి : 01 | సంచిక : 232 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 21.08.2026 | Volume : 01 | Issue : 232 | Pages : 12 | Cost : 2/- |



## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

**- హజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు**



**మహాబలిపురం,ఆగస్టు 20 :** హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు

మిగతా2లో...

## సమస్యల పరిష్కారమే అసలైన
# సమాఖ్యవాదం

- దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు
- కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత
- పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**మహాబలిపురం,ఆగస్టు 20 :** కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్

మిగతా2లో...



## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

**- నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత**
**- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 20 :** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు.

మిగతా2లో...

## రాజీవ్ జయంతి సందర్భంగా
# కాంగ్రెస్ నివాళి

**వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం**

**ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ**




## ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనండి

**కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం**
**డిసెంబర్ 11 నుంచి 22 వరకు ఖేలో ఇండియా కార్యక్రమం**
**కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయాను మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానం**




## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు
# పరిష్కారం..

**కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం**

**ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు**

**అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్టు 20 :** 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్,

మిగతా2లో...



## పాలిటెక్నిక్‌ల విలీనంపై
# అపోహలు తగవు

**నైపుణ్య శిక్షణ అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన**

**కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్,ఆగస్టు 20 :** ఇటీవల స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీనంపై నెలకొన్న అపోహలకు మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనంపై కొందరు అపోహలు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పాలిటెక్నిక్‌లను మరింత అప్‌గ్రేడ్ చేసి, విద్యార్థులకు మెరుగైన నైపుణ్య శిక్షణ అందించాలనే ఉద్దేశంతోనే వాటిని స్కిల్ యూనివర్సిటీ

మిగతా2లో...

## అర్ధరాత్రి బావిలోకి
# దూసుకెళ్లిన కారు

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి**



**సిద్దిపేట,ఆగస్టు 20 :** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్స్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## తెలంగాణలో 22ఏ సెక్షన్
# దుర్వినియోగం

**హైదరాబాద్,ఆగస్టు 20 :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.

మిగతా2లో...

**రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ**



## సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

**అందుకు తనను బాధ్యులు చేయడం తగదు**

**క్రమశిక్షణ లేఖను ఉపసంహరించుకోవాలన్న కొండా సురేఖ**



# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు.సమస్యలు రాష్ట్ర సరిహద్దుల ను ప్రభుత్వ÷ళ్లై కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్?ఎఎ పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలకు తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, ప్రతి కొన్ని సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. షెడ్యూల్ లోని ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజనకు సంబంధించి 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను ఇప్పటికే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం?2014కు సంబంధించి సమస్యల పరిష్కారానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపింది. సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరుకుంటున్నప్పటికీ, అది తప్పనిసరిగా చట్టపరమైన వ్యవస్థ పరిధిలోనే ఉండాలని స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్?చీ సంస్థలకు సంబంధించిన ఆస్తుల విభజనను ఆంధ్రప్రదేశ్ కోరుతోందని, అయితే పునర్వ్యవస్థీకరణ చట్టంలో అందుకు స్పష్టమైన ఆధారం లేదని ఆయన చెప్పారు. సెక్షన్ 75 కింద సౌకర్యాల కొనసాగింపునకు సంబంధించిన అంశాలు మినహా ఎలాంటి ఆస్తుల విభజనకు చట్టపరమైన మద్దతు లేదని తెలిపారు. ఈ అంశం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిధిలో కూడా పెండింగ్‌లో ఉన్నందున, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా న్యాయపరమైన ప్రక్రియ ద్వారానే పరిష్కారం కనుగొనాలని కోరారు.

## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)

వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ÷ూల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమ వుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి' అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.

## ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనండి

**న్యూఢిల్లీ,ఆగస్టు 20 :** తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు / క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీసీ / ఎండీ సోనిబాలాదేవి న్యూఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి తెలంగాణను దేశ క్రీడా పటంలో మరింత బలమైన రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ల్గ÷లో ఇండియా కార్యక్రమ నిర్వహణ కోసం తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను మంత్రి వాకిటి శ్రీహరి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

## సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

**హైదరాబాద్,ఆగస్టు 20 :** తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారు. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సుస్మితా పటేల్ వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని పీసీసీని కోరింది. అలాగే క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి కూడా స్పందించారు. దీనిపై మంత్రి కొండా సురేఖను వివరణ కోరతామని అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు.

## రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

**న్యూఢిల్లీ,ఆగస్టు 20 :** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది.ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించు కున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యు వతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయా లు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ( సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల ని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసంధా నంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నా రు. సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని ప్రశంసించారు కర్ణాటక సీఎం డీకే శివకుమార్.

## పాలిటెక్నిక్‌ల విలీనంపై అపోహలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. బ్లూ కాలర్ ఉద్యోగాల్లోనూ తెలంగాణ యువత ముందుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల లెక్చరర్లు, సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగానే కొనసాగుతారని, వారి సర్వీసు భద్రతకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. డిప్యూటేషన్, బదిలీల విధానంలోనూ ఎలాంటి మార్పులు ఉండవని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసినప్పటికీ పాలిటెక్నిక్ ఫీజుల్లో ఎలాంటి మార్పు ఉండదని, విద్యార్థులు ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ పొందే విధానం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే పాలిసెట్‌ను కూడా కొనసాగిస్తామని తెలిపారు.

పాలిటెక్నిక్ విద్యార్థు లు, లెక్చరర్లకు విలీనంతో మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విద్యార్థులకు రూ.2 వేల స్టైఫండ్ అందించే అంశంపై కూడా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. వరంగల్‌లో విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకుని బదిలీ చేశామని తెలిపారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలిటెక్నిక్ కాలేజీలను పట్టించుకోలేదని విమర్శించారు. విద్యార్థుల ఆందోళనల వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందని ఆరోపించిన మంత్రి.. రాజకీయ పార్టీల తప్పుడు ప్రచారాన్ని విద్యార్థులు, ఉద్యోగులు నమ్మవద్దని సూచించారు. శక్తి శాఖ పేరును కార్మిక శాఖగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వస్తున్నాయని, శాఖ పేరులో 'కార్మిక' పదం కూడా ఉండేలా మార్పులు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు.

## భద్రాచలం ఐదు గ్రామాలు తెలంగాణలో కలపాలి: మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఆగస్టు 20 :**రాష్ట్ర విభజన అనంతరం పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాలను కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నించింది.

గురువారం మహాబలిపురంలో కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు ప్రధాన అంశాలపై కేంద్రం, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని, పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత పునరుద్ధరణకు ఏపి వాటా నిధులు విడుదల చేయాలని, ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర నిర్ణయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, భద్రాచలం, ఏలూరు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించేలా కేంద్రాన్ని కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలం పరిసరాల్లోని యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని తుమ్మల కోరారు.

ఈ ఐదు పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా, వాటి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 11,122.01 ఎకరాలు అన్నారు. 2024 జూలై 18న భారీ వర్షాలకు దెబ్బతిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి వద్ద ఉన్న పెద్దవాగు ప్రాజెక్టును శాశ్వతంగా పునరుద్ధరించేందుకు రూ.92.20 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 16 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, మొత్తం ఆయకట్టులో 85.25 శాతం(13,640 ఎకరాలు) ఏపి పరిధిలోనే ఉందన్నారు.శాశ్వత పునరుద్ధరణ వ్యయాన్ని ఆయకట్టు నిష్పత్తి ప్రకారం రెండు రాష్ట్రాలు భరించాలని, ఏపీ తన వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. గత ఫిబ్రవరిలోనే విజ్ఞప్తి చేసినప్పటికీ నిర్ణయం పెండింగ్‌లో ఉందని, రైతుల ప్రయోజనాల

# కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ లో చేరిక



ప్రజావాణి శాయంపేట మండలం లోని గోవిందాపురం గ్రామ మాజీ సర్పంచ్ నర్ర కుమార స్వామి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బూర పైడిత రాజు, నర్ర విక్రమ్ గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు గండ్ర జ్యోతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు వారికి గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పార్టీ బలోపేతం, గ్రామంలోని ప్రజా సమస్యలపై కలిసి పనిచేయాలని సూచించారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి.



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంతని మండలం లోఎక్లా స్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డు చంద్రయ్య అనే వ్యక్తి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అతని వెంటనే మంథని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లే లోపే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు కుటుంబంలో విషాదశీ నెలకొంది గత 30 సంవత్సరాలు నుండి చంద్రయ్య ఏక్లాస్పూర్ రేషన్ డీలర్ గా పని చేస్తున్నాడు ఈరోజు ఉదయం రేషన్ పోస్తూ ఉండగానే చాతిలో నొప్పి వచ్చిందని కుప్పకూలిపోయాడు మృతునికి ముగ్గురు పిల్లలు భార్య ఉన్నారు ఈ ఘటనతో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు విషయం తెలుసుకున్న స్థానికులు మృతిని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు

# ఇనుగుర్తిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుక

- రాజీవ్ గాంధీ తోనే ఆధునిక భారతదేశం సాకారం..
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్



ప్రజావాణి,ఇనుగుర్తి: మండల కేంద్రం ఇనుగుర్తిలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. సర్పంచిలు తమ్మడపల్లి కుమార్, నరేష్,ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి, చిన్ని వెంకన్న,దిశసభ్యులు గుజ్జునూరి బాబురావు, ఉప సర్పంచి సత్తూరి యాదగిరి ప్రభృతులతో కలిసి రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్,కుమార్, బాబురావు, శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ జన్మదినాన్ని సద్భావన దివస్ గా జాతి జరుపుకుంటున్నదన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణం రాజీవ్ గాంధీ తోనే సా కారమైందన్నారు. దేశంలో టెక్నాలజీ,టెలికాం రంగం, కంప్యూటర్ విప్లవం తీసుకువచ్చిన గొప్ప నేత రాజీవ్ అన్నారు. ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారన్నారు. గ్రామాల్లో స్థానిక స్వపరిపాలనకు పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందించడానికి నవోదయ పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము,పార్టీ నాయకులు మలిశెట్టి శ్యాం,రామ్ సలీం, కొనతం శ్రీను. మరద హరికృష్ణ గౌడ్,గుర్రం వెంకన్న గౌడ్,చందు,ప్రభాకర్,రమేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల రైతుల సమస్యలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందన



మంథని నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 20 ప్రజావాణి: కన్నాల గ్రామంలో డంప్ యార్డు మట్టి పొలాలను కప్పివేయడంతో నష్టపోయిన రైతుల సమస్యపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందించారు. గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఇటీవల మండల సర్వసభ్య సమావేశం లో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన గురువారం కన్నాల గ్రామాన్ని సందర్శించి డంప్యార్డు మట్టిని పరిశీలించారు. ఇకపై మట్టి పొలాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్జీ-3 జీఎం మధుసూదన్‌ను ఆదేశించారు. పంటలు కోసిన అనంతరం కన్నాల ఊర చెరువుకు వెళ్లే ఒర్రెను పూడికతీసి లైనింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో..అయ్యప్ప భక్త మండలి కమిటీఎన్నిక..

- అధ్యక్షులుగా నాయిని వెంకన్న.



ప్రజావాణి,ఇనుగుర్తి: మండలం లోని చిన్ననాగారం శ్రీ అయ్యప్ప భక్తమండలి కమిటీని స్థానిక శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో అయ్యప్ప భక్తులు సమావేశమై గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నాయిని వెంకన్న, ఉపాధ్యక్షులుగా,చెడుపాక శ్రీనివాస్,నిడిగంటి యాదగిరి,గౌరవ సలహాదారుగా మిత్తింటి బాలక్రిష్ణ,మాలె రమేష్,గుర్రం శ్రీనివాస్,గుండ్ల వెంకన్న(ఉప్పన్న)బండారి జంపయ్య లను ఎంపిక చేశారు.ప్రధాన కార్యదర్శిగా గుండ్ల సుధాకర్,కార్యదర్శిగా మద్దెల సుధాకర్, కోశాధికారిగా బొమ్మెర సంపత్, శాశ్వత సలహాదారుగా జర్నలిస్టులు బొలగాని యాకయ్య,గండు రమేష్, కార్యవర్గ సభ్యులుగా నాయిని కుమార్, చిర్రబోయిన సతీష్, కొయ్యడి రమేష్, మునిగంటి వెంకన్న, బైరు వేణు,మాదాటి రామ్మూర్తి, బానోతు నరేష్, గుగులోతు రాము, గోపు కవిత, వైదగుల కుమార్ రెడ్డి, గుండాల దుర్గ స్వామి,జర్పుల దేవేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాయిని వెంకన్న మాట్లాడుతూ గ్రామం తో పాటు సమాజం లో భక్తి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడానికి కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో అయ్యప్ప స్వామి సేవలో తరింప చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సీనియర్ గురుస్వాములు, స్వాములకు,భక్త బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఇనుగుర్తి లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి..
- దేవస్థానం ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు





ప్రజావాణి,ఇనుగుర్తి: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని చారిత్రక మహిమాన్విత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు తిరునహరి కృష్ణమాచార్యులు తెలిపారు. గురువారం ఆయన వివరాలు వెల్లడిస్తూ నేడు (శుక్రవారం) ఉ. 11-0గం.కు అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం ప్రారంభమవుతుందన్నారు.ఏ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే పవిత్రమైన హిందూ పండుగ అని విషదీకరించారు.వరలక్ష్మీదేవిని పూజిస్తే అష్టలక్ష్మి (ధాన్యం, ధైర్యం, సంతానం, విజయం, విద్యా, ధనం, గజ, సౌభాగ్య లక్ష్మి)లను పూజించినట్లేనని వివరించారు.ఈ వ్రతం ఆచరించడం ద్వారా సిరుల తల్లి కటాక్షంతో ఇంట్లో సుఖసంతోషాలు, ధనధాన్యాలు వెల్లివిరుస్తాయని చెప్పారు.వివాహిత మహిళలు తమ కుటుంబ శ్రేయస్సు కోసము, భర్త ఆయురారోగ్యాలతో వర్ధిల్లి దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేస్తారన్నారు.ఈ పవిత్రమైన వరలక్ష్మీ వ్రతంలో ఇనుగుర్తి పట్టణంతో పాటు పరిసర గ్రామాల మహిళలందరూ పాల్గొని వ్రతాన్ని ఆచరించాల్సిందిగా కోరారు.వరలక్ష్మి వ్రతంలో పాల్గొనేవారు సంబంధిత పూజా ద్రవ్యాలను ఎవరికివారు తీసుకురావాలని తెలిపారు.

# కృష్ణా జలాలతో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

- మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.







హుజూర్నగర్ ఆగస్టు 20 (ప్రజావాణి) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద 1648 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకు నీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను గురువారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మంత్రి అండర్ గ్రౌండ్ నందు పంపు హౌస్ పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ కృష్ణా నది మీద నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు 1,648 కోట్లు కాగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ 16 మెగా వాట్ల 4 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయడం ద్వారా మఠంపల్లి మండలంలో 9 గ్రామాలలో 20,466 ఎకరాలకు, మేళ్లచెరువు మండలంలో 5 గ్రామాలలో 15,829 ఎకరాలకు, చింతలపాలెం మండలంలో 9 గ్రామాలలో 16705 ఎకరాలకు మొత్తం 53000 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని, దీని ద్వారా 5,080 ఎస్ టి , 3540 ఎస్ సి, 8470 బి సి, 2205 ఓ సి కుటుంబాలు మొత్తంగా 19,295 కుటుంబాలు లబ్ధి పొందుతాయని, దీని కొరకు 191 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి వారికి నష్టపరిహారంగా 60 కోట్లు చెల్లించడం జరిగినదని, నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను వినియోగించుకుని ఈ ప్రాంతంలోని గ్రామాలను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ నాటికీ ప్రాజెక్టు రూఫ్ టాప్ లెవెల్, పంప్ హౌస్ పనులు పూర్తి అవుతాయని, వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని మంత్రి గుత్తందారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఇరిగేషన్ సీఈ నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల హామీలు అమలు చేయాలి:

- కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా







ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: ఆగస్టు 20కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీ, పోలీస్ తదితర ఉద్యోగ నియామకాలను నిర్ణీత కాలపట్టిక ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి అమలు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం కారణంగా వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు ప్రత్యేక వయోపరిమితి సడలింపు కల్పించాలని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి సంవత్సరం ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రైల్వేలు, బ్యాంకులు, పోస్టల్, రక్షణ రంగం, కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అవకతవకలను అరికట్టి నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని అశోక్ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వాల హామీల అమలుకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని కల్లెపల్లి అశోక్ హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపెల్లి రవీందర్, జి. జ్యోతి, జిల్లాల ప్రశాంత్, మొదంపల్లి శ్రావణ్, ఆర్ల సందీప్, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి నవీన్, ఆదికృష్ణ, బర్లా రాకేష్, సూరజ్, రాహుల్, లక్ష్మణ్, మారుతి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి, మండల విద్యాధికారి, నంగునూరు.









ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని నంగునూరు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణను జీవితంలో భాగంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు.అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం, ఆరవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించే మార్గదర్శకాలను పాటిస్తూ విద్యలో రాణించడంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మంద జానయ్య నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.సీనియర్ లెక్చరర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు మోడల్ జూనియర్ కళాశాల అనువైన వేదిక అని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు నూతనంగా చేరిన జూనియర్ ఇంటర్మీడియట్, ఆరవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థుల్లో స్నేహభావం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎ. శ్రీనివాస్, సి.హెచ్. రజని,శ్రీనివాస్,నర్సయ్య, సుధాకర్,పరశురాములు, రవీందర్‌రెడ్డి, స్వాతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఫ్రెషర్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# రామంతాపూర్ లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం, రామంతాపూర్ మెయిన్ రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని, ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ దని అన్నారు.టెలికాం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని, సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతం

- జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 20, ప్రజావాణి:**కాటారం మండలం రుద్రారంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ, కుమ్మరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 97 వల్ల విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు దెబ్బతింటాయని, వారిని కార్మికులుగా మార్చే పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సమీర్, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల గుండె రగిలింది... పాలిటెక్నిక్ భవిష్యత్ పై 'శక్తి' నీడలు!

- లాటరల్ ఎంట్రీకి బ్రేక్.. బీటెక్ కలలు చెల్లాచెదురేనా?
- శాంతియుత పోరాటంపై ఖాకీ ప్రతాపం.. సిఐ రఘుపతి రెడ్డిపై వేటు వేయాల్సిందే!
- కేసముద్రం పాలిటెక్నిక్ కాలేజ్ ఎదుట డీఎస్ఏ శ్రావణ్ గౌడ్ డిమాండ్ చేశారు.




**కేసముద్రం, ఆగస్టు 20, ప్రజావాణి.**పాలిటెక్నిక్ చదువుతున్న వేలాది మంది విద్యార్థుల కళ్లల్లో భవిష్యత్తుపై గందరగోళం, గుండెల్లో ఆవేదన కట్టలు తెంచుకున్నాయి. పాలిటెక్నిక్ విద్యను 'శక్తి' (స్కిల్ యూనివర్సిటీ) స్కీంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ 97 విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెడుతోందని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్ గర్జించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థుల గొంతుకై డీఎస్ఏ భారీ నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థుల హక్కుల కోసం జరిగిన పోరాటం హోరెత్తింది.

**కార్పొరేట్లకు ఊడిగమా?**

ఉన్నత చదువులకు మంగళమా?సమావేశంలో కామగోని శ్రవణ్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ప్రమాదకరమైన చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు.పాలిటెక్నిక్ పూర్తి చేసిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో చేరి ఉన్నత శిఖరాలను అధిరోహించే అద్భుత అవకాశం ఉండేదని గుర్తు చేశారు. అయితే, తాజా విలీనంతో ఆ పైచదువుల మార్గాన్ని ప్రభుత్వం పూర్తిగా మూసివేస్తోందని ఆరోపించారు. స్కిల్ యూనివర్సిటీ పేరుతో విద్యార్థులను కార్పొరేట్ కంపెనీలకు కేవలం చౌకబారు లేబర్లుగా మార్చేందుకే ఈ కుట్ర అని శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**న్యాయం అడిగితే గొంతు నులుముతారా?**

ఇటీవల మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట తమ భవిష్యత్తును కాపాడాలంటూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై డీఎస్ఏ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తోపులాట సాకుతో విద్యార్థుల గొంతు నులిమిన మహబూబాబాద్ సిఐ రఘుపతి రెడ్డిపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. "న్యాయం కోసం ప్రశ్నిస్తే గొంతు నొక్కేస్తారా? ఈ ఖాకీ జులుం సాగనివ్వం" అని హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి వివాదాస్పద జీఓ నెంబర్ 97ను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమం కేసముద్రం దాటి రాష్ట్రవ్యాప్తంగా దావానలంలా మారుతుందని విద్యార్థి లోకం హెచ్చరించింది. ఈ నిరసన సెగతోనైనా అధికారుల్లో, పాలకుల్లో చలనం రావాలని, విద్యార్థుల కళ్లల్లో ఆనందం చూసేవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ రణభేరిలో డీఎస్ఏ నాయకులు శివ, కమల్, జాషువా, వెంకటేశ్, సంపత్, సుమన్, గోవర్ధన్ తదితరులు విద్యార్థులకు అండగా నిలిచారు.

# ఉప్పల్ మహంకాళి బోనాల సందర్భంగా జర్నలిస్టులకు ఘన సన్మానం





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం ఉప్పల్ బోనాల పండుగను పురస్కరించుకుని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ మిత్రులకు ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు.జర్నలిస్టులకు శాలువాలు కప్పి సత్కరించి, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తెల్కల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ , ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, కదుకూరి ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యాకూబ్ పాషా,నెమ్మది వెంకన్న, దేవాతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కన్నాల గ్రామానికి జిల్లా కలెక్టర్.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం కన్నాల గ్రామాన్ని ఈరోజు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు ఈ నెల ఏడో తారీఖున మండల సర్వసభ్య సమావేశంలో ఓసిపి త్రీ ఆర్ జి టి నుండి డంప్యాడ్ వండర్ మట్టి వచ్చి నాటుబెట్టిన పొలాలను కప్పి ఇవ్వడంతో కన్నాల రైతులు తీవ్రంగా నష్టపోయారని మండల సర్వేసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రావడంతో గ్రామ సర్పంచ్ గుడి యాదవ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించి ఈరోజు డశీప్యాడ్ మట్టిని పరిశీలించారు ఇంకోసారి మట్టి రాకుండా చూడాలని ఆర్జీ 3 జి ఎం మధుసూదన్ ను కోరారు పొలాలు కోసిన వెంటనే కన్నాల ఊర చెరువుకు వెళ్లే ఒర్రెను పూడిక తీయాలని జిల్లా కలెక్టర్ ను గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య కోరారు వెంటనే స్పందించి గొర్రెను పూడిక తీసి లైనింగ్ వేయాలని అర్జీ త్రీ ఎం మధుసూదన్ కు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య సింగరేణి అధికారులు పాల్గొన్నారు

# బొల్లోనిపల్లి గ్రామంలో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్



**నల్లబెల్లి ఆగస్టు 20 ప్రజావాణి:** నల్లబెల్లి మండలం బోలోని పల్లిగ్రామంలో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ నిఖిల ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలునిర్వహించి, ఆరోగ్యంపైపలుసూచనలుఅందించారు. ఏఎన్ఎంలు రాజున , సుమలత, ఆశా వర్కర్ నీలాదేవి వైద్య శిబిరంలో సేవలందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధ సంతోష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉప సర్పంచ్ బోళ్ల సర్వేశంతో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది సేవలను సర్పంచ్ అభినందించారు.

# తెలంగాణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి

- విద్యార్థులకు విద్య దూరం చేసే ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి
- పేద విద్యార్థులు ఉన్నత విద్యలోకి ప్రవేశించకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.లాట్రల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ లోకి వెళ్ళె అవకాశం కోల్పోనున్న విద్యార్థులు
- తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయనని, మరో దారిలో అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.
- శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి. ఎాదీుజును బలోపేతం చేయాలి.
- SFI ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ అనంతరం భారీ ధర్నా
- విద్యార్థుల ఆందోళనతో కలెక్టరేట్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు
- కలెక్టరేట్ గేట్ వద్ద భారీ కేడ్లు ఏర్పాటు కలెక్టరేట్లోకి చొచ్చుకు వెళ్లేందుకు విద్యార్థుల ప్రయత్నం అడ్డుకున్న పోలీసులు
- విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్





**రాజన్న సిరిసిల్ల: ప్రజావాణి ఆగస్టు 21** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని SFI రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద విద్యార్థుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం దద్దరిల్లింది కలెక్టరేట్ ముందు విద్యార్థులు బైఠాయించారు విద్యార్థుల ఆందోళనతో భారీగా పోలీసులు మోహరించారు కలెక్టరేట్లోకి చొచ్చుకు వెళ్ళడానికి విద్యార్థులు ప్రయత్నించారు అడ్డుకున్న పోలీసులు తోపులాట జరిగింది అనంతరం అడిషనల్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటి బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.జీ.వో.ఎం.ఎస్.నెం: 97/ 2026 లో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ జాతీయ విద్యావిధానం లో భాగంగా ఏర్పాటు చేశారు. ఆనంద్ మహేంద్ర ను చైర్మన్ గా ఉన్న (పిపిపి)లో భాగంగా నడుస్తున్న యూనివర్సిటిలో విలీనంచేస్తే ప్రభుత్వ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. సాంకేతిక విద్య ప్రైవేటు పరం అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా వీటిని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో వీలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం లేదని, తక్షణమే ప్రభుత్వం తమకు వీలీనం చేసే ఉద్దేశ్యం లేదని ప్రకటన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ఎాలా/ప్రైవేటీకరణకు అప్పగించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరింది.రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యకు " స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్"(SBTET) కీలకమైన సంస్థ అని, దాని పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని SFI కోరుతుంది.ప్రభుత్వం శక్తి పాలసీ తీసుకుని వస్తే విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్ళాడానికి అవకాశం లేక అలాగే వారి అకడమిక్స్ ఏవరు నిర్ణయించాలో అర్థం కానీ పరిస్థితి ఉంటుందని, ఎస్బీటిఈటీని కొనసాగించి, దాని పరిధిలోని పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.

ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబొరేటరీలు, వర్క్షాప్‌లు, హాస్టళ్లు, భవనాలు, బోధనా సిబ్బంది తదితర అవసరాలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కల్పించాలని SFI డిమాండ్ చేస్తుంది.విద్యార్థులకే కాకుండా అదేవిధంగా ఇది అధ్యాపకులకు కూడా ప్రమాదంగా మారిందని తెలిపారు.పాలిటెక్నిక్ అధ్యాపకులు, సిబ్బందికి ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని, విద్యార్థుల ఫీజులను పెంచకుండా చర్యలు తీసుకోవాలని SFI కోరింది. SC, ST, BC, మైనారిటీ, EWS విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేసింది.ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నాణ్యమైన అధ్యాపకులు, ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కరిక్యులమ్‌తో పాటు ఉన్నత విద్యకు వెళ్లేందుకు సరైన అకాడమీక్ స్టాండర్స్ మరియు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలనిదSFI సూచించింది.పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాలతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిSFI డిమాండ్ చేస్తుంది ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను కాపాడుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, ఎాదీుజును బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు లేదని బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నట్లు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ఉంది. జాతీయ విద్యావిధానం -2020లో ఉన్న ప్రతి విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే రేవంత్ రెడ్డి ఈ జీ.వో.నెం :97 వెనక్కి తీసుకుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, నాయకులు సాయిరాం, రషీద్, ముబారక్, జశ్వంత్, సాయితేజ, విజయ్,బాలాజీ, ఆదిత్య, రేహాన్,మానస, అభిజ్ఞ,సంజన,ప్రణీత,విద్యార్థినివిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లకు ఆహ్వానం..

- ప్రవేశ గడువు 31 వరకు :కోఆర్డినేటర్ యాకయ్య



**ప్రజావాణి,ఇనుగుర్తి:** చదువు మధ్యలో మానివేసిన విద్యార్థిని విద్యార్థులు ఓపెన్ విద్యా విధానంతో 10వ,తరగతి,ఇంటర్మీడియట్ లలో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ స్థానిక హెచ్ఎం అమ్మ యాకయ్య, అసిస్టెంట్ కోఆర్డినేటర్ తాళ్ల ప్రణయ్ గురువారం ఒక ప్రకటనలోసూచించారు. టెన్త్, ఇంటర్మీడియట్ లలో అడ్మిషన్ పొందడానికి ఈనెల 31 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ఇనుగుర్తి హై స్కూల్ కు మంజూరైనట్లు పేర్కొన్నారు. టెన్త్ కోసం దరఖాస్తు చేసేవారు 14 సం.లు,ఇంటర్మీడియట్ కోసం15 సం.లు వయసు ఆగస్టు 31 వరకు నిండిన వారందరూ అర్హులని తెలిపారు.టెన్త్ లో ప్రవేశం పొందేవారు ఏ విధమైన విద్యార్హత లేకున్నా జైన్ కావచ్చని,ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ ఉండేవారు 10వ,తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన తర్వాత సాధారణ ఎస్ఎస్సి ఇంటర్ కు సమానమైన ప్రభుత్వ సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. ఆసక్తి గలవారు 93470 45680 మొబైల్ ను సంప్రదించాలని కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:** నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన దండు నర్సయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్ హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు.దీంతో హరీశ్‌రావు ఆదేశాల మేరకు నర్సయ్య కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి ఆపత్కాలంలో అండగా నిలిచిన హరీశ్‌రావుకు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, కోల మహేందర్‌గౌడ్, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్, ఉపసర్పంచ్ కోల శ్రీధర్‌గౌడ్, కోల సతీష్‌గౌడ్, దేవులపల్లి కనకయ్య, బడే రాజయ్య, వార్డు మెంబర్ ఆరె శ్రీనివాస్, దండు ఆంజనేయులు, జెల్ల మహేందర్, రాగుల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, బీఆర్ఎస్వీ నాయకుడు దాసరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో ఏ బి వి పి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సాంకేతి విద్యను పరిరక్షణన చేసేందుకు ఏ బి వి పి ఆధ్వర్యంలో రామంతపూర్ లో నాలుగవ రోజు ఉద్యమం ఉధృతం , రాష్ట్ర ముఖ్య మంత్రి దిష్టి బొమ్మ దహనం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సాంకేతిక విద్యను పరిరక్షణ చేపట్టాలని ,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన +.వా చీూ.97 లో అనేక విషయాలలో ప్రభుత్వం ఈ ఈ సి ఈ ట్ ద్వారా లాటరల్ ఎంట్రీ పై పూర్తిగా స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రామంతపూర్ ప్రధాన రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామ్ కిరణ్, ఎబివిపి ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్,కిరణ్, సంజయ్,భాను, భవిత్,రోషన్,రవి తేజ మరియు నగర కార్యకర్తలు పాల్గొన్నారు

# కోటగిరిలో గోశాల ఏర్పాటుకు గ్రామపంచాయతీ తీర్మానం

- ప్రభుత్వ స్థలం కేటాయించి గోశాల ఏర్పాటుకు సహకరించా లని ఎమ్మార్వో కు విజ్ఞప్తి.
- సర్పంచ్ బర్ల మధుకర్ నేతృత్వంలో కోటగిరి పంచాయతీ నుంచి ఎమ్మార్వో కి వినతి.



**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం కోటగిరి గ్రామపంచాయతీ పరిధిలో గోశాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గురువారం ఎమ్మార్వో గంగాధర్ కి వినతి పత్రం అందజేశారు.గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సభ్యులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బర్ల మధుకర్ మాట్లాడుతూ.ఈనెల 14న కోటగిరి గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశంలో గ్రామానికి చెందిన సుమారు 50 ఊరి పశువుల వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు,పంట నష్టాలపై జరుగుతున్న పరిణామాలను చర్చించి గోశాల నిర్మించేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు.అందుకు అనుగుణంగా ఊరి పశువులకు గోశాల ఏర్పాటు చేయడానికై ప్రభుత్వ భూమి కేటాయించాలని ఎమ్మార్వో గంగాధర్ కు వినతిపత్రంతో కోరడం జరిగిందని అన్నారు.ఈ గోశాల ఏర్పాటుతో గ్రామంలో ప్రమాదాలు తగ్గడంతో పాటు రైతులకు ఉపశమనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ కార్యదర్శి సందీప్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్స్,తదితరులు ఉన్నారు.

# వాహనాల వేగ నియంత్రణకు భారీ గేట్లు

- రాంపూర్ చౌరస్తాలో ఆరు గేట్ల ఏర్పాటు




**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:** జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో భారీ గేట్లు ఎంతగానో దోహదపడతాయని సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. ముఖ్యంగా జంక్షన్ రోడ్లు, అనుసంధాన రహదారులను గుర్తించడంతో పాటు వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ చౌరస్తాలో సిద్ధిపేట హనుమకొండ జాతీయ రహదారిపై వాస్విక్ ఫౌండేషన్, జనగామ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆరు భారీ గేట్లను రాజగోపాలపేట ఎస్సై వివేక్, స్థానిక సర్పంచ్ గోక మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగంగౌడ్‌తో కలిసి సీఐ విద్యాసాగర్, ఎస్సై వివేక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రాంపూర్ క్రాసింగ్ వద్ద ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రహదారిపై ఏర్పాటు చేసిన భారీ గేట్లతో వాహనాల వేగం నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహనదారులు జంక్షన్ ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరించి వేగాన్ని తగ్గించుకోవాలని సూచించారు.అదేవిధంగా పోలీసుల బందోబస్తు, వాహనాల తనిఖీల సమయంలోనూ ఈ భారీ గేట్లు పోలీసులకు ఉపయోగకరంగా ఉంటాయని సీఐ విద్యాసాగర్ తెలిపారు. రహదారి భద్రత కోసం స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ తన కుమారుడి జ్ఞాపకార్థం తన సంపాదనలో 33 శాతం నిధులను సేవా కార్యక్రమాలకు కేటాయించడం ప్రశంసనీయమని పోలీసు అధికారులు కొనియాడారు. రహదారి భద్రతతో పాటు ప్రజల సంక్షేమానికి ఫౌండేషన్ అందిస్తున్న సహకారానికి పోలీసు శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, నాయకులు శ్రీనివాస గౌడ్, రాకేశ్ రెడ్డి, వార్డు సభ్యులు, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిరంకుశంగా పాలిస్తున్నదని ఇప్పటి వరకు చేసిందేమి లేదు

- కూకట్ పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణా రావు, రాగిడి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి శేషాద్రి నగర్ క్యాంపు కార్యాలయంలోగురువారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ పరిపాలనపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు .ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి కాలయాపన తప్ప ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదని 22 ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు చేర్చి నానా ఇబ్బందులుకు గురి చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత జనవరిలో దాదాపు 8నెలల క్రితం కైతలాపూర్ లో రిజిస్ట్రేషన్ ఆఫీస్ శంకుస్థాపన కొరకు వచ్చినప్పుడు 22ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు ఉండడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని ఆనాడే చెప్పానని కానీ ఇప్పుడు ఏమీ తెలియనట్టు అధికారులు తప్పుతో ఇదంతా జరిగిందని ఒక మంత్రి క్షమాపణ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.. ఇలా ప్రజల ఆస్తులు 22ఋ సెక్షన్ లో చేర్చి వారి దగ్గరికి వచ్చి ముడుపులు సమర్పించిన వారికి ఉపశమనం కలిగిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయని దీనిపై కచ్చితంగా సి.బి.ఐ విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణలో కోటి ఎకరాలును ఈ 22 ఏ సెక్షన్ లో పెట్టడం వల్ల కచ్చితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని .ఇదా ప్రజాపాలన అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఇదంతా కేవలం డబ్బులు దండుకోవడానికి తప్ప మరి ఏదీ లేదని ఇప్పుడు అధికారులు తప్పంటూ మాట్లాడటం ఎంతవరకు సమంజసము అని అన్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తులో మీరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హితవు పలికారు ఉదాహరణకు కెపిహెచ్బి లోని వసంత్ నగర్ ,సర్దార్ పటేల్ నగర్ ,సి .బి. సి .ఐ .డి , సాయి నగర్,అలాగే ఆల్విన్ కాలనీ తులసి నగర్ ఇవన్నీ కూడా దాదాపు 50 సంవత్సరాల నుంచి పట్టా భూముల్లో ప్రజలు నివసిస్తున్నారని వీటిని కూడా 22ఎలో చేర్చడం ఏ ప్రాతిపదికన చేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడకపోతే కచ్చితంగా పోరాటం చేస్తామని దీన్ని వదిలే ప్రసక్తి లేదని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా పక్కనపెట్టి చివరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులు కూడా దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందని అన్నారు ఎన్నో కష్టనష్టాలను గూర్చి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రాణాలు అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీస్తే ఆ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు దీనిపై కచ్చితంగా సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఇంత జరుగుతున్నా మాకు తెలియదు అధికారులు తప్పు అంటూ అనడం ప్రజలపై వీరికున్న చిత్తశుద్ధి మనకు అర్థమవుతుందని కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ఆయన హయాంలో జరిగిన ఫ్లైఓవర్లు ఆసుపత్రుల నిర్మాణాలను ఇప్పుడు ప్రారంభించడం తప్ప ఇంకేమీ లేదని ఇప్పటికైనా ప్రజలు గ్రహించి వీరికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆధారాలతో సహా మేము ఈ ప్రభుత్వం చేసిన ఘన కార్యాలు వివరిస్తామని రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుకు వెళ్లడం ఆయనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయన డబ్బులు సంపాదించుకోవడం తప్ప ఇంకేమీ లేదని ఎద్దేవా చేశారు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల పక్షాన లేకుంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున కచ్చితంగా పోరాటం సాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు ,జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు ,సీనియర్ నాయకులు తులసీరావ్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ ఆశయాలతోనే దేశ ప్రగతి

- సద్భావనా దివస్ సందర్భంగా ఘన నివాళులు



**మొయినాబాద్, ఆగస్టు 20:** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లిగిద్ద సత్యనారాయణ అధ్యక్షతన గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మున్సిపల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తమ్మలి మానేయ, మండల ఉపాధ్యక్షుడు మరీ రవీందర్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొక్క వెంకటరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ (INTUC) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. కంప్యూటర్, ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన హయాంలో తీసుకున్న నిర్ణయాలు దేశంలో సమాచార సాంకేతిక విప్లవానికి బాటలు వేశాయని పేర్కొన్నారు.యువత రాజకీయాల్లో భాగస్వామ్యం పెంచే ఉద్దేశంతో ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడంలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కూడా ఆయన కృషి చేశారని అన్నారు.రాజీవ్ గాంధీ జయంతిని లి'సద్భావనా దివస్'లిగా నిర్వహించడం ద్వారా జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతి, సోదరభావం వంటి విలువలను ప్రజల్లో పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుంటున్నామని భానూరి శివశంకర్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ దేశ సమైక్యత, సామరస్యం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మీనాజుద్దీన్, కౌన్సిలర్ అశోక్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రటరీ అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దారేది కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గన్నెపాగ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గౌడ్, జయరాం రెడ్డి, బిక్షపతి ముదిరాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం

- మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జే లక్ష్మి
- మేడిపల్లి మండల ం భారత జాతీయ మహిళా సమైక్య 4వ మహాసభ ఘనంగా



**మేడిపల్లి ఆగస్టు 20( మన ప్రజావాణి)** మహిళల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా జాతీయ మహిళా సమైక్య పనిచేస్తుందని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జే లక్ష్మి అన్నారు.గురువారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో పీర్జాదిగూడ డివిజన్ 10వ,భగత్ సింగ్ నగర్ కాలనీలో కె మహాలక్ష్మి అధ్యక్షతన మేడిపల్లి మండలో భారత జాతీయ మహిళా సమైఖ్య నాలుగోవ మహాసభలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జే లక్ష్మి,అధ్యక్షులు హైమావతి,సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని,మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన అవకాశాలు కల్పించాలని అన్నారు.మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు,వివక్షతలు అరికట్టడంతో పాటు మహిళలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని,స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని, మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు.మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని,మహిళలకు సంబంధించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహాసభ తీర్మానించింది.మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి, సమాజంలో సమానత్వం, న్యాయం,ఆత్మగౌరవం కోసం పోరాటాలను మరింత బలోపేతం చేయాలని మహాసభ లో పిలుపునిచ్చినారు.

భారత జాతీయ మహిళా సమాఖ్య మేడిపల్లి మండల నూతన కమిటీ
కార్యదర్శి:ఆర్.సరిత
అధ్యక్షులు:- కె నర్సమ్మ
వర్కింగ్ ప్రెసిడెంట్:-పి ఆండాలు
సహాయ కార్యదర్శి:- జి రాజమ్మ
కార్యవర్గ సభ్యురాలుగా సిహెచ్ మాధవి,కే ప్రమీల, కే మహాలక్ష్మి,ఎస్ జ్యోతి, కౌన్సిల్ సభ్యులు బుచ్చమ్మ,సుధా,జి కమలమ్మ,జి నర్సమ్మ,జయమ్మ,సుబ్బమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

- దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహానీయుడిదే: నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు






**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 20( చిట్కూల్ )**ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు నడిపించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి రాజీవ్ గాంధీ నాంది పలికారని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. విమానయానం, టెలికమ్యూనికేషన్, కంప్యూటర్ రంగాల అభివృద్ధికి పన్నుల తగ్గింపు వంటి చర్యలతో సాంకేతిక రంగాన్ని ప్రోత్సహించారని తెలిపారు.రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగానే నేడు భారతదేశం సాంకేతిక రంగంలో ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు.భారతదేశ అభివృద్ధికి ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని నీలం మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగన్నగారి గోపాల్, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, నారాయణ దాసు, సంపత్, కాంగ్రెస్ నాయకులు అశోక్, శ్రీనివాస్, వీరేష్, అనిల్, రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలి..

- ఈ నెల 25న చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేయాలి..
- ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ..



**కోదాడ, ఆగస్టు 20/ ప్రజావాణి** ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడ వర్తక సంఘం ప్రాంగణంలో చలో కోదాడ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ తెలిపారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగల ఆదేశాల మేరకు గురువారం కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి సాధించుకున్నప్పటికీ, దళితుల సంక్షేమానికి ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత కుటుంబాలకు 'అంబేద్కర్ అభయహస్తం' కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, అసైన్డ్ భూములపై అమ్ముకునే హక్కు కల్పిస్తూ వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భూమి లేని దళితులకు భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యకు సహాయం, ప్రతి మండలంలో గురుకులాల ఏర్పాటును పూర్తి చేయాలన్నారు. హామీలను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్ మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కలకొండ ఆదినారాయణ, కుటుంబరావు, మరియమ్మ, మోషే,వినోద్,రాజయ్య, వీరబాబు,కార్తీక్, వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావంతో నీటి ఎద్దడి పొంచి ఉంది

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన





**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:** వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితుల ప్రభావంతో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో, అలాగే వేసవి కాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని తెలిపారు. తక్కువ నీటితో అధిక దిగుబడి, ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట రైతు వేదికలో మండల ప్రత్యేకాధికారి శివరంజని ఆధ్వర్యంలో ఎల్-నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని సూచించారు. బోరు బావుల వద్ద ఇంకుడు గుంతలు, పంట గుంతలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవచ్చని తెలిపారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. నీటి వృథాను అరికట్టి ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సూచనల మేరకు ఎల్-నినో ప్రభావంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే అధికారులు ఎల్-నినో ప్రభావంపై నామమాత్రంగానే అవగాహన కల్పిస్తున్నారని పలువురు సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారే తప్ప, అందుకు అవసరమైన విత్తనాలను మాత్రం సరఫరా చేయడం లేదని సర్పంచులు రేకులపల్లి సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, గోక మహిపాల్‌రెడ్డి విమర్శించారు.ప్రతి సమావేశంలో పామాయిల్ సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారని, అయితే పామాయిల్ సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా తగినంత ప్రయోజనం అందడం లేదని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పశువుల పాక, భూమి చదును చేయడం తదితర పనులకు పొందే ప్రయోజనాలను కలుపుకుని ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల పరిమితి ఉండటంతో పామాయిల్ సాగు చేపట్టే రైతులు పూర్తి స్థాయిలో లబ్ధి పొందలేక పోతున్నారని తెలిపారు. పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, ఆ సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం కింద మరింత ప్రయోజనం కల్పించేలా నిబంధనలను సడలించాలని సర్పంచులు కోరారు. రైతుల సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పామాయిల్ సాగు రైతులకు తగిన లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం స్వాతి, ఎంపీడీఓ ప్రభాకర రావు, ఎంపీఓ, ఏపీఓ, ఏఈఓలు, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు దాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ అందించని కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 24 లక్షల 18 వేల మందికి అందని యూనిఫార్మ్స్
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో తెలంగాణ రాష్ట్రంలో యూనిఫామ్ లేని 24 లక్షల మంది విద్యార్థులు
- "రైతులకు యూరియా ఇవ్వరు. విద్యార్థులకు బట్టలు ఇవ్వరు. ఇది ప్రజా పాలనా లేదా నిర్లక్ష్య పాలన నా"
- బిఆర్ఎస్ యువజన విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు అత్తెల్లి నాగరాజు



**చిన్నశంకరంపేట,ఆగస్టు20,మన ప్రజావాణి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఇప్పటికీ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్స్ (ఏకరూప దుస్తులు)అందించలేదు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కూడా లక్షలాది మంది పిల్లలు పాత బట్టల్లోనే పాల్గొన్నారు అని బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు అత్తెల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ గురుకుల మోడల్ స్కూల్ లలో కలిపి దాదాపు 24 లక్షల 18 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జత యూనిఫామ్ ఇవ్వాలి. అంటే మొత్తం ఏడాదికి కలిపి 48 లక్షల 36 వేల యూనిఫామ్స్ అవసరం. కానీ ఆగస్టు నెల వచ్చినా కూడా ఒక్క జత యూనిఫామ్ పంపిణీ చేయలేదు. టెండర్ పిలవడంలో నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ హయాంలో జూన్ 2వ వారానికి అన్ని స్కూళ్లకు యూనిఫామ్స్ వచ్చేవని ఇప్పుడు పంద్రాగస్ట్ అయినా పిల్లల ఒంటిమీదకి ఒక జత యూనిఫామ్ రాలేదని ఇదేనా ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. దీని ద్వారా తల్లిదండ్రులు కొత్త బట్టలు కొనలేక పిల్లలు డ్రాప్స్ ఓట్స్ పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓవైపు యూనిఫార్మ్స్ మరోవైపు గురుకుల హాస్టల్‌లో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉందని నిజామాబాద్ కరీంనగర్ మహబూబ్నగర్ జిల్లాల్లో పలు గురుకులాల్లో భోజనంలో పురుగులు ఈగలు వస్తున్నాయి అన్న వీడియోలు వైరల్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందేనని కడుపు నింపి నాణ్యమైన భోజనం ఒకవైపు ఇవ్వకుండా ఒంటికి బట్టలు కూడా ఇవ్వడం లేదని మరి కాంగ్రెస్ ప్రభుత్వం చేసేదేంటని కేవలం హామీలకే పరిమితమా అని ప్రభుత్వాన్ని అత్తిలి నాగరాజు ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన యూనిఫామ్స్ సరఫరా చేయాలని అలాగే గురుకులాల్లో ఆహార నాణ్యతను పెంచాలని డిమాండ్ చేశారులేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు."ఇటు రైతులకు యూరియా ఇవ్వరు" అటు విద్యార్థులకు బట్టలీవ్వరు "ఇదా ప్రజాపాలనా లేక నిర్లక్ష్య పలనా" అని అత్తెల్లి నాగరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి స్పందించి విద్యార్థులకు ఏకరూప వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు.

# అన్నదాత కుటుంబానికి అండగా బండారి మల్లయ్య ..

- మరణించిన సభ్యుల కుటుంబాలకు సహకార సంఘం భరోసా.
- రైతు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఛైర్మన్ రైతుల కోసం ఎల్లప్పుడూ ముందుంటాం.
- రైతులకు వ్యవసాయ సేవలుతో పాటు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తాము.
- బండారి మల్లయ్య సింగిల్ విండో ఛైర్మన్ బయ్యారం.



**ప్రజావాణి బయ్యారం ఆగష్టు 20**రైతుల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలవడమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో ఛైర్మన్ శ్రీ బండారి మల్లయ్య గారు అన్నారు. బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా కొనసాగుతూ ఇటువలే మృతి చెందిన సంగ్యాతండా గ్రామవాసి వాంకుడోత్ బాలు సభ్యుల కుటుంబాలు వాంకుడోత్ బోడి కి డీసీసీబీ ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి ((గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా రూ.1,00,000 (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బండారి మల్లయ్య గారు మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యత్వం పొందిన రైతులు, వారి కుటుంబాలకు కష్టకాలంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు సంరక్షణ సంక్షేమ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సభ్యులు అనారోగ్యంతో మృతి చెందిన సమయంలో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం కుటుంబానికి కొంతమేర భరోసాను కల్పిస్తుందని, రైతు కుటుంబాల్లో ఆపద సమయంలో సహకార సంఘం ఒక కుటుంబ సభ్యుడిలా అండగా నిలవాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నామని బండారి మల్లయ్య గారు తెలిపారు. రైతులకు వ్యవసాయ సేవలు అందించడంతో పాటు, వారి కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అనారోగ్యంతో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన డీసీసీబీ ఖమ్మం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ బండారి మల్లయ్య గారికి డైరెక్టర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కసనబోయిన శ్రీనివాస్, సహకార సంఘ కార్యదర్శి రేగళ్ల సురేందర్, స్టాఫ్ అసిస్టెంట్ తుడుం రాజేష్, గట్ల అనూష, రేగళ్ల గణేష్, సిబ్బంది మాలోత్ సురేష్, ఉప్పరిపల్లి వెంకటేష్, నీలారపు సతీష్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం--పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు20:**న్యూఢిల్లీలోని వీర్ భూమి వద్ద మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సమాధికి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ (సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 21వ శతాబ్దపు దేశంగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశ ప్రజలకు చిరస్మరణీయమని అన్నారు.సాంకేతిక రంగం,టెలికమ్యూనికేషన్స్, విద్య, యువత,గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని తెలిపారు.యువతే దేశ భవిష్యత్తు అనే దృక్పథంతో రాజీవ్ గాంధీ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

## హత్యకు గురైన ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి మృతికి సాయి మెరిట్ హైస్కూల్ సంతాపం





**ముదిగొండ ఆగస్టు 20 ప్రజావాణి ప్రతినిధి:**ముదిగొండ: నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి దారుణ హత్యకు గురైన ఘటన పట్ల ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు.ఆమె మృతికి సంతాపంగా పాఠశాలలో మౌనం పాటించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కందుల శంకరయ్య మాట్లాడుతూ, "గురువు అంటే కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు.. విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శి. అలాంటి ఉపాధ్యాయురాలు దారుణ హత్యకు గురికావడం అత్యంత బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారికి గౌరవంతో పాటు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సత్ప్రవర్తన, మానవీయ విలువలు, ప్రేమాభిమానాలు, నిగ్రహం, తప్పు--ఒప్పుల మధ్య తేడా వంటి విషయాలను చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి నేర్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "గురువును గౌరవించే సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా మాత్రమే మంచి సమాజాన్ని నిర్మించగలం. గురువుకు రక్షణ కల్పించడం అంటే సమాజ భవిష్యత్తును కాపాడుకోవడమే" అన్నారు.అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, వాటి వల్ల కలిగే అనర్థాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 23న శ్రీ వివేకానంద హైస్కూల్లో ఉచిత హెల్త్ క్యాంపు.

- రామకృష్ణ మఠం,సేవా సమితి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.
- బర్ల మధుకర్ చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ.
- ఉమ్మడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి.



**కోటగిరి/ప్రజావాణి:-**రామకృష్ణ మఠం హైదరాబాద్,రామ కృష్ణ సేవా సమితి కోటగిరి వారి ఆధ్వర్యంలో ఆగస్టు 23 న కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ నందు ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా శిబిరంపై అవగాహన కల్పించేందుకు కోటగిరి మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ చేతుల మీదుగా గురువారం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బర్ల మధుకర్, క్యాంప్ నిర్వాహకులు మాట్లాడుతూ. పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో ఈ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న కోటగిరి,పోతంగల్ మండల ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు స్ఫూర్తిదాయకం



**ఆత్మకూరు:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి పునాది వేశాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చిల్కానగర్ డివిజన్ నియోజకవర్గంలోనే నెంబర్ వన్ బన్నాల 59 లక్షల రూపాయలు వేయడంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనుల పర్యవేక్షణ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బీరప్ప గడ్డ డివిజన్లోని రామాలయం ఎదురుగా ఉన్న గల్లీలో శంకరయ్య కిరాణా షాప్ నుండి ముదిరాజ్ గౌడ్ స్మశాన వాటిక వరకు సుమారు 59 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎం ఎం సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్లోని అన్ని పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, మొదటగా మంచినీళ్ల పైపులైను, డ్రైనేజ్ పైపులైను పనులను అనంతరం స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు బీరప్ప గడ్డ డివిజన్ ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో కంటే నంబర్ వన్ గా తీర్చిదిద్దే విధంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు సేకరించి డివిజన్ ని నెంబర్ వన్ స్థాయికి తీసుకువచ్చామని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బీరప్ప గడ్డ డివిజన్ ప్రజల తరఫున కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్, వంజరి బాలాజీ, తిరుపతి యాదవ్ , వెంకట్ రెడ్డి, బంటి గౌడ్ , శంకరయ్య, బస్తీ వాసులు పాల్గొన్నారు

# చల్లా ధర్మారెడ్డి పరామర్శ

- శాయంపేటలో ముంత సూరపాపయ్య కుటుంబానికి పరామర్శ.. అండగా ఉంటామని భరోసా





ప్రజావాణి ఆగస్టు 20 నడికూడా గీసుగొండ: పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముంత రాజయ్య సోదరుడు ముంత సూరపాపయ్య మృతిచెందడంతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూరపాపయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సూరపాపయ్య మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద సమయంలో మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చల్లా ధర్మారెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా: చల్లా ధర్మారెడ్డి





నడికూడా ప్రజావాణి ఆగస్టు 20 గీసుగొండ, ఆగస్టు 20: పార్టీ బలోపేతం కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండలం విశ్వనాథపురం, కొమ్మాల గ్రామాల్లో ఆయన పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. విశ్వనాథపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వాంకుడోతు గోప్యానాయక్ కుటుంబాన్ని చల్లా ధర్మారెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వివిధ కారణాల తో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులు బొజ్జు కృష్ణ, బాగాది అభిలాష్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కొమ్మాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరాటి లింగారెడ్డిని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన బైరగోని విక్రమ్ కుటుంబాన్ని కూడా పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, వారికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డి పరామర్శ.. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా





నడికూడా ప్రజావాణి ఆగస్టు 20 పరకాల: పరకాల మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ శాతరాశి సనత్‌కుమార్ పెద్దమ్మ కటకం రుద్రమదేవి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం అలియాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుద్రమదేవి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. రుద్రమదేవి మృతి కుటుంబానికి తీరని లోటని, కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని పేర్కొన్నారు. గ్రామస్థులతోనూ ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చల్లా ధర్మారెడ్డి పరామర్శకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పర్నెం మల్లారెడ్డి



ప్రజావాణి నడి కూడా ఆగస్టు 20పరకాల: నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీమతి, శ్రీ దురుశెట్టి రజిత--చంద్రమౌళి దంపతుల కుమారుడు కళ్యాణ్, లక్ష్మీప్రియల వివాహ రిసెప్షన్ వేడుక పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ తిరుపతిరెడ్డి అరవింద్ ధర్మల హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ లో దళారీల దందా...?

- రైతు బజార్ లోని స్టాళ్ల కేటాయింపులో పూర్తి పరిశీలన చేయాలి.
- ప్రతి స్టాళ్లు నిర్వహించే వ్యక్తి నిజమైన రైతా కాదా విచారించాలి.
- బినామీల పేర్లతో వ్యాపారాలు సమగ్ర విచారణ చేపట్టాలి.
- కమిటీల పేరుతో అక్రమ వసూలు..!
- సొంత ఖర్చులకు వాడుకున్న అడిగే నాధుడు లేడు..!
- రైతు బజార్ లో మేమే నియంతలము.
- మార్కెట్ లో రైతుల స్థానంలో దళారులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్న చైర్మన్.
- నిజమైన రైతుకు కూరగాయలు విక్రయించుకునే హక్కు కల్పించాలి.
- రైతు బజార్ లో మార్కెట్ కమిటీ అధికారుల తనిఖీలు శూన్యం.




ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజార్ మార్కెట్ లో నిజమైన రైతులకు అన్యాయం జరుగుతుందని దళారుల కే ప్రాధాన్యననూ ఇస్తున్నారని నిజమైన రైతులు ఆరోపిస్తున్నారు. దీనితో బోనగిరి రైతు బజార్ లో నిజమైన కూరగాయలు విక్రయించకుండా దళారి వ్యాపారుల ఆధిపత్యం కొనసాగుతుందని బినామీ పేర్లతో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లోపించడం పట్ల రైతులకు అన్యాయం జరుగుతుందని ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపించి నిజమైన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. రైతు బజార్ లో ఉండే కొందరు దళారులు ఇక్కడ మేమే నియంతలను మేము చెప్పినట్లే వినాలి అంటూ కమిటీల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ సొంత ఖర్చులకు వాడు కుంటున్నారని నిజమైన రైతులు మండి పడుతున్నారు. అయితే ప్రస్తుతం రైతు బజార్ లో నిజమైన రైతులకు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం సక్రమంగా లభించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రైతు బజార్ లో కొన్ని స్టాలను రైతుల పేరుతో బినామీగా నిర్వహిస్తూ అసలైన రైతులకు సంబంధంలేని దళారులు మరియు వ్యాపారులు కూరగాయల వ్యాపారం చేస్తున్నారని విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీనివల్ల నిజమైన రైతులు తీవ్రంగా నష్టపోతుండగా వినియోగదారులు కూడా సరైన ధరలకు ఊరగాయలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. రైతు బజార్ లో ఉదయం 9 గంటల సమయంలో మార్కెట్ అధికారులు వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్న కొంతమంది వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ నిజమైన రైతులు తమ పంటలను విక్రయించడానికి అవకాశం కల్పించడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై నిష్పక్షపంగా విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది. కొంతమంది గిరిజనులు వారి సొంత పొలాలలో పండించుకున్న కూరగాయలు ఆకు కూరగాయలు కూడగా రైతు బజార్లో అమ్ముతున్న మార్కెట్ కమిటీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని , వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వి నేపథ్యంలో రైతు బజార్ లోని ప్రతిష్టాలను కేటాయింపు పొందిన ప్రతి వ్యక్తి నిజమైన రైతే నా..! స్టాల్ కేటాయింపులు నిబంధనల ప్రకారం జరిగాయా..! ఇతరుల పేరుతో బినామీగా వ్యాపారాలు జరుగుతున్నాయా..! బయటి మార్కెట్ నుంచి కూరగాయలు కొనుగోలు చేసి రైతు బజార్లో రైతుల పేరుతో విక్రయిస్తున్నారా..! అనే అంశాలపై మార్కెట్ కమిటీ అధికారులు సరైన సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని నిజమైన రైతులు ఆరోపిస్తున్నారు.







# మంథనిలో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 20, ప్రజావాణి: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కన్నాల గ్రామంలోని వ్యవసాయ భూములు, అడవి సోమనపల్లిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, సోమనపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మంథని మున్సిపల్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. కన్నాల గ్రామ రైతులు సింగరేణి నీటి కారణంగా వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం పెద్దస్థాయిలో ముంపు జరగలేదని తెలిపారు. భవిష్యత్‌లోనూ వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల పురోగతికి నెలవారీ లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సోమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్..విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని, విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణ పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య పనులకు అవసరమైన వాహనాలు,ఇతర సౌకర్యాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పాత సీసీ రోడ్ల మరమ్మతులతో పాటు అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణం,అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారుపట్టణంలో పారిశుద్ధ్యం,మౌలిక వసతుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసానికి బలోపేతం చెయ్యండి..

- జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పునాది ముఖ్యం.
- చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి.
- ప్రతి పిల్లవాడికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు వచ్చేలా ఉపాధ్యాయుల కృషి చేయాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

బూర్గంపాడు/మన ప్రజావాణి (20 ఆగస్టు 26): గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం రోజు బూర్గంపాడు మండలంలోని ఉప్పుసాక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రాజీవ్ నగర్ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం, విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును తానే స్వయంగా పిల్లల చేత ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో, పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు, చతుర్వేద ప్రక్రియల లోని అంశాలు, గుణకారాలు, బాగాహారాలు పిల్లలు అడిగిన వెంటనే చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు ప్రవేశపెట్టడంతో జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, ఉద్దీపకం వర్క్ బుక్ -3లో పిల్లలు సులభంగా అర్థం చేసుకొని వర్క్ బుక్ రాసే విధంగా ఎక్కువ శాతం కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన జనరల్ అంశాలు చేర్చడం జరిగిందని, మహనీయుల జీవిత చరిత్ర, వ్యాసాలు, టెక్నికల్ కు సంబంధించిన కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్ రోబోటిక్స్, ఇండియాకు సంబంధించిన కల్చర్, రైతులు పంటలు పండించే విధానం, అధికారుల యొక్క పేర్లు తెలిసే విధంగా చాప్టర్ తో పాటు ఓఎంఆర్ సీట్ పెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు బోధించేటప్పుడు పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వారికి బోధించుకుంటూనే ఓఎంఆర్ షీట్ పిల్లలు స్వతగా రాసేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఆర్పి శ్రీదేవి, హెచ్ఎం ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.





# దమ్మపేట మండలంలో అభివృద్ధి, ప్రజా సేవలపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

- పట్వారిగూడెం పీహెచ్‌సీలో ఏడాదిగా పనిచేయని అనాలసిస్ యంత్రంపై కలెక్టర్ ఆగ్రహం..
- "మీ ఇంట్లో పరికరం పనిచేయకపోతే ఇలాగే వదిలేస్తారా?"
- గండుగులపల్లిని మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయాలి
- 242 ఇళ్లలో సోలార్ యూనిట్ల ఏర్పాటు పూర్తి..
- గురుకుల పాఠశాలలో పరిశుభ్రత, మెనూ అమలులో నిర్లక్ష్యంపై ఆగ్రహం.
- ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు జారి...





**దమ్మపేట/మన ప్రజావాణి (20 ఆగస్టు 26):** దమ్మపేట మండలంలో అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గండుగులపల్లి మోడల్ సోలార్ గ్రామం, మదనపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దమ్మపేట మండలం పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రోగుల వివరాలు, వైద్యులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. రక్త పరీక్షల విభాగాన్ని పరిశీలించిన సందర్భంగా అనాలసిస్ యంత్రం పనిచేయకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. అది ఎప్పటి నుంచి పనిచేయడం లేదని సిబ్బందిని ప్రశ్నించగా, సుమారు ఏడాది కాలంగా పనిచేయడం లేదని తెలిపారు. యంత్రం నిర్వహణ, మరమ్మతుల కోసం ఇప్పటికే దరఖాస్తు సమర్పించామని సిబ్బంది వివరించారు. దీనిపై జిల్లా వైద్యాధికారిని ఫోన్‌లో సంప్రదించిన కలెక్టర్ "మీ ఇంట్లో ఏదైనా పరికరం పనిచేయకపోతే ఇలాగే వదిలేస్తారా?" అని ప్రశ్నించారు. సుమారు రూ.3 లక్షల విలువైన వైద్య పరికరం ఏడాది కాలంగా పనిచేయకపోయినా దాని మరమ్మతులు, నిర్వహణకు సకాలంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కీలకమైన పరికరాలు పనిచేయని పరిస్థితిలో ఉంటే వెంటనే స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వైద్య పరికరాల పనితీరును సమగ్రంగా పరిశీలించి, పనిచేయని పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలోని వైద్య పరికరాల నిర్వహణ బాధ్యతను సంబంధిత మెడికల్ అధికారి లేదా ప్రత్యేక అధికారికి అప్పగించాలని, అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మోడల్ సోలార్ గ్రామం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న సోలార్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానెళ్లను పరిశీలించి, సోలార్ యూనిట్ల ఏర్పాటు, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మొత్తం 424 మంది గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో స్లాబ్ ఉన్న 250 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటివరకు 242 ఇళ్లలో సోలార్ యూనిట్ల ఏర్పాటు పనులు పూర్తయ్యాయని వివరించారు. 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ యూనిట్‌ను ఒక్కో ఇంటికి సుమారు రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ ద్వారా సుమారు 8 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, లబ్ధిదారులు తమ గృహ అవసరాలకు వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేసి యూనిట్‌కు రూ.2 చొప్పున చెల్లిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్ సోలార్ యూనిట్ల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. గృహజ్యోతి పథకంతో పాటు సోలార్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మిగిలిన ఇళ్లలో సోలార్ యూనిట్ల ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, గ్రామాన్ని ఆదర్శవంతమైన మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేసేలా పనులను సమన్వయంతో, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మదలపల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, కిచెన్, డైనింగ్ హాల్, తరగతి గదులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లో చెత్తాచెదారం, అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన పాఠశాలలో తరగతి గదులను సైతం పరిశుభ్రంగా ఉంచకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, ఇతర ప్రాంతాలను వెంటనే పూర్తిస్థాయిలో శుభ్రం చేసి, తీసుకున్న చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజనంపై వివరాలు తెలుసుకున్నారు. ఆ రోజు మెనూ ఏమిటని, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించి భోజనం తయారీ, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. మెనూలో పేర్కొన్న కూర అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్ వార్డెన్‌ను ప్రశ్నించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఎందుకు అందించడం లేదని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. డైనింగ్ హాల్‌లో డస్ట్‌బిన్ ఉన్నప్పటికీ దానిని సక్రమంగా నిర్వహించకపోవడంతో హాల్‌లో అపరిశుభ్రత నెలకొనడంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు భోజనం చేసే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన కనీస బాధ్యతను కూడా విస్మరించడంపై ప్రశ్నించారు. డైనింగ్ హాల్‌తో పాటు పాఠశాలలోని అన్ని ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం కనిపించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, మెనూ అమలులో నిర్లక్ష్యం వహించినందుకు ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాధ్యతల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

అదేవిధంగా పాఠశాలలో విద్యుత్ సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్ అవసరమైన లైట్లు, ఇతర విద్యుత్ పరికరాలకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు పరిశుభ్రమైన పరిసరాలు, నాణ్యమైన భోజనం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా పాఠశాల నిర్వాహకులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ వెంట శిక్షణ డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట తహసీల్దార్ మురళి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 24 నుంచి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి.

- ప్రజలు తమ అర్జీలను నూతన ఐడీఓసీ కార్యాలయంలో అందజేయాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఆగస్టు 24వ తేదీ నుంచి నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ), ములుగులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎడమ వైపున ఉన్న సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖల సేవలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ములుగు గట్టమ్మ సమీపంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన అత్యాధునిక సౌకర్యాలతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లా స్థాయి శాఖల కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయడంతో ప్రజలు తమ పనుల కోసం వేర్వేరు ప్రాంతాల్లోని కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సులభంగా ప్రభుత్వ సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. విశాలమైన కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, ప్రజలకు అనుకూలమైన వసతులతో నూతన కలెక్టరేట్‌ను జిల్లా పరిపాలనకు కేంద్రబిందువుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఈ నెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను సమర్పించేందుకు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే సమయంలో ఈ మార్పును గమనించాలని సూచించారు. ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు తమ దరఖాస్తులను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై బస్టాండ్ లేక విద్యార్థులు,ప్రజల అవస్థలు

- ఆర్‌అండ్‌బీ అధికారులు సత్వరమే స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్-
- ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ యాదవ్.





**చిలుకూరు ఆగస్టు20(ప్రజావాణి)::** కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ఉన్న చిలుకూరు మండల కేంద్రంలో సరైన బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రవేటు కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ యాదవ్ తెలిపారు . వివిధ గ్రామాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులు బస్సుల కోసం రోడ్డుపక్కనే వేచి ఉండాల్సి వస్తోంది. ఎండ,వర్షాకాలము సమయంలో ప్రయాణికుల అవస్థలు పడుతున్నారని, వృద్ధులు, మహిళలు, చిన్నారులు సైతం బస్సుల కోసం రహదారి పక్కనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సులు రోడ్డుపైనే ఆగడంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా ఉందని స్థానికులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఆర్‌అండ్‌బీ అధికారులు సత్వరమే స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని, కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా ఉండే చిలుకూరు మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులను, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని కోరుతున్నారు. బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అప్పటివరకు ప్రయాణికుల కోసం తాత్కాలిక షెడ్డు, తాగునీరు, మరుగుదొడ్లు మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి

- వంగల నారాయణరెడ్డి హాజరై ఆశీర్వదించారు



**నడికూడా ప్రజావాణి ఆగస్టు 20** పరకాల: హనుమకొండ జిల్లా నడికూడా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దురిశెట్టి రజిత--చంద్రమౌళి (చందు) దంపతుల కుమారుడు కళ్యాణ్, లక్ష్మీప్రియల రిసెప్షన్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగాబి వంగల నారాయణరెడ్డి గారు కార్యక్రమంలో దంపతులకు శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిద్దాం...

- ప్రభుత్వ విప్ సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు.
- విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.





**ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి , పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ పట్ల తనకున్న గౌరవానికి గుర్తుగా , ప్రజల పట్ల ఆయన చూపిన సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సొంత నిధులతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. జయంతి సందర్భంగా ఆ విగ్రహాన్ని అధికారికంగా ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మోట కొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ముందుగా నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాకు చేరు కున్నారు. అక్కడ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనము అందించే నిజమైన నివాళి అని అన్నారు. దేశాన్ని ఆధునిక , సాంకేతికంగా అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువతకు రాజకీయాల్లో , పాలనలో ప్రాధాన్యత కల్పించడం , దేశంలో సాంకేతిక రంగా నికి ప్రోత్సాహం అందించడం , ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేయడం వంటి అనేక కీలక నిర్ణయా లతో రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధి , యువత సాధి కారత , ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలన్న ఆయన ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు , రైతులు , మహిళలుశ, యువత , బడుగు బల హీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని బీర్ల అయిలయ్య తెలిపారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం , అభి వృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజలకు విద్య , వైద్యం , సంక్షేమం , గృహ నిర్మాణం , మహిళా సాధికారత , రైతు సంక్షేమం తదితర రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి , గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించు కుంటూ , ఆయన కలలు కన్న ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, యువజన నాయకులు , మహిళా నాయకులు , అభిమానులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన మండల విద్యాధికారికి ఘనంగా సన్మానం



**చిలుకూరు ఆగస్టు 20(ప్రజావాణి):** నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్జీ శివకుమారిని మండల విద్యా వనరుల కేంద్రంలో చిలుకూరు మండల ప్రైవేట్ పాఠశాలల వ్యవహార్తలు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు డిజిటల్ యుగం కావున అపార్ ఐడీలు, విద్యార్థుల ప్రోగ్రెసివ్ మార్కులను వెంటనే ఆన్లైన్లో సబ్మిట్ చేసి జిల్లాలో చిలుకూరు మండలం ముందంజలో ఉండే లాగా ప్రతి పాఠశాల ఉండాలని సూచించారు. తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి జిల్లాలో మండలానికి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గవిని ఆంజనేయులు, రాజశేఖర్, వీరభద్రం, తిరపయ్య, విజయ, డానియేల్ మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల వ్యవహార్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలే స్ఫూర్తి: మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:** భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలను ప్రోత్సహించి దేశంలో సాంకేతిక విప్లవానికి బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ దేశాన్ని అభివృద్ధి, ఆధునికీకరణ దిశగా నడిపించిన దార్శనిక నాయకుడని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్, గుట్టం రంగారెడ్డి, పాక్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్రచారి, శివరాత్రి మైసయ్య, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ బొల్లు సంజీవ్, సదానందం, బోజు రాములు, రాజు, మహేష్, భాను, సందీప్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:** స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అచ్చిన సత్తయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధి, నవభారత నిర్మాణం కోసం రాజీవ్‌గాంధీ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. యువతకు, సాంకేతిక రంగానికి, స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించి దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ముక్కెర లింగం, బీసీ సెల్ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, మండల నాయకులు గౌరబోయిన సంపత్, బాగు శ్రీకాంత్ యాదవ్, దాసరి కిషన్, తుపాకుల శ్రీనివాస్, బస్వరాజు రాములు, పంగ శేఖర్, భూమయ్య, సురేష్, శేఖర్, మైసయ్య, ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ





**మేడ్చల్ ఆగస్టు 20(ప్రజావాణి):-** వాహనదారులు, పాదచారుల అవస్థలు.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు జాతీయ రహదారిపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు రోడ్డుపైకి చేరడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంతాలు కంపుకొడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటిలోంచి వాహనాలు వెళ్లాల్సి రావడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నడిచే పాదచారులు కూడా మురుగు నీటిని తప్పించుకుంటూ అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, పొంగిపొర్లుతున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ అధికారులను వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పీహెచ్డీ పట్టా పొందిన మోహన్ నాయక్ ను అభినందించిన మెదక్ ఎమ్మెల్యే



**చిన్నశంకరంపేట,ఆగస్టు20, మన ప్రజావాణి:** ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి డాక్టరేట్ పట్టా పొందిన శంకరంపేట మండల పరిధిలోని కామారం తండా గ్రామానికి చెందిన డాక్టర్ మోహన్ నాయక్ ను మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మెదక్ రామయంపేట్ మున్సిపల్ చైర్మన్లు వివిధ మండలాల పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మోహన్ నాయక్ మాట్లాడుతూ మారుమూల తండా నుంచి ఒక గిరిజన బిడ్డగా పిహెచ్డి పట్టా పొందడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# నంగునూరు ఎంపీడీవోగా సిహెచ్ శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 20:** నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) సీహెచ్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెద్దపల్లి మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ పదోన్నతిపై నంగునూరు ఎంపీడీవోగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి 'డయల్ యువర్ డిపో మేనేజర్'



**మేడ్చల్ ఆగస్టు 20(ప్రజావాణి):-** ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించేం దుకు మేడ్చల్ ఆర్టీసీ డిపోలో 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు బస్సుల నిర్వహణ, సర్వీసులు, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులపై వారి నుంచి నేరుగా సూచనలు, సలహాలు స్వీకరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీమతి పరిమళ తెలిపారు. ఈ కార్యక్రమం ఆగస్టు 21, శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు కొనసాగనుంది. మేడ్చల్ డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు, సలహాలను 9959226152 నంబర్‌కు ఫోన్ చేసి డిపో మేనేజర్‌కు తెలియజేయవచ్చు. ప్రయాణికుల నుంచి వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# శక్తి వద్దు.. పాలిటెక్నిక్‌ను యథావిధిగా కొనసాగించాలి

- **నాలుగో రోజు భోజన విరామ సమయంలో పాలిటెక్నిక్ ఉద్యోగుల నిరసన**





**ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు 20 :** పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగులు నాలుగో రోజు భోజన విరామ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి పథకంలో భాగంగా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావద్దంటూ ఉద్యోగులు నినాదాలు చేశారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నిరసనలో ఉద్యోగులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల రాష్ట్రంలో నాణ్యమైన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ విద్య ద్వారా సాంకేతిక నైపుణ్యాలు పొందుతున్న వేలాది మంది విద్యార్థుల విద్యా ప్రస్థానంపై ఈ నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్య ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఉద్యోగులు తెలిపారు. కళాశాలల స్వరూపంలో మార్పులు తీసుకురావడం వల్ల విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని, ఫలితంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన విద్యా విధానం, బోధనా ప్రమాణాలు, ప్రయోగశాలలు, సాంకేతిక శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపక వ్యవస్థ ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేకతలను కాపాడుతూ పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకువచ్చే ముందు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయడానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న అధ్యాపక, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ప్రయోగశాలలు, సాంకేతిక పరికరాలను ఆధునికీకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్య భవిష్యత్తును కాపాడేందుకు ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ భోజన విరామ నిరసన కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అభినవ్, రాజేష్, సయ్యద్ షాహెబాజ్, పాతూరి శ్రీనివాస్‌రెడ్డి, రాజమౌళి, కవిత, జ్యోతి, వైదేహి, దీపిక, సంతోష్, కిషోర్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల జెన్కో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- **ఆమరణ నిరాహార దీక్షకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు**
- **మంత్రి ఉత్తమ్ సొంత నియోజకవర్గంలో కార్మికులకు అన్యాయం: ఒంటెద్దు నరసింహారెడ్డి**



**?చింతలపాలెం ఆగస్టు 20 (ప్రజావాణి):** పులిచింతల టీజీ జెన్కో పిసిహెచ్ ఈఎస్ ప్లాంట్‌లో గత 16 నుంచి 20 ఏళ్లుగా పనిచేస్తున్న 12 మంది స్థానిక కార్మికులను పూర్తిస్థాయి ఆర్టిజన్‌లుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 8వ రోజుకు చేరుకుంది. గురువారం దీక్షా శిబిరాన్ని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించి, కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా సేవలందిస్తున్న స్థానిక కార్మికులకు ఆర్టిజన్ హోదా ఇవ్వకుండా సాధారణ అవుట్‌సోర్సింగ్‌గా మారుస్తూ జెన్కో యాజమాన్యం తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గంలో గతంలో కార్మికులు దీక్ష చేపట్టినప్పుడు హామీలు ఇచ్చి విరమింపజేశారని, తీరా ఇప్పుడు 12 మంది కార్మికులను అన్యాయంగా విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జెన్కోలో ఆంధ్ర అధికారుల పెత్తనం కొనసాగడం శోచనీయమన్నారు.?8 రోజులుగా దీక్ష కొనసాగుతుండటంతో కార్మికుల ఆరోగ్యం క్షీణిస్తోందని, వారి ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే ప్రభుత్వమే, జెన్కో యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం, జెన్కో సీఎండీ తక్షణమే జోక్యం చేసుకుని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, చింతలపాలెం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకట్‌రెడ్డి, మధిర సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కోటేశ్వరరావు, సర్పంచ్ కందుల రాంకోటిరెడ్డి, మాజీ సర్పంచ్ పెరుగు సుబ్బారావు, గోపిరెడ్డి శివశంకర్‌రెడ్డి, మేడిశెట్టి నరసింహారావు, షేక్ మహబూబ్ అలీ, మాజీ ఉపసర్పంచ్ కందుకూరి కాటయ్య, సుభాష్ చంద్రబోస్, గుజ్జుల రామిరెడ్డి, వీరమల్ల సుందరయ్య, కాంశెట్టి వెంకటేశ్వర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా ఇంద్రానగర్‌లో రోడ్డు వెడల్పు పనులు

- **ఒకవైపే రోడ్డు తొలగిస్తున్నారంటూ కాలనీ వాసుల ఆగ్రహం**





**మేడ్చల్ ఆగస్ట్ 20(ప్రజావాణి):-** మేడ్చల్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో గురువారం ఉదయం రోడ్డు వెడల్పు పనులు రసాభాసగా మారాయి. రోడ్డు విస్తరణలో అధికారులు, కాంట్రాక్టర్ ఒకవైపు మాత్రమే రోడ్డు తొలగిస్తున్నారని ఆరోపిస్తూ స్థానికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. రోడ్డు వెడల్పు చేయాలంటే ఇరువైపులా సమానంగా స్థలం తీసుకోవాల్సి ఉండగా, కాంట్రాక్టర్ ఒకవైపునే పనులు చేపడుతున్నారని కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అదే సమయంలో అక్కడికి చేరుకున్న మేడ్చల్ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. అధికారులు, కాలనీవాసులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేశారు. అయితే అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో స్థానికులకు, అధికారులకు మధ్య మరోసారి వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానికుల అభ్యంతరాలను పట్టించుకోకుండానే అధికారులు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు విషయంలో అందరికీ సమానంగా న్యాయం చేయాల్సిన అధికారులు ఒకవైపు వారికి మాత్రమే అనుకూలంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇరువైపులా సమానంగా రోడ్డు విస్తరణ చేపట్టాలని, లేదంటే రోడ్డు పనులు చేపట్టవద్దని కాలనీవాసులు డిమాండ్ చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం గరిసెల సురేందర్ ముదిరాజ్





**మేడ్చల్ ఆగస్టు 20 (ప్రజావాణి):-** గుండ్ల పోచంపల్లి, 299 డివిజన్ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గుండ్ల పోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం గౌడవల్లిలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి గరిసెల సురేందర్ ముదిరాజ్‌తో పాటు మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాలకుర్తి మురళి గౌడ్, దాసరి శంకర్ యాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన ఎంతో ముందుచూపుతో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సురేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గడిల కృష్ణారెడ్డి, గుండ్ల పోచంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరంగవరం నవీన్ ముదిరాజ్, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు కావేరి శేఖర్ ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షులు చిల్ల సాయి ముదిరాజ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు గడిల రాఘవేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీడివిజన్ నాయకులు, సుతారిగూడ మాజీ ఉపసర్పంచ్ చిల్ల వెంకటేష్ ముదిరాజ్, కందాడి రవీందర్ రెడ్డి,చిన్ని కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

- శక్తి పాలసీ, జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ
- లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో జేఎన్‌జీ ఉద్యమం చేపడతాం
- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్







**నడికూడా ప్రజావాణి ఆగస్టు 20** హనుమకొండ: పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన శక్తి పాలసీతో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల బంద్ నిర్వహించగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యా సంస్థలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల విద్యాభవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, హాస్టళ్లు, ల్యాబ్‌లు, భవనాలు, నిధుల కొరత వంటి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం.. విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే విధానాలను తీసుకురావడం సరికాదన్నారు.
శక్తి పాలసీ, జీవో నంబర్ 97ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా మరో జేఎన్‌జీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# చేనేత వస్త్రాలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రత్యేక గుర్తింపు తేవాలి...

- చేనేత సహకార సంఘాల ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష.



**ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**గురువారం రోజు వీడియో కాన్ఫరెన్స్ హల్ లో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో ట్రేడ్ పోచంపల్లి క్యూ ఆర్ కోడ్ పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోచంపల్లి చేనేత వస్త్రాలకు దేశ , విదేశాల్లో మరింత గుర్తింపు తీసుకు రావడంతో పాటు మార్కెటింగ్ అవకాశా లను పెంచేందుకు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా అసలైన చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని , మార్కెట్‌లో నకిలీ వస్త్రాలను అరికట్టేందుకు ఇది ఎంతగానో ఉప యోగపడుతుందని పేర్కొన్నారు. క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సంబంధిత చేనేత వస్త్రం తయారీ విధానం , దాని ప్రత్యేకతలు,వస్త్రాన్ని తయారు చేయడానికి పట్టిన సమయం , అలాగే ఆ వస్త్రాన్ని నేసిన చేనేత కార్మికుడికి సంబంధించిన వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోచంపల్లి చేనేత కళాకారుల నైపుణ్యం , సంప్రదాయ డిజైన్లు , ప్రత్యేకమైన నేసే విధానానికి ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రచారం కల్పించేందుకు ఈ విధానం దోహద పడుతుందని కలెక్టర్ అన్నారు. చేనేత సహకార సంఘాలు , నేత కార్మికులు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని సమర్థవంతం గా వినియోగించుకొని చేనేత రంగ అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఏ . శ్రీనివాస రావు , చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో విద్యార్థులకు 500 మొక్కల పంపిణీ









**హసన్‌పర్తి । మన సమగ్ర ప్రజావాణి న్యూస్**హసన్‌పర్తి 66వ డివిజన్ పరిధిలోని అసంపర్తి సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం (20-08-2026) వన మహోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ (NGC) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, గౌరవ అతిథులుగా కాజీపేట పురుషోత్తం, మాజీ అటవీశాఖ అధికారి మరియు యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ (ఖఫీజ్రూ) జిల్లా అధ్యక్షులు, 66వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వకుళాభరణం శ్రీనివాస్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గత 35 సంవత్సరాలుగా మొక్కల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. విద్యార్థులు మొక్కలను నాటడంతో పాటు వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. విద్యార్థుల కోసం హార్టికల్చర్ శాఖ తరఫున 500 మొక్కలను అందజేసినట్లు తెలిపారు.కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51A(g) ప్రకారం పర్యావరణాన్ని పరిరక్షించడం, అడవులు, వన్యప్రాణులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతో పాటు ప్రతి మొక్కకు జన్మదిన వేడుకలు నిర్వహించేలా పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు నాటే విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు.మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్' స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. గత 35 సంవత్సరాలుగా సుజాత విద్యానికేతన్ పాఠశాల పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం సుమారు 500 మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ.. పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ (NGC) ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 40 వేల మొక్కలను నాటి, వాటిని సంరక్షించినట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషికి పాఠశాలకు ఆరు సార్లు పర్యావరణ మిత్ర జాతీయ అవార్డులు లభించాయని, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా కూడా సత్కారం అందుకున్నామని తెలిపారు.ఇకపై కూడా మట్టి వినాయక విగ్రహాల తయారీ, ఉచిత పంపిణీ, పేపర్ కైట్స్ డే, కాలుష్య రహిత దీపావళి తదితర పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సమాజహితం వంటి విలువలను నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఏ. వెంకట్, నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, ఈ. ప్రవీణ్, రాధాకుమారి, సబిహాబేగం, మానస, అరుణ, గీత, జి. సంధ్య, సిహెచ్. సంధ్య, జి. దేవిక, ఎల్. సరిత, స్వప్న, ప్రవళిక, లావణ్య, దివ్యరాణి, సుచిత్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ప్రకృతి పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తారని ఆశిస్తున్నాము

# విశిష్టమైన కృషిని స్మరించుకుంటూ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు





**హసన్‌పర్తి రిపోర్టర్ । 20/08/2026**
హసన్‌పర్తి: వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు హసన్‌పర్తి 66వ డివిజన్ బస్టాండ్ ఆవరణలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా గొర్రె కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. సద్భావ దివస్ సందర్భంగా కోట్లాది మంది ప్రజల్లో ఆశలు నింపి, 21వ శతాబ్దపు అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేసిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.యువతపై ఆయనకు ఉన్న అపారమైన విశ్వాసం, సాంకేతిక పురోగతిపై ఆయన చూపిన దూరదృష్టి, కొత్త ఆలోచనలు మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించిన విధానం ఆయన వారసత్వాన్ని నేటికీ సజీవంగా నిలిపాయని అన్నారు.రాజీవ్ గాంధీకి అందించగల అత్యంత అర్థవంతమైన నివాళి భారతదేశంలో సామరస్యం, సమరసత్వం, సమైక్యత స్ఫూర్తిని మరింత బలోపేతం చేయడమేనని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు గాఢమైన నివాళులు అర్పిస్తూ, దేశ నిర్మాణానికి ఆయన అందించిన అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 20 (ప్రజావాణి):-** నవభారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మేడ్చల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యం కల్పించి, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని అన్నారు.అలాగే గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందేలా చర్యలు తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. యువతకు రాజీవ్ గాంధీ ఒక ఐకాన్‌గా నిలిచారని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ముందున్న ప్రధాన కర్తవ్యమని నాయకులు అన్నారు. ఇందుకోసం యువత, పార్టీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఓటు హక్కుపై చిన్నారులకు అవగాహన.. గీతా స్కూల్లో స్కూల్ నాయకుడి ఎన్నికలు

- ఎక్స్‌అఫీషియో మెంబర్, ముఖ్యఅతిథిగా మాద్రి పృథ్వీరాజ్





**పటాన్చెరువు,ఆగస్టు20 (ప్రజావాణి):**శాంతినగర్‌లోని గీతా స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల స్కూల్ లీడర్ ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్య విధానాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికలను నిర్వహించారు.కార్యక్రమానికి ఎక్స్‌అఫీషియో మెంబర్, ముఖ్యఅతిథిగా మాద్రి పృథ్వీరాజ్ హాజరై విద్యార్థుల ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొని తమకు నచ్చిన నాయకుడిని ఓటు ద్వారా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకుడిని ఎలా ఎన్నుకోవాలి? ఓటు ఎందుకు వేయాలి? మన ఓటుతో ఎలాంటి మార్పు తీసుకురావచ్చు? అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు కేవలం హక్కు మాత్రమే కాదని, భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత అని పేర్కొన్నారు. నాయకుడిని ఎన్నుకునేటప్పుడు వ్యక్తిగత పరిచయాలు, ప్రలోభాలకు కాకుండా నాయకత్వ లక్షణాలు, బాధ్యత, నిజాయితీ, సేవాభావం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఎన్నికైన నాయకుడు తనను ఎన్నుకున్న విద్యార్థుల సమస్యలతో పాటు పాఠశాల అవసరాల పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలనే భావనను చిన్న వయసులోనే విద్యార్థుల్లో పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దేందుకు గీతా స్కూల్ చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలో వేసిన ఈ ఓటు.. భవిష్యత్తులో సమాజం కోసం వేసే బాధ్యతాయుతమైన ఓటుకు తొలి అడుగు అని పేర్కొన్నారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 20**రామగిరి మండలం సుందిల్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ జనగామ సదానందం,గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,వార్డు సభ్యులు గర్రెపల్లి చంద్రకళ నరేష్ గౌడ్, రామగిరి స్టాలిన్ లు గురువారం స్వయంగా పరిశీలించారు.పాఠశాలను సందర్శించిన వారు విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు,నాణ్యత,రుచి, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు,భోజనంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన భోజనం అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల సీనియర్ నాయకులు టి. రామయ్యకు మాజీ ఎమ్మెల్యే నివాళులు





**చిలుకూరు ఆగస్టు20 (ప్రజావాణి):** కోదాడ నియోజకవర్గం పరిధిలోని చిలుకూరు మండల సీనియర్ నాయకులు టి. రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ పట్టణంలోని రామయ్య నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామయ్య మృతి పార్టీకి, చిలుకూరు మండల ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.వీరి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రాజశేఖర్,ఉప సర్పంచ్ గంద్రా.లింగస్వామి, జిల్లా మాజీ కో ఆప్షన్ షేక్ జానిమియా, మాజీ ఉప సర్పంచ్ శ్రీనుసార్,తమ్మన బోయిన వీరబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో నూతన కమిటీల ఏర్పాటు.

- ఆగస్టు 22న కోటగిరి,పోతంగల్ మండలాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సభలు.
- నిజామాబాద్ జిల్లా ఇంచార్జి యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరు.



**కోటగిరి/ప్రజావాణి:-**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీన కోటగిరి,పోతంగల్ మండలాల్లో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి సోంపూర్ కే.పోచారం తెలిపారు.గురువారం పోతంగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఈ నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ముసాయిపేట యాదగిరి మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు.ఈ నెల 22న ఉదయం 10:30 గం.లకు కోటగిరి మండలంలో మధ్యాహ్నం 12:30 గం.లకు పోతంగల్ మండలంలో నూతన కమిటీలను ఎన్నుకొని కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం చేస్తామని తెలిపారు.ఉమ్మడి మండలాలలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు,మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మీడియా సమావేశంలో కోటగిరి,పోతంగల్ మండలాల ఎమ్మార్పీఎస్ ఇంచార్జులు నీరోల్ల అశోక్ మాదిగ,పేగు లాలయ్యా మాదిగ,నక్క వార్ హరిదాసు మాదిగ,కన్నం శ్రీనివాస్ మాదిగ,కర్రె సాయినాథ్ మాదిగ,పోశట్టి పండు,అశోక్ మాదిగ తదితరులు ఉన్నారు.

# చెన్నారి గూడెంలో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

- చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**చిలుకూరు,ఆగస్టు20 (ప్రజావాణి) :** చిలుకూరు మండలంలోని చెన్నారి గూడెం గ్రామంలో గురువారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి పిశీంద్రాతి హనుమంతరావు ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కేకును కట్ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని అన్నారు. టెలికాం, శాస్త్ర-సాంకేతిక రంగాలలో రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని, సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు,చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక వెంకయ్య, గ్రామ సర్పంచ్ మాతంగి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుట్టపాక వెంకటేశ్వర్లు (పంతులు),మూడో వార్డు మెంబర్ కంపసాటి గోపి,కమతం నాగరాజు, మట్టే సైదయ్య ,డబ్బులు వెంకన్న, కొవ్వూరు వెంకయ్య ఎల్ఐసి ,గురవయ్య,కొవ్వూరి కొండలు,కాంపాటి పిచ్చయ్య,సురపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథానికి ప్రత్యేక పూజలు



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 20**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో గ్రామానికి మంజూరైన వైకుంఠ రథానికి గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకుడు జయంత్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారి పేరిట పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ జనగామ సదానందం,దేవస్థాన చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్‌గౌడ్ పూజలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు లేకుండా వైకుంఠ రథం అందుబాటులోకి రావడం సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్,వార్డు సభ్యులు,గర్రెపల్లి చంద్రకళ నరేష్ గౌడ్,రామగిరి స్టాలిన్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వినతి



**మేడ్చల్ ఆగస్టు 20(ప్రజా వాణి):-** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మేడ్చల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం తో పాటు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడియా శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వసతులు సమకూర్చాలని, ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని తపస్ ప్రతినిధులు కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి నమ్మి తిరుపతి, అత్వెల్లి స్కూల్ కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ శ్రీమతి పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లు వేసుకున్న రైతులు విత్తనాల నమోదు చేసుకోవాలి

- ప్రభుత్వం ప్రతిపాదించిన 7 రకాల సన్న వడ్లకే బోనస్ వర్తిస్తుంది



**చిన్నశంకరంపేట,ఆగస్టు20, మన ప్రజావాణి:** తెలంగాణ ప్రభుత్వం వానకాలం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని దానికోసం రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదించిన ఏడు సన్న రకాల వడ్లకు మాత్రమే బోనస్ వర్తిస్తుందని వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు. మీ ఏఈఓ ని కలిసి పట్టా బుక్ మరియు ఆధార్ తో ఈ రకం పంట వేశారో తెలియజేయాలని సూచించారు. దానితోపాటు విత్తనాలు కొన్న రసీదు బిల్లు ఇవ్వాలని సూచించారు

# భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





**ప్రజావాణి న్యూస్ లక్షెటిపేట, ఆగష్టు 20 :**జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం హాజీపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ, తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌ను సస్యశ్యామలం చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- రూ. 1,648 కోట్లతో మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు
- 53 వేల ఎకరాలకు సాగునీరు.. 19,295 రైతు కుటుంబాలకు లబ్ధి
- డిసెంబర్ నాటికి పంప్‌హౌస్ పనులు పూర్తి చేయాలని ఆదేశం






**చింతలపాలెం ఆగస్టు 20 (ప్రజావాణి):**కృష్ణా జలాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని సమగ్రంగా సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్ల నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద రూ. 1,648 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్' పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా అండర్‌గ్రౌండ్ పంప్‌హౌస్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు.

ప్రాజెక్టు ద్వారా సాగునీటి వివరాలు:
మొత్తం ఆయకట్టు: 53,000 ఎకరాలు
మట్టంపల్లి మండలం: 9 గ్రామాల్లో 20,466 ఎకరాలు
మేళ్లచెరువు మండలం: 5 గ్రామాల్లో 15,829 ఎకరాలు
చింతలపాలెం మండలం: 9 గ్రామాల్లో 16,705 ఎకరాలు

ఈ ప్రాజెక్టులో 16 మెగావాట్ల సామర్థ్యం గల 4 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తారని మంత్రి తెలిపారు. దీనివల్ల 5,080 ఎస్టీ, 3,540 ఎస్సీ, 8,470 బీసీ, 2,205 ఓసీ కుటుంబాలు కలిపి మొత్తం 19,295 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం రైతుల నుంచి సేకరించిన 191 ఎకరాల భూమికి గాను రూ. 60 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయాల్లో పులిచింతల బ్యాక్‌వాటర్‌ను సమర్థవంతంగా వినియోగించుకుని రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డిసెంబర్ నాటికి రూఫ్ టాప్ లెవెల్, పంప్‌హౌస్ పనులు పూర్తి చేసి, ప్రాజెక్టును త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఇరిగేషన్ సీఈ నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు మరియు స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, మోర్తాల సీతారెడ్డి, షేక్ మతిన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు బీఎస్పీ పూర్తి మద్దతు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్
- సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు
- ఐదో రోజుకు చేరిన నిరసన దీక్ష
- నల్ల బెలూన్లు ఎగరేసి జర్నలిస్టుల వినూత్న నిరసన





**జమ్మికుంట ఆగస్టు 20 (ప్రజావాణి)**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం సాగుతున్న న్యాయపోరాటంసామాజిక ఉద్యమానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన శాంతియుత నిరసన దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయిఈ దీక్షా శిబిరాన్ని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్,బి ఎస్పీ నాయకులు,ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు?కలిసికట్టుగా పోరాడితేనే హక్కుల సాధనఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూహక్కుల సాధనకు ఐక్య పోరాటమే ఏకైక మార్గమని స్పష్టం చేశారుచలి చీమలు ఏకమై పెద్ద పామును సైతం అంతమొందించినట్లుగా జర్నలిస్టులంతా ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు?జర్నలిస్టుల నిరంతర ప్రజాసేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఈ ప్లాట్లను మంజూరు చేసిందని, ఇవి ఏ ఒక్క రాజకీయ పార్టీయో ఇచ్చినవి కావని గుర్తుచేశారురాజకీయ వైషమ్యాలు ఏవైనా ఉంటే ఎన్నికల బరిలో తేల్చుకోవాలే తప్ప, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు?కలాలకు ఈ దుస్థితి రావడం విచారకరంనిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తి, పాలకుల దృష్టికి తీసుకెళ్లే కలాలే నేడు తమ కనీస హక్కుల కోసం రోడ్డెక్కి దీక్షలు చేయాల్సి రావడంబాధాకరమన్నారు.జర్నలిస్టుల న్యాయమైన సమస్యలపై స్పందించని నాయకులు రాజకీయ పార్టీల వార్తలను పూర్తిగా బహిష్కరించాలని సూచించారు. జర్నలిస్టుల సహాయ నిరాకరణను ఎదుర్కొని ఏ నాయకుడూ రాజకీయంగా మనుగడ సాగించలేరని హెచ్చరించారుకాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ కేవలం ముఖ్యమంత్రికి అధిష్టానానికి శు భాకాంక్షలు తెలపడానికే పరిమితం కాకుండా ఈ వివాదాన్ని సీఎం మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు?జర్నలిస్టుల ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రకొలిపాక సమ్మయ్యముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి జర్నలిస్టుల న్యాయమైన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తూ పన్నాగం పన్నుతున్నారని మండిపడ్డారుఇప్పల నర్సింగాపూర్ దమ్మక్కపేట గ్రామాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలు గ్రామానికి చెందినవంటూ వారిలో విషబీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు గ్రామాల ప్రజలు ఆయన మాయమాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు?హోరెత్తిన నినాదాలునల్ల బెలూన్లతో నిరసనఐదో రోజు నిరసనలో భాగంగా జర్నలిస్టులు ఆకాశంలోకి నల్ల బెలూన్లను ఎగురవేసి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. డప్పు చప్పుళ్లతో కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి వైఖరికి వ్యతిరేకం గా పెద్దపెట్టున నినాదాలు చేశారుతక్షణమే జర్నలిస్టుల స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరించుకోవాలనిమా స్థలాలు మాకు ఇవ్వాలిమా హక్కులు కాపాడాలిఅంటూ నినదించారుఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళాకారుల ఆటపాటలు గేయాలు దీక్షా శిబిరంలో పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు బీఎస్పీ నాయకులు గిన్నారపు మహేందర్ వేల్పుల మల్లేష్ అంబాల ప్రభాకర్,ఇల్లందుల రమేష్, మంద సమ్మయ్య,దొడ్డ సమ్మయ్య, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం చందుపట్ల జనార్ధన్,ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజం సాగర్ ను సందర్శించిన ఎమ్మెల్యే పోచారం



గురువారం నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్టులోని నీటి నిల్వ పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1400.84 అడుగుల నీటిమట్టంతో 12.284 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని ప్రాజెక్టు డీఈ శ్రీ ప్రవీణ్ తెలిపారు.నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వరి నాట్లు వేసుకున్న రైతులకు ఇబ్బందులు కలగకుండా ఖరీఫ్ పంటకు అవసరమైన నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పోచారం వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంటలను కాపాడుకోవాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గ రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా బాన్సువాడ నియోజకవర్గంలోని నాన్-కమాండింగ్ ఏరియాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ రివైజ్డ్ శాంక్షన్‌కు అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి రైతుల తరఫున పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ, నిజాంసాగర్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

శుక్రవారం, ఆగస్టు 21, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# చింతలపాలెం మండలంలో రూ. 23.30 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీకారం

- రూ. 23 కోట్లతో మేళ్లచెరువు -- చింతిర్యాల డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- రేబల్లెలో నూతన గ్రామ పంచాయతీ, మహిళా శక్తి భవనాల ప్రారంభం





**చింతలపాలెం ఆగస్టు 20 (ప్రజావాణి ) :** మండల పరిధిలో పలు అభివృద్ధి పనులను గురువారం రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. మండలంలోని అడ్లూరు ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో రూ. 23 కోట్ల అంచనా వ్యయంతో మేళ్లచెరువు నుంచి చింతిర్యాల వరకు నిర్మించనున్న బీటీ డబుల్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రేబల్లె గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, రూ. 10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి, తండాలకు నాణ్యమైన రోడ్ల కనెక్టివిటీ కల్పిస్తున్నామని, అవసరమైన చోట్ల కొత్త పంచాయతీ భవనాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలు, ప్రజాప్రతినిధులు శుభ్రంగా కాపాడుకోవాలని సూచించారు. ?మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను పెద్దఎత్తున అందిస్తోందని, మహిళలు స్వయం ఉపాధి కింద షాపులు, డైరీలు వంటి వ్యాపారాలు ప్రారంభించి ఆదాయం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నిర్మించిన మహిళా శక్తి భవనాలను గ్రూపుల సమావేశాలు, ఆర్థిక కార్యకలాపాల కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, డీఆర్డీవో పీడీ సన్యాసయ్య, ఆర్డీవో శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి , అడ్లూరు సర్పంచ్ నాగిరెడ్డి, రేబల్లె సర్పంచ్ మాధవిలతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మారం సర్పంచ్ కర్ణం హనుమయ్య కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిషేక్ జానీ మియా గడ్డం వెంకట్ రెడ్డి పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండ







**మఠంపల్లి, ఆగస్టు 20:** అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో అండగా నిలుస్తోందని మంచ్య తండా గ్రామ సర్పంచ్ మాలోతు భద్రమ్మ బాబు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ ఆధ్వర్యంలో, మంచ్య తండా గ్రామ సర్పంచ్ మాలోతు భద్రమ్మ బాబు నాయక్ సమక్షంలో రూపవత్ నాగేశ్వరరావు, సపవత్ రాము కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. --మాలోతు భద్రమ్మ బాబు నాయక్,సర్పంచ్, మంచ్య తండా గ్రామం

# నిత్యావసర సరుకులు అందజేత



**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, ఆగస్టు 20:** లక్షెట్టిపేట మండలంలోని రంగపేటకు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఆవుల వెంకటేష్ ఇటీవల మరణించడంతో గురువారం హెల్పింగ్ ట్రస్ట్ రంగపేట ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. హెల్పింగ్ ట్రస్ట్ వారు 50 కేజీల బియ్యంతో పాటు పలు రకాల సరుకులు అందజేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పకుర్తి నారాయణ, తోటపల్లి మహేందర్, సిసింద్రీ, సతీష్, శ్రీనివాస్ రవి, షఫీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు ఖాతాల భద్రత ఏటీఎం కార్డులు రుణాలపై ఖాతాదారులకు అవగాహన

- ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్టమర్ అవగాహన కార్యక్రమం





**జమ్మికుంట ఆగస్టు 20 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో కస్టమర్లకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారుబ్రాంచ్ మేనేజర్ హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకింగ్ సేవలు ఖాతాల నిర్వహణ సైబర్ నేరాల నివారణ ఏటీఎం కార్డు వినియోగం వివిధ రకాల రుణాలుగోల్డ్ లోన్లపై ఖాతాదారులకు వివరించారుబ్యాంకు ఖాతా వివరాలు ఏటీఎం పిన్ ఓటీపీ పాస్‌వర్డ్ సీవీవీ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని అధికారులు సూచించారుబ్యాంకు అధికారులు ఫోన్ ద్వారా ఓటీపీ పిన్ లేదా పాస్‌వర్డ్ అడగరని అలాంటి కాల్స్ వస్తే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం గుర్తుతెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, బ్యాంకింగ్ వివరాలను తెలియని వ్యక్తులతో పంచుకోవడం వల్ల సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారుఖాతాల భద్రతపై ప్రత్యేక సూచనలు ఖాతాదారులు తమ మొబైల్ నంబర్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసుకుని లావాదేవీలకు సంబంధించిన సందేశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు ఖాతాలో అనుమానాస్పద లావాదేవీ గుర్తించిన వెంటనే బ్యాంకును సంప్రదించాలని తెలిపారుఇంటర్నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ వినియోగించే సమయంలో బలమైన పాస్‌వర్డ్లను ఉపయోగించాలని వాటిని ఇతరులతో పంచుకోకూడదని వివరించారుఏటీఎం కార్డు వినియోగంలో జాగ్రత్తలు ఏటీఎం కేంద్రాల్లో నగదు తీసుకునే సమయంలో ఇతర వ్యక్తుల సహాయం తీసుకోవద్దని పిన్ నమోదు చేసే సమయంలో ఇతరులకు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారుఏటీఎం కార్డును ఇతరులకు ఇవ్వకూడదనికార్డు పోయిన వెంటనే బ్యాంకుకు సమాచారం అందించి కార్డును బ్లాక్ చేయించుకోవాలని తెలిపారు ఏటీఎం కార్డుపిన్ వివరాలను ఒకే చోట రాసి ఉంచకుండా జాగ్రత్త వహించాలని సూచించారు

రుణాలుగోల్డ్ లోన్లపై అవగాహన

బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల రుణాల గురించి కూడా ఖాతాదారులకు వివరించారు అవసరానికి అనుగుణంగా రుణాలను తీసుకోవాలని రుణం తీసుకునే ముందు వడ్డీ రేటు ప్రాసెసింగ్ ఛార్జీలుతిరిగి చెల్లింపు కాలపరిమితి నెలవారీ వాయిదాలు తదితర వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా గోల్డ్ లోన్ సదుపాయం గురించి ఖాతాదారులకు వివరించారు బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టి అర్హతకు అనుగుణంగా రుణం పొందే అవకాశం ఉంటుందని రుణం తీసుకునే ముందు వడ్డీ కాలపరిమితితిరిగి చెల్లింపు నిబంధనలుఇతర ఛార్జీలను స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారురుణాన్ని నిర్ణీత గడువులో చెల్లించడం ద్వారా అదనపు భారాన్ని నివారించుకోవచ్చని తెలిపారు2018లో జమ్మికుంటలో ప్రారంభమైన ఇండియన్ బ్యాంక్ శాఖ ప్రస్తుతం రూ. 200 కోట్లకు పైగా ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ ఖాతాదారులకు సేవలు అందిస్తోందనితెలిపారుఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంతో పాటు ఆర్థిక భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్ గణేష్ శ్రీకాంత్ హర్షతో పాటు పలువురు బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు

# భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతిని ఘనంగా నిర్వహించారు





**ప్రజావాణి ఆగస్టు 20** కమలాపూర్ మండలం ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కమలాపూర్ మండల్ ఘనంగా నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణ రాజీవ్ గాంధీ తోనే సహకారం అయిందన్నారు దేశంలో టెలికం టెక్నాలజీ రంగం కంప్యూటర్ విప్లవ తీసుకువచ్చిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రవీందర్ మాట్ల రమేష్ తడగ శ్రీకాంత్ పుల్ల శోభన్ పోడేటి బిక్షపతి చేరాల రోహిత్ బాలపూరి కనక రత్నం ఆడేపు విజయ వసంతరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ...

- దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహానీయుడి సొంతం.
- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్.



**ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు , టెలి కాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారత దేశాన్ని టెక్నాల జీలో పరుగులు పెట్టించిన మహా ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించు కొని భువనగిరి ప్రభుత్వం ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధే అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలు తీసు కొచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడి పించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమాన యానం టెలి కమ్యూని కేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ మహనీయుడు ప్రవేశ పెట్టిన ఆ సంస్కరణల తోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత రాజీవ్ గాంధీ సొంత మన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచి పోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తెలంగాణను ప్రపంచంలో అభివృద్ధిలో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారని ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు , మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహా , బెండ లాల్ రాజు , పడిగెల ప్రదీప్, కౌన్సిలర్లు రఘు బాబు , దాకూరు ప్రకాష్ , యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# హేమాద్రి ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవం

- శ్రావణమాసం రెండో శుక్రవారం.. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ప్రవచనంతో భక్తులకు కనువిందు





**మేడ్చల్ ఆగస్టు 20 (ప్రజావాణి):-**రాంపల్లి దాయర: శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా రాంపల్లి దాయర వెంకులోనిగుట్టలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరగనున్న ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అమ్మవారికి విశేష పూజలు మహోత్సవంలో భాగంగా వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహించడంతో పాటు మహిళల కోసం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వ్రతంలో పాల్గొనే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రవచనంతో ఆధ్యాత్మిక సందేశంఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త శ్రీమాన్ బాచంపల్లి సంతోష్ కుమార శాస్త్రి ప్రత్యేక ప్రవచనం అందించనున్నారు. వరలక్ష్మీ వ్రత మహత్యం, అమ్మవారి ఆరాధన విశిష్టత, వ్రతం వెనుక ఉన్న ఆధ్యాత్మిక సందేశాన్ని భక్తులకు వివరించనున్నారు. శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతానికి విశేష ప్రాధాన్యత ఉందని, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించడం ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని భక్తులు విశ్వసిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సమేతంగా తరలిరావాలి ఈ పవిత్ర సామూహిక వ్రత మహోత్సవంలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని వరలక్ష్మీ అమ్మవారి కృపతో పాటు శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం చైర్మన్, ట్రస్ట్ సభ్యులు కందాడి హన్మంత్ రెడ్డి కోరారు. భక్తుల సౌకర్యార్థం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. శ్రావణమాస పవిత్రతను చాటే ఈ సామూహిక వ్రత మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దేవస్థానం తరపున సాదర ఆహ్వానం పలికారు. వేదిక: హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, వెంకులోనిగుట్ట, రాంపల్లి దాయర, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా.

# ముస్మి--కామారం రహదారి ఘోర దుస్థితి





**గంగారం మండల ప్రతినిధి:- ఆగస్టు 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా,గంగారం--కొత్తగూడ మండలాల పరిధిలోని, ముస్మి--కామారం గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో ఉన్న ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. వర్షాకాలంలో రహదారి మొత్తం బురదమయంగా మారడంతో పాటు, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. రహదారి దుస్థితి కారణంగా ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రహదారిపై ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు ప్రతిరోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వర్షాల కారణంగా రహదారి మరింత బురదమయంగా మారడంతో, అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రయాణం కష్టతరంగా మారుతోంది. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన అటవీ ప్రాంత రహదారిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ముస్మి, కామారం గ్రామ సర్పంచ్‌లు సానుకూలంగా స్పందించి తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, రెండు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతలను వెంటనే పూడ్చాలని, వర్షాకాలంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మార్చాలని, రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా! ముస్మి నుంచి కామారం వరకు రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, శాశ్వత రహదారి పనులు పూర్తయ్యే వరకు తాత్కాలిక రహదారి మరమ్మతులు నిరంతరం చేపట్టాలని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ముస్మి, కామారం రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం

- అధికార పక్షానికి పట్టని ప్రజల కష్టాలు



**ప్రజావాణి ఆగస్టు 20** కమలాపూర్ మండలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాం లో పేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది విలేకరులతో మాట్లాడారు మండల కేంద్రంలో గత సీఎం కేసీఆర్ హయాంలో ఎక్కువ ప్లాట్ కు 5.04 లక్షల చొప్పున రూ20 కోట్ల వ్యయంతో 394 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు అలాగే మౌలిక వసతుల కోసం ఒక్కో ఇంటికి1.25 లక్షల చొప్పున మొత్తం రూపాయలు1.25 లక్షల చొప్పున మొత్తం ప్రభుత్వం కేటాయించిందని ఆయన గుర్తు చేశారు మంత్రుల హామీలు జాబితాలో జాప్యం ఇటీవల కమలాపూర్ మండల్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేరేకపోవడం పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వారం రోజులలో లబ్ధిదారులు జాబితా ప్రకటించి ప్రోసిడింగ్ ఇస్తామన్న మంత్రులు పది రోజులు గడిచినా పట్టించుకోలేకపోవడం గృహ సముదాయాల్లో రోడ్డు విద్యుత్ కరెంటు బాత్రూంలో పాడైపోయిన అనే ఆందోళన వ్యక్తం చేశారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పేరుతో లక్షల రూపాయలు వసూల్ చేస్తున్నారని ఆరోపణలపై ఆగ్రహం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

## వీర్నపల్లి మండలంలో తీజ్ ఉత్సవాలు..!







**వీర్నపల్లి ఆగస్టు 19 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా, రంగంపేట, జవహర్ లాల్ నాయక్ తండా, లాల్సింగ్ తండా, మద్దిమల్ల లొద్ది తండా గ్రామలలో మారుమూల ప్రాంతం తండలలో గురువారం రోజు అంగరంగవైభోవంగా గిరిజన పెల్లి కానీ ఆడపడుచుల తీజ్ పండుగను ఆనందోత్సాహలతో కొన్ని గ్రామాల్లో జరుపుకున్నారు తీజ్ పండుగలో పెల్లి కానీ ఆడపడుచులే ప్రత్యేక ఆకర్షణ వీరు 9 రోజులు ఉపవాసం ఉండి తోట్లలో ఉన్న గోధుమలకు నీళ్లు పోసి నారుగా మారిన తర్వాత నిర్వహిస్తారు పండుగ, ఎర్రగడ్డ తండా గ్రామంలో సర్పంచ్ బానోత్ నీలా సంగు నాయక్ ఉపసర్పంచ్ భూక్య రమేష్ నాయక్ పాలక వర్గం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో కారోబార్ బానోత్ వర్జినాయక్, బానోత్ నవీన్ నాయక్ గ్రామ ప్రజలు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## అల్లిపురం నుండి అమరవరం, కొత్త తండా వరకు డబల్ రోడ్లను ప్రారంభోత్సవం చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.





**హుజూర్నగర్ ఆగస్టు 20 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలం అల్లీపురం లో రూ 12 కోట్లతో అమరవరం నుండి కొత్త తండా వరకు ఆర్ అండ్ బి డబుల్ రోడ్లకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ తో కలసి రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను కలుపుతూ తారు రోడ్లు వేయించడం జరుగుతుందని, గ్రామాలలో కొత్తగా వేసిన తారు రోడ్లపై వ్యవసాయ పనులు నిమిత్తం ట్రాక్టర్లకు బిగించిన ఫుల్ వీల్స్, ఆఫ్ వీల్స్ తిప్పరాదని, ఇలా తిప్పడం వలన రోడ్లు తొందరగా పాడైపోతాయని కావున గ్రామ ప్రజలు రోడ్లను కలకాలం ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం ఏలీనీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా పడతాయని వాతావరణ శాస్త్రవేత్తలు సూచించినందున, రైతులు వాస్తవ పరిస్థితులను తెలుసుకొని వ్యవసాయ శాఖ వారు సూచించిన సూచనలు పాటించి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్, సర్పంచ్ జ్యోతి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ నమోదు కార్యక్రమం విజయ వంతం...

- ఓటర్ నమోదు కార్య క్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



**ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.**18 ఏళ్ల వయస్సుకు ఓటు హక్కు కల్పించిన మాజీ ప్రధాని , భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా , వారి స్ఫూర్తితో మన రాష్ట్రంలో జరుగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా యాదగిరిగుట్ట మండలం లోని చిన్న కందుకూరు గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత నూతన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని గురువారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఫారం-6 లు నింపే ప్రక్రియను చేపట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య చిన్న కందు కూర్ గ్రామంలో పాల్గొన్నినూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయ వంతం గా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ల ను పెద్ద ఎత్తున నమోదు చేయించడం జరిగింది.

## గత పదేళ్ల అక్రమానికి ముగింపు పడనున్నదా...?

- మన ప్రజావాణి కథనానికి కదిలిన అధికారులు
- పట్టా భూములైన సరే అనుమతులు ఉండాలి..
- సర్వేయర్లు వారం రోజుల్లో వస్తారు.. రాగానే సరిహద్దులు నిర్ణయిస్తాం..
- చింతకాని తాహ సిల్దార్ బాబ్జి ప్రసాద్ వివరణ
- వార్త కథనానికి హడలిపోయిన అక్రమార్కులు..?
- కంటికి కనిపించని జిల్లా మైనింగ్ అధికారులు..?
- నిరంతరాయంగా కొనసాగిన దందా ఆగుతుందా..?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...2








**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం చిన్న మండవ లంక భూముల్లో లంకాధిపతుల ఆగడాలపై గత రెండు సంవత్సరాలుగా ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత ముదిగొండ చింతకాని మండలాల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు విమర్శలు ఉన్న నేపథ్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర వివరాలతో ప్రత్యేక కథనాన్ని అందించిన విషయం ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠకులకు అధికార యంత్రాంగాలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో చింతకాని తాహసిల్దార్ బాబ్జి ప్రసాద్ క్షేత్రస్థాయిలో చిన్న మండవ లంక భూముల్లో ఇసుక రవాణా జరిగే ప్రదేశాన్ని గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామస్థాయి రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు సమాచారం. ప్రధానంగా 2025 సంవత్సరం లో ప్రత్యేకంగా కొందరు ఫిర్యాదులు చేసినప్పటికీ మైనింగ్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన గత పదేళ్ల క్రితం నాటి ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకున్న అక్రమ ఇసుక సామ్రాజ్యం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నట్లు మండల ప్రజలు స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం కొందరు రెవెన్యూ అధికారుల అలసత్వం కాసుల కక్కుర్తి మూలంగా కొందరు అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా పట్టా భూములు పొందినట్లు స్థానికులు మండల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కాగా ముదిగొండ మండలంలో భూములు ఉన్నట్లు ఇసుకను రవాణా చేసుకునేందు కు చింతకాని మండలం చిన్న మండవ అనుకూలంగా ఉండడం తో అక్రమార్కులు ప్రతినెల లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వ సొమ్మును అక్రమ మార్గంలో దోసుకుంటున్నట్లు పలువురు సామాజిక కార్యకర్తలు స్థానికులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాం నుండి నేటి ప్రభుత్వ హయాంలో కూడా పగలు రాత్రి తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను ఖమ్మం బోనకల్ చింతకాని మండలాలకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. ఇదే విషయంపై స్థానిక చింతకాని తాహసిల్దారును మన ప్రజావాణి ప్రతినిధి వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు పట్టా భూములైనప్పటికీ అనుమతులు తీసుకోవాలని ఆ భూములు కూడా ముదిగొండ ప్రాంతంలో ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నట్లు అన్నారు. ముదిగొండ చింతకాని మండలంలో ప్రధానంగా చిన్న మండవ విషయంలో రీ సర్వేలో ఉన్న సర్వేయర్లు మరో వారం రోజుల్లో మండల కేంద్రానికి చేరుకుంటారని అనంతరం సరిహద్దులు నిర్ణయించి చర్యలు తీసుకుంటామంటూ అన్నారు. ఆదేశాలను ఉల్లంఘించి ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. కాగా మన ప్రజావాణి తెలుగు దినపత్రికలో చిన్న మండవ ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై మన ప్రజావాణి వార్తా కథనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంచలనం గా మారింది. దీంతో కొన్ని సంవత్సరాలుగా అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న అక్రమార్కులు హ డలిపోయినట్లు సమాచారం అందింది. వార్త కథనాలపై రకరకాలుగా ఆరాలు తీసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నప్పటికీ సంబంధిత మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదని పలువురు స్థానికులు మండల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి సమగ్ర చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా కట్టు తిట్టంగా చర్యలు తీసుకోవాలని అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు స్థానికులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## నీటి కొరతను అధిగమించేందుకు ఆరుతడి పంటల సాగు పెంచాలి

- గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్.-





**రాయపోల్ ఆగస్టు 20 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, నీటి కొరతను అధిగమించేందుకు ఆరుతడి పంటల సాగు పెంచాలని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, ఏఎంసి చైర్మన్ గొల్లపల్లి కనకయ్య ఆసూచించారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం రైతువేదికలో 'ఎల్‌నినో పరిస్థితులు – ప్రత్యామ్నాయ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం' నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం కారణంగా రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలలో అలాగే రాబోయే యాసంగి సీజన్ లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి కంది, పెసర, మినుము, ఆముదం, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో మూడు నుంచి ఆరు ఎకరాల వరకు ఆరుతడి పంటలు సాగు చేసే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం మండల ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ నీటి కొరతను అధిగమించేందుకు ప్రతి రైతు నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ పొలాలలో ఫారం పాండ్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బోర్‌వెల్ రీచార్జ్ పిట్స్, నీటి నిల్వ వంటి చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే మండల వ్యవసాయ అధికారి నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగును తగ్గించి ఆరుతడి పంటల విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ముందస్తు యాసంగిలో పొద్దుతిరుగుడు, ఉలవలు వంటి పంటలను సాగు చేయవచ్చన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం వివిధ రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నందున నీటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటల వైపు మళ్లాలని సూచించారు.రైతులు తమ వద్ద ఉన్న నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, అందుబాటులోని నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ తక్కువ నీటితో అధిక దిగుబడి వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు నరసింహ రెడ్డి, స్థానిక సర్పంచ్ మాసంపల్లి రాజు,వివిధ గ్రామాల సర్పంచు లు ఉషిగారి స్వామి, పిట్ల వెంకటయ్య,వాసుదేవ్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా, కొత్తగూడ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిన ధ్రువతార రాజీవ్ గాంధీ అని,నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన ఆపద్బాంధవుడని కొనియాడారు. సాంకేతిక రంగానికి పునాదులు వేసి దేశాన్ని ఆధునిక బాటలో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనేది రాజీవ్ గాంధీ దృఢమైన నమ్మకం.యువతకు సరైన విద్యా అవకాశాలు కల్పించి, వారిలో విశ్వాసం నింపినప్పుడే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని రూప్ సింగ్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్ ఇంచార్జ్ వజ్జ సారయ్య, బ్లాక్ అధ్యక్షుడు సుంకర బోయిన మొగిలి, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వర్, సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, జిల్లా నాయకులు బోడ ఈర్య, యూత్ అధ్యక్షుడు చొప్పరి కుమార్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్, సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ సిరిగిరి సురేష్,వజ్జ సాగర్, కుమ్మరిగుడి సునీల్, యాదగిరి కిరణ్, కుంజా రాకేష్, తాటి అనిల్, గుగులోత్ రాజు,స్థానిక కాంగ్రెస్ పార్టీ యూత్ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## దమ్మున్నమగాడు ఉచిత సాంఘిక నాటక పోస్టర్ ఆవిష్కరణ.



**హుజూర్నగర్ ఆగస్టు 20 (ప్రజావాణి)** శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ – మేరమ్మ తల్లి జాతర సందర్భంగా శ్రీ సేవాలాల్ కళా నాట్య మండలి నాయక్ బ్రదర్స్ వారిచే ప్రదర్శించబడుతున్న "దమ్మున్నగాడు" ఉచిత సాంఘిక నాటకం పోస్టర్‌ను పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డివి, మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మాంజి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామచంద్రపురం మాజీ సర్పంచ్ మాలోతు బుజ్జి భీముడు నాయక్, గుర్రంబోడు తండా సర్పంచ్ మూడవత్ యంకు నాయక్, మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.నాటక వివరాలు నాటకం: దమ్మున్నమగాడు (ఉచిత సాంఘిక నాటకం) రచన: నూతల లక్ష్మీనారాయణ నాయుడు తేదీ: 23-08-2026(ఆదివారం) సమయం: రాత్రి 8 గంటలకు. స్థలం: గుర్రంబోడు తండా.ఈ కార్యక్రమానికి గుర్రంపోడు గ్రామ మరియు మఠంపల్లి మండల ప్రజలందరూ విచ్చేసి, నాటకాన్ని తిలకించి కళాకారులను ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాము.

# మహబూబాబాద్ కలెక్టరేట్ వేదికగా సమన్యాయం...ఎస్పీ సంచలన నిర్ణయం.. ' ఖాకీ ' ఇమేజ్‌ను పెంచిన హుందాతనం!

- సోషల్ మీడియాలో వైరల్ వీడియోపై నిమిషాల వ్యవధిలోనే స్పందించిన ఎస్పీ డాక్టర్ శబరీష్.
- విచారణ ము గిసే వరకు ' సిఐ రఘుపతి ' విధులకు దూరం.. డీఎస్పీకి దర్యాప్తు బాధ్యతలు.
- అటు చట్టం.. ఇటు విద్యార్థుల హక్కు... పోలీస్ శాఖ సమయస్ఫూర్తిపై సర్వత్రా హర్షం.






**మహబూబాబాద్, (కేసముద్రం) ఆగష్టు 20,ప్రజావాణి.** శాంతిభద్రతల పరిరక్షణ ఒకవైపు.. ప్రజాస్వామ్య నిరసనల పట్ల గౌరవం మరోవైపు! ఈ రెండింటి మధ్య సమతుల్యతను కాపాడుతూ మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం తీసుకున్న ఒకే ఒక్క నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నిన్న ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా సందర్భంగా చోటుచేసుకున్న అనూహ్య ఘటనపై జిల్లా ఎస్పీ శబరీష్ స్పందించిన తీరు, శాంతిభద్రతల పరిరక్షణలో డిపార్ట్‌మెంట్ చూపిన హుందాతనానికి అద్దం పడుతోంది. ఉద్రిక్త సమయాల్లోనూ చట్టం తన పని తాను చేసుకుపోతుందని నిరూపిస్తూ, క్షేత్రస్థాయిలో శాంతిని నెలకొల్పిన అధికారుల సమయస్ఫూర్తిపై అన్ని వర్గాల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.జీవో 97కు వ్యతిరేకంగా విద్యార్థులు శాంతియుతంగా తమ ఆవేదనను ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు కలెక్టరేట్ ముఖద్వారం వద్దకు చేరుకున్నారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా వారిని నియంత్రించే క్రమంలో.. విధి నిర్వహణలో ఉన్న టౌన్ (ఎస్ హెచ్ ఓ) సీఐ రఘుపతి రెడ్డి ప్రవర్తనకు సంబంధించిన కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో మరియు పత్రికల్లో విపరీతంగా వైరల్ అయ్యాయి. విధి నిర్వహణలో ఒత్తిడి సహజమే అయినప్పటికీ, విద్యార్థుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో జిల్లా పోలీస్ లీడర్‌షిప్ అత్యంత వేగంగా, పారదర్శకంగా రంగంలోకి దిగింది.

**జర్నలిజం సాక్షిగా.. నిష్పాక్షిక విచారణ.**

నాల్గవ స్తంభంగా జర్నలిజం ఎత్తిచూపిన వాస్తవాలను, సమాజంలో తలెత్తిన ఆందోళనను గౌరవిస్తూ.. ఈ ఘటన వెనుక ఉన్న పూర్తి నిజానిజాలను క్షుణ్ణంగా వెలికితీసేందుకు ఎస్పీ గారు తక్షణ నిర్ణయం తీసుకున్నారు. ఎవరికీ ఎలాంటి పక్షపాతం జరగకూడదనే ఉద్దేశంతో ఒక (డీఎస్పీ) స్థాయి ఉన్నతాధికారిని ప్రత్యేక విచారణాధికారిగా నియమించారు. అంతేకాకుండా, ఈ అంతర్గత విచారణ అత్యంత పారదర్శకంగా, ఎటువంటి బాహ్య ప్రభావాలు లేకుండా సాగాలనే ఉన్నత ఆశయంతో.. సదరు ఎస్ హెచ్ ఓ రఘుపతి రెడ్డిని విచారణ పూర్తయ్యే వరకు విధులకు తాత్కాలికంగా దూరంగా ఉంచుతూ ఆదేశాలు జారీ చేశారు.

**పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచిన నిర్ణయం.**

ఉద్వేగపూరిత వాతావరణంలో సైతం జిల్లా పోలీస్ యంత్రాంగం తీసుకున్న ఈ నిర్ణయం అటు విద్యార్థి లోకానికి 'న్యాయం జరుగుతుందనే' గట్టి నమ్మకాన్ని ఇవ్వగా, ఇటు పోలీస్ శాఖ నిష్పాక్షికతను చాటిచెప్పింది. తప్పు-ఒప్పులను నిర్ధారించే బాధ్యతను చట్టబద్ధమైన విచారణకు అప్పగించి, డిపార్ట్‌మెంట్ గౌరవాన్ని కాపాడటంలో అధికారులు చూపిన చొరవ అభినందనీయం. డీఎస్పీ స్థాయి అధికారి సమర్పించే అధికారిక ఎంక్వయిరీ రిపోర్ట్ ఆధారంగా తదుపరి శాఖాపరమైన చట్టబద్ధ చర్యలు ఉంటాయని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఏది ఏమైనా, సమస్యను సున్నితంగా పరిష్కరించి, చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించిన ఈ ఉదంతం జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

# బాలికల గురుకులంలో ఆరోగ్య పరీక్షలు




**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి లోనే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం లో గురువారం హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. డా.శివరాం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ఆర్బిఎస్కే టీం హెల్త్ స్క్రీనింగ్ లో పలు రకాల టెస్టులు నిర్వహించింది. టెస్టులలో పాజిటివ్ వచ్చిన వారిని జిల్లా కేంద్రం మహబూబాబాద్ లోని జిహెచ్,పీహెచ్సీకి రెఫర్ చేసినట్లు డా.శివరాం చెప్పారు.వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. చేతులకు గోర్లు ఉండనీయవద్దని ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రంగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# భూమి ఆక్రమణ పై తాసిల్దార్ కు ఫిర్యాదు





**ప్రజావాణి శాయంపేట :** మండలం సాధన పల్లి కి చెందిన మిట్టపల్లి రవీందర్ కు ఒక ఎకరం 10 గుంటల భూమిని కొందరు ఆక్రమించి స్వాధీనపరుచుకున్నారు వంశపారపర్యంగా వస్తున్న తమ భూమిలో పత్తి చేను సాగు చేస్తున్నామని గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజు తౌడియా వెంకటేష్ తట్ల రాజు మెట్టపల్లి సంపత్ మిట్టపల్లి మంజుల సాదు శీను తో పాటు అన్న బోయిన వీరస్వామి పుష్పలీల తమ పంట పొలాలను నాశనం చేసి భూమిని లాక్కునే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఎలాగైనా తమకు న్యాయం చేయాలని స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు ఎలాగైనా న్యాయం చేసి తమ భూమిని ఇప్పించాలని వేడుకున్నారు

# ఈ నెల 30 న నిర్వహించే నీట్ పరీక్ష సజావుగా పారదర్శకంగా జరగాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నీట్ పరీక్ష సజావుగా పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ విసి హాల్లో నీట్ పరీక్ష పై జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను ఈ నెల 30 న కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒకే షిఫ్టులో నిర్వహిస్తారని తెలిపారు.మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని 19 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7357 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.కీసర మల్కాజ్గిరి డివిజన్ల ఆర్ డి ఓ లు అన్ని పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. నేషనల్ బోర్డ్ సూచించిన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచి, పరీక్షను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.మల్కాజ్గిరి సైబరాబాద్ పోలీస్ కమిషనర్లకు బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ, ఫ్రిస్కింగ్, ఎస్కార్ట్ సదుపాయాల కోసం సంబంధిత అధికారులకు లేఖలు పంపాలన్నారు.

డి ఎం ఎచ్ ఓ అన్ని పరీక్షా కేంద్రాల్లో వైద్య కిట్లు, అంబులెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. టి ఎస్ ఆర్ టి సి వారు పరీక్షా కేంద్రాలకు తగినన్ని బస్సులు నడపాలని సూచించారు.

విద్యుత్ శాఖ వారు పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.

ఎచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి వారు పరీక్షా కేంద్రాల్లో నిరంతర తాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలన్నారు

జిల్లా సంక్షేమ అధికారి దివ్యాంగ అభ్యర్థులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

జిల్లా ఫైర్ ఆఫీసర్ అవసరమైన చోట్ల అగ్నిమాపక సిబ్బందిని, భద్రతా చర్యలను ఏర్పాటు చేయాలని సూచించారు

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను ఖండిస్తూ నిరసన

- ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలపడం జరిగింది
- జమ్మికుంటగార్డియన్ స్కూల్లో నిరసనపిల్లలను అతిగారాబం చేయవద్దని ఉపాధ్యాయుల పిలుపు





**జమ్మికుంట ఆగస్టు 20 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఈనెల 11న నల్గొండ జిల్లాలో జరిగిన నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపరెడ్డి హత్య వెనకాల ఆ పాఠశాలకు సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు చంపడం చాలా దారుణమైన సంఘటన ఈ హత్యకు నిరసన తెలుపుతూ కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల అతిగారాభం మూలంగానే విద్యార్థులు చెడిపోతున్నారని చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారని పిల్లలను పాఠశాలలో దండించకపోతే భవిష్యత్తులో లాఠీ దెబ్బలు తిని కటకటాల పాలు కావలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుందని దీనికి నిదర్శనమే నల్గొండ ప్రిన్సిపాల్ హత్య ఉదాంతంగా చెప్పవచ్చని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల పర్యవేక్షణ నిత్యం గమనిస్తూ ఉండాలి. అలాగే పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛని ఇస్తూ పిల్లలను క్రమశిక్షణలో పెట్టే రకంగా తల్లిదండ్రులే ఉపాధ్యాయుల పైన ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను వేడుకుంటున్నాం. సభ్య సమాజం సిగ్గుపడేలా జరిగినటువంటి హత్య ఉదాంతం ఏదైతే ఉందో భవిష్యత్ తరాలు ఎటు వెళుతున్నది అనేది తెలియ లేనటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# స్టాండింగ్ కమిటీ అమోదించిన 96 కోట్ల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

- మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని న్యూ శ్రీ సాయినగర్ కాలనీని గురువారం నాడు సందర్శించారు. శ్రీ సాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సమస్యలను వివరించారు. గతంలో స్టాండింగ్ కమిటీ ఆమోదించిన రూ.96 కోట్ల ఎస్ఎండిపి అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోతే రీ-టెండర్ చేయడానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. అనూ టెక్స్ కమర్షియల్ కాంప్లెక్స్ వెనుక రోడ్డుపై ట్రాన్స్‌ఫార్మర్లను యజమానుల స్థలాల్లోకి తరలించేలా నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కమర్షియల్ భవనాల్లో సెల్లార్ పార్కింగ్ ప్రదేశాలను కమర్షియల్ గా వాడుతున్నట్లయితే వెంటనే ఖాళీ చేసి పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు ఇవ్వాలని చర్యలు తీసుకుంటున్నారు. రహదారులు ఇరుకుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట రోడ్లను విస్తరించాలని ఆదేశించారు. తాగునీటి పైప్ లైన్ లీకేజీలపై ఫిర్యాదులు ఎచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీలో సీనియర్ సిటిజన్ల కోసం ఓపెన్ ప్లేస్ లో నిర్మాణానికి అనుమతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసి పార్కింగ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాంటర్ బాక్సులలో మొక్కలు లేని చోట వెంటనే మొక్కలు నాటాలని, అవసరమైతే ప్లాంటర్ బాక్సులను తొలగించి రోడ్ విస్తరణ చేపట్టాలని ఆదేశించారు. కాలనీలోని వ్యాపార సముదాయాల్లో ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ కాలేదని గుర్తించి, ప్రతి దుకాణదారునికి నోటీసులు జారీ చేసి ఈ వారంలోనే లైసెన్సులు రెన్యువల్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్షరా స్కూల్ సమీపంలోని పార్కింగ్ ప్రదేశంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, రెండు ఫాగింగ్ ఆటోల్లో పూర్తిస్థాయిలో డీజిల్ నింపి అన్ని కాలనీలను కవర్ అయ్యేలా నిరంతర ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్లు, మెయింటెనెన్స్ అసిస్టెంట్ ఇంజనీర్, ఎస్ డబ్ల్యూ ఎం అధికారులు, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత-బాలల రక్షణపై అవగాహన...

- సురక్షిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం.
- జిల్లా పోలీసులకు సూచించిన ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.





**ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా భద్రత , బాలల రక్షణపై అవగాహన కార్య క్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో మహిళలు , బాలలు , విద్యార్థులు , ప్రజలకు మహిళల భద్రత , బాలల రక్షణ , వేధింపుల నివారణ , బాలల పై దాడులు , సైబర్ భద్రత , బాలల అక్రమ రవాణా , గృహ హింస , మహిళలపై , బాలలపై జరిగే ఇతర నేరాలపై అవగాహన కల్పించారు.అన్యాయం , వేధింపులు లేదా దుర్వినియోగానికి గురైనప్పుడు భయపడ కుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితులను ముందు గానే గుర్తించడం , నేరాల ను వెంటనే పోలీసులకు తెలియజేయడం , సోషల్ మీడియాను బాధ్యతా యుతంగా వినియో గించడం , ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్రమాదాల నుంచి బాలలను రక్షించుకోవడం పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల రక్షణలో కీలక పాత్ర పోషించాలని పోలీసు అధికారులు సూచించారు. మహిళలు , బాలలపై నేరాల నివారణ కు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులతో సమన్వయంతో పని చేయాలని కోరారు.మహిళలు బాలల భద్రత కు సంబంధించిన అవ గాహన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వ హించాలని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదే శించడం జరిగింది. ప్రతి మహిళ , ప్రతి బాలురు భద్రత , రక్షణ , ధైర్యంతో పోలీసులను ఆశ్రయించే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు-సమాజం మొత్తం కలిసికట్టుగా నిర్వహించాల్సిన బాధ్యత యాదాద్రి భువనగిరి పోలీస్-మహిళా భద్రత , బాలల రక్షణ , సురక్షిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ సూచించారు.

# సచివాలయం సాక్షిగా... పనిచేయని మరుగుదొడ్లు!

- ప్రజా సమస్యపై అధికారుల నిర్లక్ష్యం ఉన్నతాధికారులు స్పందించాలి
- పరిశీలించిన సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్



**మన ప్రజావాణి చౌడేపల్లి ఆగష్టు 20** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే పారిశుద్ధ్య సమస్యలు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. చౌడేపల్లి మండలం కాటిపేరి గ్రామపంచాయతీ పరిధిలోని కాటిపేరి సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లోని మరుగుదొడ్లు పనిచేయడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఈ సమస్యను సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ పరిశీలించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ ప్రజా వసతి నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సచివాలయం సమీపంలోనే మరుగుదొడ్లు పనిచేయని పరిస్థితి నెలకొనడం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది.ప్రజల కోసం ఏర్పాటు చేసిన మౌలిక వసతులను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో మహిళలు,వృద్ధులు,సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ప్రజా వసతులు నిరుపయోగంగా మారకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరుతున్నారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను పరిశీలించి,మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు,నిర్వహణ లోపాలకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టాలని ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

● మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత





**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం పరిధిలోని, బొద్దుగొండ గ్రామానికి చెందిన తమ్మనపల్లి గణేష్ చారి, తమ కుటుంబం సమేతంగా కారులో మేడారం వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాగా, వారి నివాసంలో మృతదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని ఇచ్చిన, మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత. పదానంతరం ఆమె మాట్లాడుతూ.. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వారి వెంట పిన్నింటి సుధాకర్ రావు, జిల్లా యకయ్య, గజ్జి యకయ్య, వెంకటనారాయణ,బసబోయిన వెంకన్న, అంగిరేకుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 82వరాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

● ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య యాదవ్.



**రాయపోల్ ఆగస్టు 20 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని భారత దేశంలో శాస్త్ర సాంకేతిక, సమాచార రంగం అభివృద్ధికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అని ఏఎంసి చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 82 వ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పేదలకు, ఆసుపత్రిలో రోగులకు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక, సమాచార రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని తెలిపారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి, దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించేందుకు ఆయన తీసుకున్న చర్యలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్లు బాకీ మల్లేశం, యాదగిరి, మల్లేశం, ఆదిరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీ గౌడ్, నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి,పాల రామగౌడ్,మాజీ ఎంపీటీసీ స్వామి,చందు, ఇంద్రకరణ్,యాదగిరి,స్వామి, యూసుఫ్,నాగేశ్వర్ రావు,రాజు, నర్సింగరావు, పుర్ర నర్సింలు, కరుణాకర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఆర్ఓబి నిర్మాణ పనుల ప్రారంభం

● రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి

● జిల్లా రెవెన్యూ అధికారి ---అంబదాస్ రాజేశ్వర్

**చిన్నశంకరంపేట, ఆగస్టు20, మన ప్రజావాణి:** చేగుంట (గాంధీ చౌక్) నుండి మెదక్ వెళ్ళు రోడ్డు నకు గల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమగుననీ,ఈ కారణంగా చేగుంట నుండి మెదక్ (LC NO.228T) వద్ద రహదారి రాకపోకలను నిర్మాణ పనులు పూర్తి అయ్యా వరకు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుంది. కావున వాహనదారులు ఈ దిగువ చూపబడిన ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించనైనది.

1. ద్వి మరియు త్రి చక్ర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము :
LC గేటు వద్ద ఉన్న జజ రోడ్ నుండి పాత నేషనల్ హైవే చేగుంట పట్టణ సరిహద్దు అనగా ప్రస్థుత =ఖదీ నుండి బస్సు స్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్ళవలెను.
2. కార్లు, బస్సులు, డి.సి. యం. వ్యాన్లు మరియు ఇతర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము :
నార్సింగి నుండి శంకరంపేట (ఆర్) (వయ మిర్జాపల్లి) డబుల్ రోడ్డు మార్గము ద్వారా వెళ్ళుటకు గాను సూచించనైనది.
3. ట్రాక్కులు మరియు భారీ వాహనములు వినియోగించుకోవలసిన మార్గము :
రామాయంపేట నుండి లేదా నర్సాపూర్ మార్గము నుండి వెళ్ళవలెను.
4. కార్లు, బస్సులు మరియు డి.సి.యం. వ్యాన్లు ఇతర వాహనములు ఇతర మార్గాలను గలను ద్వారా కూడా
వినియోగించుకోగలరు :a) మాసాయిపేట నుండి మెదక్ ప్రయాణించే వాహనములు శంకరంపేట(ఆర్) వయా ధర్పల్లి రోడ్ నుండి వెళ్ళుటకు సూచించనయినది.
b) తూప్రాన్ నుండి మెదక్ ప్రయాణించే వాహనములు వెల్దుర్తి – ఉప్పులింగాపూర్ – గవ్వలపల్లి ద్వారా వెళ్ళుటకు సూచించనయినది.కావున జిల్లా ప్రజలు ఇట్టి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోగలరు. పోలీసుల సూచనలను పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 22A నిషేధిత భూముల జాబితాలను జాగ్రత్తగా పరిశీలించాలి

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 22A నిషేధిత భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలోని దరఖాస్తుల క్లియరెన్స్ కు రీటైనేబుల్ భూముల వివరాలను పరిశీలించి ప్రభుత్వ జీవోల ప్రకారం అప్‌లోడింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ యు ఎల్ సి విభాగాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22ఖ నిషేధిత భూముల జాబితాలను జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వం ఇచ్చిన జీవోలను అప్లోడ్ చేస్తూ యూ ఎల్ సి కి సంబంధించిన పెండింగ్ క్లియర్ చేయాలని ఆదేశించారు.ప్రజావాణి హాల్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, డి ఐ లు కంప్యూటర్ ఆపరేటర్లు రాత్రి వేళల్లో కూడా పనులు పూర్తి చేయాలన్నారు.యు ఎల్ సి ఆన్‌లైన్ డేటాను త్వరగా క్లియర్ చేసేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు.దరఖాస్తుల ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేందుకు రాత్రి వేళల్లో సైతం పనులను వేగవంతంగా నిర్వహించాలన్నారు

## యువశక్తికే ఓటు హక్కు ఇచ్చిన యువనేత రాజీవ్ గాంధీ

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రావు



**రాయికల్, ఆగస్టు 20(ప్రజావాణి):** ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేసేందుకు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడు తూ భారత రాజ్యాంగంలోని 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 1989 మార్చి 28న లోక్ సభ, శాసనసభలకు ఓటు వేసే వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గిస్తూ 326వ అధికరణను సవరించారని తెలిపారు. ఐటీ విప్లవానికి పితామహుడు, అతి పిన్న వయసులోనే దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలిపిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆధునిక భారతానికి పునాదులు వేసి, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు,కేంద్రం నుండి నేరుగా పంచాయతీలకు నిధు లు అందించే విధానానికి ఆయనే బీజం వేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా సురేందర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ, నాయకులు కోల శ్రీనివాస్, తంగెళ్ల రమేష్, పడిగెల రవీందర్, గన్నె రాజారెడ్డి, అచ్యుతరావు, బాపురపు నర్సయ్య, పిప్పోజి మహేందర్ బాబు, మున్నుసుధవేణి మురళి,మరిపెల్లి శ్రీనివాస్,కటుకం రాజేశం,సామల్ల వేణు, మోహన్ రెడ్డి,లింగన్న,ఆరె శీను,కృష్ణ, భూమేష్,దీపక్, అనుమండ్ల చంద్ర తేజ, కాసవేని రాజేష్, జలపతి, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ నిర్భరత -- పప్పుదినుసుల మిషన్

● పప్పు దినుసుల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

● పెసర పంటను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో ఆత్మ నిర్భరత – – పప్పుదినుసుల మిషన్ లో భాగంగా, పెసర పంటను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ.. పెసర పంట సాగు, పంట పరిస్థితులు మరియు రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై సూచనలు అందించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న పప్పుదినుసుల పంటలు, ముఖ్యంగా పెసర, కంది, మినుము, అలసంద వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. పప్పుదినుసుల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, నేల సారాన్ని మెరుగుపరచి రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇతర పంటలపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పాటిస్తూ పప్పుదినుసుల సాగును ప్రోత్సహించాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తోటదప్రు రైతులు , ఏఈఓ లు మనోజ్, సుస్మిత, చందన, వినయ్, మధు పాల్గొన్నారు.

## కబ్జా చేయలేదు....జీపీఏ హోల్డర్ వద్దే కొనుగోలు చేశాం..

■ కాలనీ అసోసియేషన్‌కు గ్రామ పెద్దల సమక్షంలో లిఖితపూర్వకంగా ఇచ్చాం..

■ మా కుటుంబానికి ఏదైనా జరిగితే నలుగురు వ్యక్తులదే బాధ్యత

■ తిరుమల మేడోస్ కాలనీవాసులు మేడిశెట్టి వెంకట్,శ్రీనివాస్ గుప్తా



**మేడిపల్లి ఆగస్ట్20( మన ప్రజావాణి )**తాము జీపీఏ హోల్డర్ వద్ద చట్టబద్ధంగా స్థలం కొనుగోలు చేశామని, ఎలాంటి కబ్జాకు పాల్పడలేదని మేడిశెట్టి వెంకట్,శ్రీనివాస్ గుప్తా తెలిపారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని తిరుమల మెడోస్ కాలనీలోని స్థల వివాదంపై వారు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము స్థలాన్ని జీపీఏ హోల్డర్ వద్ద కొనుగోలు చేశామని,తమకు ఎలాంటి అక్రమ కబ్జాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంపై కాలనీవాసులతో నెలకొన్న వివాదానికి పరిష్కారం కోసం గ్రామ పెద్దల సమక్షంలో కాలనీ అసోసియేషన్‌కు ఈ నెల 6న లిఖితపూర్వకంగా హామీ ఇచ్చామని తెలిపారు.తమకు సంబంధం లేని మిగతా ప్లాట్లలో కూడా మాకు సంబంధం ఉందని కొందరు కాలనీవాసులు వెంకటస్వామి,కృష్ణమూర్తి,శ్రీనివాస్,తమను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా తమకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతూ తమ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు.మేము చట్టబద్ధంగా కొనుగోలు చేశాం.కబ్జా చేయలేదు. సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో 300 గజాల స్థలాన్ని కాలనీ అసోసియేషన్‌కు ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చామని తెలిపారు. అయినా మాపై ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు.తమ కుటుంబానికి ఏదైనా జరిగితే నలుగురు వ్యక్తులదే బాధ్యత అని వారు ఆరోపించారు.ఒరిజినల్ డాక్యుమెంట్లు కూడా పెద్ద మనుషుల వద్దనే ఉన్నాయని మేడిశెట్టి వెంకట్, శ్రీనివాస్ గుప్తా వెల్లడించారు.ఆ స్థలాన్ని కాలనీ సంఘానికి లేదా గుడికి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయినా తమపై ఆరోపణలు చేస్తూ చేస్తున్నారు.తమ మానభంగాలు,మర్డర్లు చేయలేదని, ఉరి శిక్ష వేస్తారా? వారు ప్రశ్నించారు.కాలనిలో ఎన్నో లేఅవుట్లు ఉన్నాయని ఏది నిజమైన లేఅవుటు అని సర్కిల్ అధికారులు విచారణ జరపి తెల్పాలన్నారు.

## పటాన్‌చెరు మండలస్థాయి సమీక్షలో హాట్‌హాట్‌గా చర్చ.. పలు సమస్యలపై సర్పంచ్ ల నిలదీత

■ నందిగామలో 10 డెంగ్యూ కేసులు.. అధికారుల అప్రమత్తత

■ కుంటల ధ్వంసంపై సర్పంచుల ఆగ్రహం..

■ బస్సుల కొరతపై నిలదీత

■ హెపటైటిస్ వ్యాప్తిపై వైద్య శాఖ హెచ్చరిక







**పటాన్‌చెరు, ఆగస్టు 20 (ప్రజావాణి):** పటాన్‌చెరు మండల స్థాయి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో స్పెషల్ ఆఫీసర్ ఐనేశ్ అధ్యక్షతన జరిగింది వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని కార్యక్రమాలు, సమస్యలు, చేపడుతున్న చర్యలను వివరించారు. సమావేశంలో నందిగామలో నమోదైన డెంగ్యూ కేసులు, కుంటల ధ్వంసం, బస్సుల కొరత, రేషన్ పంపిణీ, పాఠశాల నిర్మాణ పనులు తదితర అంశాలపై సర్పంచులు అధికారులను నిలదీశారు.

వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ నందిగామ గ్రామంలో 10 డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిపారు. డెంగ్యూ, మలేరియా నివారణకు పారిశుద్ధ్య చర్యలు, దోమల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నందిగామ, భానూరు, బీడీఎల్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య సమస్యలపై చర్చించారు.

హెపటైటిస్ వ్యాధులపై కూడా అధికారులు అవగాహన కల్పించారు. హెపటైటిస్ ఏ, బీ, సీ, డీ, ఈ రకాలుగా ఉంటుందని, కలుషిత ఆహారం, నీరు, రక్తం, శరీర ద్రవాల ద్వారా వివిధ రకాలుగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఇరిగేషన్ శాఖ అంశంపై సమావేశంలో వాడివేడిగా చర్చ జరిగింది. నందిగామ సర్పంచ్ మాట్లాడుతూ తనకు సమాచారం లేకుండా కుంటలు, కుంట కట్టలను ధ్వంసం చేసిన వారికి ఇరిగేషన్ అధికారులు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. నల్లకుంట, ఎర్రకుంట ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని, బతుకమ్మ వేడుకలకు కూడా ఇబ్బంది ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ బస్సుల కొరతపై నందిగామ, భానూరు, క్యాసారం సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రం మెట్రో డీలక్స్ బస్సులను నడపడం వల్ల విద్యార్థులు, మహిళలకు సరైన రవాణా సౌకర్యం అందడం లేదని తెలిపారు. బస్సుల సంఖ్య పెంచాలని కోరారు.

వ్యవసాయ శాఖ అధికారులు యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువుల లభ్యత, పంటల సాగుపై సమీక్షించారు. విద్యుత్ శాఖ అధికారులు కొల్లూరు, భానూరు, క్యాసారం గ్రామాల్లో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఐకేపీ అధికారులు మండలంలో 240 మహిళా సంఘాలు పనిచేస్తున్నాయని, శ్రీనిధి కింద సంఘాలకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఐసీడీఎస్ అధికారులు ఏడు అంగన్‌వాడీల్లో మూడు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. క్యాసారం, నందిగామలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎంపీడీవో యాదగిరి తెలిపారు.

క్యాసారం పాఠశాల భవన నిర్మాణ పనులను మధ్యలో నిలిపివేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. వీధికుక్కలకు వ్యాక్సినేషన్‌తో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపడతామని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.

క్యాసారంలో రేషన్ డీలర్ సమయానికి బియ్యం పంపిణీ చేయడం లేదని సర్పంచులు ఆరోపించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని రెవెన్యూ అధికారులు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు వచ్చిన వారికి పంపిణీ చేస్తున్నామని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

## జర్నలిస్టుల స్థలాలపై బీఎస్పీ బాసట

● ఐదో రోజు చేరిన నిరసన దీక్ష

● నల్ల బెలూన్లతో జర్నలిస్టుల వినూత్న నిరసన

● హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం పల్లె ప్రశాంత్ గౌడ





హుజురాబాద్ నియోజకవర్గం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు కొనసాగుతున్న ఉద్యమానికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష గురువారం ఐదో రోజుకు చేరింది దీక్ష శిబిరాన్ని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంతి గౌడ్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు కలిసికట్టుగా పోరాడితేనే హక్కులు పల్లె ప్రశాంతి గౌడ్ మాట్లాడుతూ హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం అన్నారు జర్నలిస్టులంతా ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు జర్నలిస్టుల సేవలను గురించి ప్రభుత్వం అధికారికంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని అవి ఏ రాజకీయ పార్టీ దయ దక్షిణాలతో ఇచ్చినవి కావు అన్నారు రాజకీయ విభేదాలు ఉంటే ఎన్ని గల బరిలో తీర్చుకోవాలి తప్ప ప్రజాస్వామ్యానికి నాలుగో స్థానమైన జర్నలిస్టులను ఇబ్బందులు గురి చేయడం సరికాదన్నారు

# కీలక" మలుపులు" తిరుగుతున్న చేపల సొసైటీ వ్యవహారం...;

- అటు ఇటు తిరిగి చింతకాని పోలీస్ స్టేషన్ కు చేరిన రికవరీ...?
- జిల్లా అధికారులు విచారణలో తేల్చారు..?
- రెండేళ్లయిన రికవరీ మాత్రం వదిలేసి చేతులు దులుపుకున్నారా...?
- బైలాకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తొలగించారు సరే.. మరి రికవరీ సంగతేంటో...?
- ఆ శాఖ అధికారుల తీరుతో మత్స్యకారులు మనుగడ ఆగమాగం...?

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారుల ఉదాసీనత నిర్లక్ష్యం మూలంగా మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో మాజీ అధ్యక్షుడు నిధులు దుర్వినియోగం చేసి మత్స్యకారులను మోసం చేసినట్లు గతంలో ఫిర్యాదులు జిల్లా రాష్ట్రస్థాయిలో అందిన సంగతి తెలిసిందే. ఆ మేరకు జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు విచారణ చేసి 48 మంది వద్ద డబ్బులు వసూలు చేసినట్లు నీకు తేల్చి సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందించిన నేపథ్యంలో రికవరీని ఆదేశిస్తూ అధ్యక్షున్ని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయినప్పటికీ నేటికీ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని పలువురు మత్స్యకారులు



జనరల్ న్యూస్

చేపల చెరువుల్లో అవినీతి తిమింగలాలు...?

ఆరోపిస్తున్నారు. కంటి తుడుపు చర్యగా పదవి నుండి అధ్యక్షుడిని తొలగించి చేతులు దులుపుకున్నట్లు పలువురు గుసగుసలాడు తున్నారు. ఇదే విషయంపై మత్స్యకారులు సర్వసభ్య సమావేశం నిర్వహించి తీర్మానాలు చేసి నాటి నేటి జిల్లా అధికారులకు అందజేసినప్పటికీ రికవరీ అంశంపై సీనియర్ అధికారులతో చర్చిస్తున్నామంటూ ఈ లోపు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలంటూ సంఘం అధ్యక్ష కార్యదర్శులకు సంబంధిత మత్స్యశాఖ జిల్లా అధికారి లేఖ రాయడం సంచలనం కలిగిస్తోంది. ప్రభుత్వ నిబంధన ప్రకారం బైల అనుసరించి కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉండగా సంఘం పేరు చెప్పి సంఘంలోని మరికొందరు అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు విమర్శలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. కాగా రాష్ట్రస్థాయి ఆదేశాలను తుంగలో తొక్కి జిల్లా స్థాయి అధికారులు వ్యవహరించడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. కాగా మన



ఆర్యా!

1. వల్లా మత్స్య శాఖ ఏడి గారు ఇచ్చిన లేఖ మరియు

ఖమ్మం ఏడి గారు రాష్ట్ర అధికారులకు అందజేసిన నివేదిక లేఖను తదుపరి చర్యల నిమిత్తం జతపరచబడినది

ఇట్లు

తమ విధేయులు

మత్స్య సొసైటీ పండిళ్ళపల్లి అధ్యక్షుడు

P. 8074305908

మత్స్య సొసైటీ కార్యదర్శి

P. 7397049355

ప్రజావాణి తెలుగు దినపత్రిక మత్స్యకారుల సమస్యలపై సమగ్ర కథనాలకు స్పందించిన అధికారులు ఇటీవల దిద్దుబాటు చర్యలకు దిగినట్లు సమాచారం. ఆ మేరకు రికవరీని సీనియర్ అధికారులతో చర్చించి శాఖ పరంగా మత్స్యకారులకు న్యాయం చేస్తామంటూ జిల్లా మత్స్య శాఖ ఏడి ఒకవైపు మత్స్యకారులకు హామీ ఇస్తూ మరోవైపు రికవరీ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలంటూ లేఖ అందించడం కొసమెరుపు.

# ప్రిన్సిపాల్ రూపా రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించిన టీ.ఆర్.ఎస్.ఎం.ఏ

- విద్యా సంస్థలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి
- ప్రభుత్వం రక్షణ కల్పించాలి.
- జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** నల్గొండలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డిపై విద్యార్థులు దారుణంగా దాడి చేసిన ఘటనను తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఆర్ఎస్ఎంఏ) సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా సిరిసిల్ల పట్టణంలో ప్రైవేట్ ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థల్లోనే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లపై దాడులు జరగడం అత్యంత బాధాకరమన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే గురువుల పట్ల గౌరవం ఉండేలా చిన్ననాటి నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, సంస్కారం నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**విద్యా సంస్థలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి**

విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విద్యా సంస్థలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు



చేయాలని కోరారు.

ప్రస్తుత విద్యా విధానంలో చదువు, మార్కులు, ర్యాంకులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, మానవతా విలువలు, సంస్కారం, క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం వంటి విలువలను విద్యార్థులకు బోధించడంలో లోపాలు కనిపిస్తున్నాయని అన్నారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

ప్రిన్సిపాల్ రూపా రెడ్డిపై జరిగిన దాడికి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ఎంఏ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విద్యాసంస్థల్లో నైతిక విలువలు, మానవతా విలువలు, క్రమశిక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరింది. గురువులను గౌరవించే సంస్కృతిని విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు,






ఉపాధ్యాయులు నిర్భయంగా విధులు నిర్వహించే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని టీఆర్ఎస్ఎంఏ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం కరస్పాండెంట్ రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గణేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# హిందీ ఉపాధ్యాయుడు లేరు.. విద్యార్థుల చదువులు గాలికేనా?

- బాలుర ఉన్నత పాఠశాలలో సమస్యలపై టీజీవీపీ సంతకాల సేకరణ..
- అధికారులు స్పందిం చకుంటే కార్యాలయాల ముట్టడికి హెచ్చరిక

**భిక్కనూర్, ఆగస్టు 20 ( ప్రజావాణి ):**

భిక్కనూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతపై విద్యార్థి సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రెండేళ్లుగా హిందీ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) మండల శాఖ ఆరోపించింది.

ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టీజీవీపీ భిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థుల నుంచి 100 సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా టీజీవీపీ భి క్కనూర్ మండల అధ్యక్షుడు భరత్ రాజ్ మాట్లాడుతూ రెండేళ్లుగా హిందీ



ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసం తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బోధన అందకపోతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు.

అదేవిధంగా పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ లేకపోవడంతో విద్యార్థులు స్కాలర్‌షిప్ దరఖాస్తులు, ఇతర విద్యా సంబంధిత పనులు పూర్తి చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇకనైనా మేల్కొనాలి.. లేదంటే కార్యాలయాల ముట్టడి**

మండల విద్యాధికారి వెంటనే స్పందించి భి క్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలకు హిందీ ఉపాధ్యాయుడిని, జూనియర్ అసిస్టెంట్‌ను నియమించాలని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే విద్యార్థుల నుంచి సేకరించిన సంతకాలతో మండల ఎంఈఓ కార్యాలయం లేదా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యలను అధికారులు ఇకపై కూడా నిర్లక్ష్యం చేస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి విద్యార్థుల విద్యా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్త శ్రీనిధితో పాటు టీజీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: జిఎంపిఎస్

- ఈ నెల 22, 23, 24 తేదీల్లో చెంగిచెర్లలో రాష్ట్ర 4వ మహాసభలు.
- జల్లి, ఎల్లయ్యగూడెంలో ఘనంగా సంఘం జెండా ఆవిష్కరణ.

**చెన్నారావుపేట ఆగస్టు 20 ప్రజావాణి** ప్రమాదవశాత్తు వృత్తిపరంగా మరణించిన గొర్రెల కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) చెన్నారావుపేట మండల కార్యదర్శి జక్క రవి డిమాండ్ చేశారు. జిఎంపిఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని జల్లి లో జక్క రవి, ఎల్లయ్యగూడెంలో సొసైటీ అధ్యక్షుడు జక్క బాలయ్య శనివారం సంఘం జెండాలను ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా గొర్రెల కాపరుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచర్లలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించే జిఎంపిఎస్ రాష్ట్ర 4వ మహాసభలను గొల్ల కురుమలు, గొర్రెల కాపరులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లి రాజు, కాసాని ఐలయ్య, జక్క కట్టయ్య, బిక్షపతి, వెంకన్న, సుధాకర్, కుమార్, మల్లేష్, కుల పెద్దలు నగరంబోయిన రామస్వామి, కర్రే మల్లయ్య, జక్క వీరాస్వామి, కర్రే ప్రభాకర్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే జాతీయ జెండా గద్దెను కూల్చివేత

- సెంటర్ గవర్నమెంట్ పెట్టిన చెట్లను పీకేసి మళ్లీ కొత్త చెట్లు పెడదాం అంటున్నారు
- ఇది గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు నిర్ణయం లేకుండానే పీకేశారు
- మండల బిజెపి పార్టీ అధ్యక్షులు



**జమ్మికుంట ఆగస్టు 20 (ప్రజావాణి)**జమ్మికుంట మండలంలోని గ్రామ మాచనపల్లి బిజెపి మండల అధ్యక్షులు ఉపసర్పంచ్ రెండు పదవిలో ఉన్న దొంతరమైన రమేష్ సెంటర్ గవర్నమెంట్ పెట్టిన చెట్లను పీకేసి మళ్లీ కొత్త చెట్లు పెడదాం అంటున్నారు ఇది గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు నిర్ణయం లేకుండానే పీకేశారు రమేష్ నాలుగో వార్డ్ నావల్ల నరేష్ ఐదో వార్డ్ మెంబర్ రామా దేవి వాళ్ళ భర్త శ్రీనివాస్ సర్పంచ్ ని అడిగితే సర్పంచ్ దీని మీద ఎలాంటి తీర్మానం లేదు అన్నారు అయినా వీళ్ళు పీకేశారు ఇది ఏంటి అని అడిగిన గ్రామ ప్రజలను ఎవనివి నువ్వు అని అంటున్నారు జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు జాతీయ జెండా గద్దెను జెసిబి తోటి పీకిశాడు జాతీయ జెండా గద్దె అంటే అంటే జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షునికి ఇంత చులకన ఏంది ఇతనికి మండల అధ్యక్షుడు పదవి ఇస్తేనే జాతీయ జెండా గద్దెలను పగలగొడుతున్నాడు మరి జిల్లా అధ్యక్ష పదవిని నిస్తే జాతీయ జెండా లేదు అంటాడు ఇలాంటి వాళ్లను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి

# జహీరాబాద్‌లో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన నియామకాలు









**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 20 (జహీరాబాద్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు శెట్టి అశోక్, జాతీయ ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్ ఆదేశాల మేరకు నూతన పదాధికారులను నియమించారు. జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా ఎం. రాజేందర్, జనరల్ సెక్రెటరీగా సి.ఎస్. శ్రీనివాస్, ఆందోల్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఎం.ఎస్. రాజు, కోశాధికారిగా కే. శ్రీనివాస్ లను నియమించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ సీఐ ఆర్. రవి నూతన పదాధికారులకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని నూతన పదాధికారులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు స్ఫూర్తిదాయకం

**ఆత్మకూరు:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి పునాది వేశాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన బస్సు సర్వీస్, ప్రారంభం..

- విద్యార్థులు, మరియు ప్రయాణికులకు ఉద్యోగులకు ప్రయోజనం




**భిక్కనూర్ , ఆగష్టు 20 ( ప్రజావాణి ):**బీబీపేట్ నుంచి జేబీఎస్ వరకు పెద్దమల్లారెడ్డి మీదుగా బస్సు సర్వీసును నడపడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సర్వీసు ద్వారా ఉదయం రామాయంపేటకు వెళ్లే విద్యార్థులతో పాటు ప్రైవేట్ ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బస్సు డ్రైవర్, కండక్టర్‌ను గ్రామసర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, శాలువాతో ఘనంగా సత్కరించారు. బస్సు సర్వీసును పెద్దమల్లారెడ్డి మీదుగా నడిపేందుకు సహకరించిన మేనేజర్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , వార్డు సభ్యులు రాధా నర్సింలు, సోషల్ మీడియా ప్రతినిధి సురేష్ రెడ్డి, అల్లాడి సుదర్శన్, గజ్జెల లింగం, మెట్టు బాలయ్యతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**భిక్కనూర్, ఆగస్టు 20 ( ప్రజావాణి ):**భిక్కనూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగన్నగారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్యాల రేఖ సుదర్శన్, టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, గంగల భూమయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాజబాబు గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, అన్ని విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించారు. దేశ అభివృద్ధి, సాంకేతిక రంగంలో ఆధునికతకు రాజీవ్ గాంధీ చేసిన కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.



## గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**భిక్కనూర్ , ఆగస్టు 20 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షులుగా బలుసుకుల సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఉపాధ్యక్షులుగా రామాయంపేట ప్రవీణ్ గౌడ్, కార్యదర్శిగా కమ్మరి లింగం, సహ కార్యదర్శిగా ఎర్ర రమేష్, కోశాధికారిగా కొలిమి నర్సింలు ఎన్నికయ్యారు. సలహాదారులుగా నేరడి బాలయ్య, నర్సింలు యాదవ్, ప్రవీణ్ గౌడ్, సిద్ధ రాములు, గాడి రవీందర్లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి బద్ధం ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాయకులకు సూచించారు.

## బయో మందుల నియంత్రణకు రంగాంలోకి కేంద్ర బృందం: సీఐపీఎంసీ హైదరాబాద్ అధికారుల తనిఖీలు!

**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 20 (ప్రజావాణి):** మండలంలో అనుమతి లేని బయో ఉత్పత్తులు, నాణ్యత లేని పురుగుమందుల విక్రయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన కేంద్ర సమీకృత సస్యరక్షణ కేంద్రం (సీఐపీఎంసీ) అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఈ బృందం స్థానిక వ్యవసాయ కేంద్రాలను, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విక్రయిస్తున్న బయో ఎరువులు, రసాయనాల శాస్త్రీయ గుర్తింపు మరియు లైసెన్సులను పరిశీలించారు. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా, నకిలీ తయారీ వివరాలతో బయో మందులు అమ్ముతూ రైతులను మోసగిస్తే కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే షాపులను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. రైతులు కూడా గుర్తింపు లేని ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని, శాస్త్రీయమైన పద్ధతుల్లోనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## తాండూరులో 1260 గ్రాముల గంజాయి స్వాధీనం -ముగ్గురు అరెస్ట్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు20 :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో తాండూరులోని విలియం మూన్ స్కూల్ గ్రౌండ్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా బ్యాగులతో తిరుగుతుండటాన్ని పోలీసులు గమనించారు. అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని వారి బ్యాగులను తనిఖీ చేయగా,వారి వద్ద 1,260 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు.దీంతో పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని,ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారిపై సంబంధిత ఎన్ డిపిఎస్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, అరెస్ట్ అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.ఈ తనిఖీలు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మరియు వారి బృందం, తాండూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల పరిశీలన



**భిక్కనూర్ ఆగస్టు 20 ( ప్రజావాణి ):** మండల కేంద్రంలో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు స్థల పరిశీలన చేపట్టారు. పోతులగుట్ట పరిధిలోని సర్వే నంబర్ 671లో 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ సుదర్శన్, లింబాద్రి తహసీల్దార్ సునీత, డీటీ, శ్రీనివాస్, జీపీఓ, కాశీరాం, తాటిపాముల విజయ్, నర్మల రామచంద్రం తదితరులు స్థలాన్ని పరిశీలించి పాఠశాల నిర్మాణానికి అనుకూలతపై వివరాలను పరిశీలించారు.ప్రతిపాదిత స్థలం విస్తీర్ణం, అందుబాటులో ఉన్న వసతులు, రహదారి సౌకర్యం తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుతో మండలంలోని విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలే యువతకు స్ఫూర్తి

- బయ్యారంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**ప్రజావాణి బయ్యారం, ఆగస్టు 20:** బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్గు తండా గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బానోత్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బయ్యారం మెయిన్ రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు జూలకంటి సీతారాం రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జూలకంటి సీతారాం రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా దేశంలో కంప్యూటర్ విప్లవానికి బాటలు వేసిన దార్శనిక నాయకుడిగా ఆయనను కొనియాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి, యువత అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అతి చిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, పగడాల శ్రీను, తమ్మిశెట్టి వెంకటపతి, కొత్త వినయ్ బాబు, కంకటి నారాయణ, లకావత్ వెంకన్న, పోతుగంటి సుమన్, కె. ప్రమోద్ రెడ్డి, నిమ్మగడ్డ శివకుమార్, మూడ్ వీరన్న, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు. అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు.

## చక్కెర ధరలు బగ్గుమంటున్నాయి...

- కిలో చక్కెర రూ.70 వరకు..!
- చక్కెర ధరలకు రెక్కలు..చాయ్ తా గాలా వద్దా అంటున్న జనాలు..!
- చక్కెర కరగడం దేవుడెరుగు..మని షి జీతం కరగ నాకినట్టే..!
- పండుగల వేల సామాన్యుడిపై అదనపు భారం.

**ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** చక్కెర ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో సామాన్యుడిపై అదనపు భారం పడుతుంది. ప్రస్తుతం పలు ప్రాంతాలలో కిరాణం దుకాణాలలో కిలో చక్కెర ధర రూ. 65 నుంచి రూ. 70 వరకు పలుకుతుంది. ఆన్ లైన్ కిరాణా విక్రయాలలోనూ 1 కీలో లుజ్ చక్కెర ధర రూ. 64 గా కనిపిస్తుంది. వినియోగదారులు చక్కెరను కొనుగోలు చేసేందుకు గతంతో పోలిస్తే అధిక మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుంది. ఇటీవల దేశంలోని పలు మార్కెట్లలో చక్కెర




ధరలు గణనీయంగా పెరిగినట్లు నివేదికలు వెల్లడించాయి. కొన్ని ప్రాంతాలలో రిటైల్ ధర కిలో కు రూ. 60 దాటగా కొన్ని మార్కెట్లలో రూ. 65 వరకు చేరినట్లు సమాచారం.

**పండుగల సీజన్ ప్రారంభం...**

గణేష్ చతుర్థి , దసరా , దీపావళి వంటి పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో స్వీట్లు , బేకరీ ఉత్పత్తులు ఇతర ఆహార పదార్థాల తయారీలో చక్కెరకు డిమాండ్ పెరుగుతుంది. పెరుగుతున్న డిమాండ్ మార్కెట్లో ధరలపై ఒత్తిడిని పెంచుతుంది.

**సరఫరా పైన ఒత్తిడి...**

చెరకు ఉత్పత్తి , చెక్కర తయారీ ఇంధనాల్ ఉత్పత్తికి చెరుకు మళ్లింపు వంటి అంశాలు కూడా చక్కెర లభ్యతపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో హోల్ సేల్ మార్కెట్లలో ధరలు పెరగడంతో ఆ ప్రభావం రిటైర్డ్ మార్కెట్ పైన కనిపిస్తుంది.

**ధరలు నియంత్రించేందుకు కేంద్రం చర్యలు...**

పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం చక్కెర నిల్వలపై నియంత్రణ చర్యలు చేపట్టింది బల్క్ వినియోదారులు అధికంగా చక్కెర నిల్వ చేయకుండా పరిమితులు విధించింది. మార్కెట్లో కృత్రిమ కొరత , అధిక నిల్వలను అరికట్టి సరఫరాను మెరుగు పరచడం ఈ చర్యల ఉద్దేశంగా ఉంది. చక్కెర ధరలు ఇదేవిధంగా కొనసాగితే పండుగల సమయంలో స్వీట్లు , బేకరీ పదార్థాలు , హోటల్లు టీ- కాఫీ వంటి ఉత్పత్తుల ధరలపైన పరోక్ష ప్రభావం పడే అవకాశం ఉంది.ఇప్పటికే కిరాణా షాపులలో కిలో రూ. 65-70 వరకు ధర పలుకుతుండడంతో చక్కెర ధరలు సామాన్యుడి బడ్జెట్ పైన మరింత భారాన్ని పెంచుతున్నాయి.

## భిక్కనూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో వసతులపై ఫిర్యాదులు

- విద్యార్థుల సమస్యలపై ఎన్నిసార్లు కథనాలు వచ్చినా స్పందించరా? జిల్లా అధికారుల తీరుపై ప్రశ్నలు

**భిక్కనూరు, ఆగస్టు 20 ( ప్రజావాణి ):** భిక్కనూరు స్టేషన్ సమీపంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం జరుగుతోందన్న ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. పాఠశాలలోని సమస్యలపై గతంలోనూ పలు కథనాలు వెలువడినా సంబంధిత జిల్లా అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థి నాయకుడు తుడుం ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉండటం, భోజనశాలలో పరిశుభ్రత లోపించడం, పగిలిన వాటర్ ట్యాంక్‌తో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడే పరిస్థితి ఉండటాన్ని గమనించినట్లు తెలిపారు.

**ప్రశ్నిస్తే దురుసు సమాధానాలా?**

విద్యార్థుల వసతులపై పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లును ప్రశ్నించిన సమయంలో తన పట్ల దురుసుగా వ్యవహరించారని తుడుం ప్రదీప్ ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం తప్పా? సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం తప్పా? అంటూ ఆయన ప్రశ్నించారు.

**200 ఫైన్ ఎందుకు? నిబంధన ఏమిటి?**

ఇదే సమయంలో రెండు రోజుల పాటు గైర్హాజరై తిరిగి వచ్చిన ఓ విద్యార్థిపై చర్యల విషయంలో ?200 ఫైన్ వసూలు చేయాలని




చెప్పినట్లు తుడుం ప్రదీప్ పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని గోడలకు పెయింటింగ్ వేయడానికి వినియోగిస్తామని చెప్పినట్లు ఆయన ఆరోపించారు.

విద్యార్థుల నుంచి ఫైన్ పేరుతో నగదు వసూలు చేస్తున్నట్లయితే దానికి నిబంధన ఏమిటి? అధికారిక రసీదు ఇస్తున్నారా? వసూలైన మొత్తాన్ని ఏ ఖాతాలో జమ చేస్తున్నారు? ఆ డబ్బు ఎక్కడ ఖర్చు చేస్తున్నారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.

**ఎన్నిసార్లు వార్తలు వస్తే అధికారులు మేల్కొంటారు?**

రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల వసతులపై వరుసగా ఫిర్యాదులు, వార్తా కథనాలు వెలువడుతున్నప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు ఇప్పుడు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారా? లేక క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించే సమయం లేదా? అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, భోజనం, పరిశుభ్రత వంటి అంశాలు కూడా అధికారుల దృష్టికి రావడానికి మరిన్ని కథనాలు రావాల్సిందేనా? అని వారు నిలదీస్తున్నారు.

**జిల్లా అధికారులు తక్షణం స్పందించాలి**

భిక్కనూరు రెసిడెన్షియల్ పాఠశాలను సంబంధిత మండల విద్యాధికారి,జిల్లా విద్యాధికారి, జిల్లా స్థాయి సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే ప్రత్యక్షంగా పరిశీలించాలని తుడుం ప్రదీప్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు,ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మౌలిక వసతులను వెంటనే సరిచేయాలని కోరారు.

అలాగే ?200 ఫైన్ వసూళ్లపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిబంధనలకు అనుగుణంగా వసూళ్లు జరిగాయా లేదా, రసీదులు జారీ చేశారా, నిధులను ఎలా వినియోగించారనే అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు.

ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత అధికారులను కూడా ప్రశ్నిస్తామని తుడుం ప్రదీప్ తెలిపారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు మేల్కొని భిక్కనూరు రెసిడెన్షియల్ పాఠశాలలో క్షేత్రస్థాయివిచారణ చేపడతారా?లేక విద్యార్థుల సమస్యలపై మరో సారి వార్తలు వచ్చే వరకు వేచి చూస్తారా? అనేది వేచి చూడాలి.

## విద్యార్థుల క్రీడా ప్రతిభకు జిల్లా స్థాయిలో పతకాల పంట

**భిక్కనూర్, ఆగస్టు 20 ( ప్రజావాణి ):** చదువులతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ భిక్కనూర్ సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయిలో సత్తా చాటుతున్నారు. తాజాగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సిద్ధార్థ విద్యాలయానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.

10వ తరగతి విద్యార్థి షేర్ల సాయి వరుణ్ గౌడ్ డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఈ ప్రతిభతో సాయి వరుణ్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందం నింపింది.

అదేవిధంగా బాలికల 600 మీటర్ల పరుగు విభాగంలో 10వ తరగతి విద్యార్థిని తొలికుల అనూష ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్, ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. పాఠశాల పి ఈ టీ,బీరయ్య అందిస్తున్న శిక్షణ, మార్గదర్శకత్వం వంటి సేవలు కొనసాగుతున్నంతకాలం సిద్ధార్థ విద్యార్థులు



భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సాయి వరుణ్ గౌడ్ ఎంపిక కావడంపై ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందిస్తూ, అతని కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంది.

చదువు.. ఆట.. సాంస్కృతికం.. అన్నింటిలోనూ ప్రత్యేక ముద్ర సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ జిల్లా వ్యాప్తంగా తమ ప్రతిభను



చాటుతుండటం సంతోషకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణ అందించడం ద్వారా పాఠశాల యాజమాన్యం ప్రోత్సహిస్తోందని ప్రశంసిస్తున్నారు.జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో సాయి వరుణ్ గౌడ్ బంగారు పతకం, అనూష కాంస్య పతకం సాధించడం ద్వారా సిద్ధార్థ విద్యాలయం క్రీడా ప్రతిభకు మరోసారి నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

## మంజూరైన రైల్వే పనులు వెంటనే ప్రారంభించాలి:

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 20** పెద్దపల్లికి రావాల్సిన అభివృద్ధి నిధులు ఆగితే ఊరుకునేది లేదు హైదరాబాద్: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మంజూరైన రైల్వే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దక్షిణ మధ్య రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. ప్రజల కోసం మంజూరైన ప్రాజెక్టులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం సరికాదని స్పష్టం చేశారు.దక్షిణ మధ్య రైల్వే అధికారులతో జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ రూ.1,000 కోట్లకు పైగా విలువైన ూదీలు, ఖీూదీలు, ఇతర రైల్వే అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరైనప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఢిల్లీలోని రైల్వే బోర్డు నుంచి దక్షిణ మధ్య రైల్వే అధికారుల వరకు తాను నిరంతరం ఫాలోఅప్ చేస్తున్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. “మంజూరు చేసి పనులు ప్రారంభించకపోతే ఆ నిధులు ఎందుకు? ప్రజల కోసం మంజూరైన ప్రాజెక్టులు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కనిపించాలి” అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రైల్వే స్టేషన్లను




ఆధునీకరించేందుకు ఒక్కో స్టేషన్‌కు సుమారు రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దాదాపు రూ.150 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు పూర్తయ్యేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.పెద్దపల్లి ప్రాంతం నుంచి రైల్వేకు భారీగా ఫ్రైట్ ఆదాయం సమకూరుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి జరగకపోవడంపై ఎంపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణి, బొగ్గు గనుల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు, రైల్వే సరుకు రవాణాకు పెద్దపల్లి ప్రాంతం గణనీయమైన ఆదాయం అందిస్తున్నప్పటికీ, అదే స్థాయిలో ఈ ప్రాంతానికి అభివృద్ధి ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు.“ఇది ఎవరి వ్యక్తిగత డబ్బు కాదు.. ప్రజల సొమ్ము. పెద్దపల్లి ప్రజల హక్కు. మంజూరైన ప్రతి రూపాయి అభివృద్ధి పనులకే ఖర్చు కావాలి” అని వంశీకృష్ణ స్పష్టం చేశారు.బీజేపీకి ప్రాతినిధ్యం లేని ప్రాంతాలపై వివక్ష చూపుతున్నారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్న ఎంపీ, ఈ అంశాన్ని కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లి సమాధానం కోరుతామని తెలిపారు.పెద్దపల్లి ప్రజల హక్కుల కోసం ఢిల్లీ నుంచి క్షేత్రస్థాయి వరకు పోరాటం కొనసాగిస్తామని, మంజూరైన ప్రతి రైల్వే ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమమే మార్గం:

● (టి జి ఈ ) (జె ఏ సి) చైర్మన్ బొంకూరి శంకర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 20:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐక్య ఉద్యమమే మార్గమని TGEJAC పెద్దపల్లి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలతో ఏర్పడిన ు+జుజీూజ ఆధ్వర్యంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం పెద్దపల్లిలో సన్నాహక సమావేశం నిర్వహించారు.

TGEJAC పెద్దపల్లి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్, సెక్రటరీ జనరల్ తూము రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే ఉద్యమ కార్యక్రమాలపై ముందస్తు సమాచారం అందించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా PRCని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు ణాలను విడుదల చేయాలని, జూూను రద్దు చేసి OPSను పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని, +ూ నం.25ను సవరించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, GO నం.190ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులకు సంబంధించిన ఇతర పెండింగ్ సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

దశలవారీగా ఉద్యమ కార్యాచరణ

TGEJAC ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆగస్టు 27న 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్--మహా ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లా కలెక్టర్‌కు వినతి

ఉద్యమ కార్యక్రమాలపై జిల్లా యంత్రాంగానికి ముందస్తు సమాచారం అందిస్తూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమాలకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సంబంధిత శాఖల ఉద్యోగులకు ముందస్తు సమాచారం అందించి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే ఉద్యమ కార్యక్రమాల సందర్భంగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర పరిపాలనా సహకారం అందించి కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారమే ు+జుజీూజ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తుందనే ఆశాభావంతో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, టీజీఓ జిల్లా కార్యదర్శి సురేష్, ట్రెజరీ ఫోరం నాయకులు ఆడెపు శ్రీనివాస్, రాజమహేందర్, పీఏఓ ఫోరం నుంచి మహేందర్ రెడ్డి, మెడికల్ ఫోరం నుంచి శ్రీనివాస్,కమర్షియల్ ట్యాక్స్ ఫోరం నుంచి భిక్షపతి, వెటర్నరీ ఫోరం నుంచి సౌమ్య, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు సంతోష్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు నాయిని భాగ్యమ్మ, పీఆర్‌టీయూ అధ్యక్షులు గందు కృష్ణమూర్తి, కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, ఎస్టీయూ అధ్యక్షులు నడిపెల్లి సంతోష్ కుమార్, కార్యదర్శి మేరుగు సతీష్, యూటీఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్, టీఆర్టీఎఫ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,డీటీఎఫ్ అధ్యక్షులు రాంకిషన్ రావు, సీపీఎస్ అధ్యక్షుడు ఒల్లే శ్రీనివాస్‌తో పాటు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో హాజరు శాతం పెంపుపై దృష్టి పెట్టాలి

● చెన్నారావుపేట ఎంఈఓ మానుపాటి పాపమ్మ





**చెన్నారావుపేట ఆగస్టు 20 ప్రజావాణి** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు బోధన సాగించాలని మండల విద్యా శాఖ అధికారి మానుపాటి పాపమ్మ పిలుపునిచ్చారు. గురువారం మండలం లోని జల్లి హైస్కూల్‌లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ఎఫ్ఎల్ఎన్, ప్రశస్త తదితర కార్యక్రమాలపై పూర్తి పట్టు సాధించాలన్నారు. అనంతరం జిల్లా అకడమిక్ ప్యానెల్ టీమ్ అధికారులు పలు రికార్డులను, విద్యాంశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పెద్ది వెంకటేశ్వరరావు, ప్యానెల్ టీమ్ సభ్యులు బాలవర్ధి రాజు, రాయపురెడ్డి, ఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సారథి యు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, ఆగస్టు 20:** వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా యు.రమేష్ కుమార్ నియమితులైన అనంతరం,తొలిసారిగా తాండూరు పట్టణంలోని వారి నివాసంలో నిర్వహించిన బీజేపీ జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్,బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం,క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం,రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై జిల్లా నాయకులతో ఆత్మీయంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీని వికారాబాద్ జిల్లాలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు సమష్టిగా ముందుకు సాగుదాం.

# జాతీయ ఫోటోగ్రఫీ పోటీలో పొనగంటి రాజు ప్రతిభ తొలి స్థానంతో పాటు ద్వితీయ బహుమతి కైవసం

● జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు









**జమ్మికుంట ఆగస్టు 20 (ప్రజావాణి):** నాగ్‌పూర్‌లోని ఆరెంజ్ సిటీ ఫోటోగ్రాఫర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 30వ వార్షిక ఫోటోగ్రఫీ పోటీ2026లో కరీంనగర్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ పొనగంటిరాజుప్రతిభచాటారుదేశ, విదేశాల నుంచి వచ్చిన 700కు పైగా ఎంట్రీల్లో పొనగంటి రాజు సమర్పించిన రెండు ఫోటోలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. ఒక ఫోటోకు ద్వితీయ బహుమతిగా ?11,000 నగదు బహుమతి లభించగా, మరో ఫోటో గ్రాండ్ ఎగ్జిబిషన్‌కు ఎంపికై ప్రదర్శించబడిందినాగ్‌పూర్ లోని సౌత్ సెంట్రల్ జోన్ కల్చర్ సెంటర్లో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో ఎంపికైన ఫోటోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆరెంజ్ సిటీ ఫోటోగ్రాఫర్స్ క్లబ్ నిర్వాహకులకు, తన ఫోటోను ప్రత్యేకంగా ప్రచురించిన సిటీ భాస్కర్ నాగపూర్ పత్రికకు పొనగంటి రాజు కృతజ్ఞతలు తెలిపారుఅలాగే మీకు పంపిన ఫోటో కాంటెస్ట్ నుండి కూడా ఫస్ట్ ప్లేస్ సర్టిఫికెట్ అఫ్ మెరిట్ కూడా వచ్చింది రెండు కలిపి మన జమ్మికుంట ప్రెస్ వాళ్లకు ఎలా పంపించాలిజాతీయ ఫోటోగ్రఫీ పోటీలో పొనగంటి రాజు ప్రతిభతొలి స్థానంతో పాటు ద్వితీయ బహుమతి కైవసంకరీంనగర్ ఖ్యాతిని చాటిన ప్రముఖ ఫోటోగ్రాఫర్.నాగ్‌పూర్ పోటీల్లో ప్రత్యేక గుర్తింపు తాజాగా మరో కాంటెస్ట్‌లో ఫస్ట్ ప్లేస్ సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్.జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. నాగ్‌పూర్‌లోని ఆరెంజ్ సిటీ ఫోటోగ్రాఫర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 30వ వార్షిక ఫోటోగ్రఫీ పోటీ--2026లో ఆయన ప్రతిభ కనబరిచారు దేశ, విదేశాల నుంచి వచ్చిన 700కు పైగా ఎంట్రీల్లో ఆయన సమర్పించిన రెండు ఫోటోలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. ఒక ఫోటోకు ద్వితీయ బహుమతిగా రూ.11,000 నగదు బహుమతి లభించగా, మరో ఫోటో గ్రాండ్ ఎగ్జిబిషన్‌కు ఎంపికై నాగ్‌పూర్‌లోని సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్లో ప్రదర్శించబడిందిఈ విజయాల ఉత్సాహం ముగియకముందే, తాజాగా మరో ఫోటో కాంటెస్ట్‌లోనూ పొనగంటి రాజు అరుదైన ఘనత సాధించారు ఆ పోటీలో ఆయనకు మొదటి స్థానం (ఫస్ట్ ప్లేస్)తో పాటు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్' కూడా లభించింది వైవిధ్యమైన కోణాల్లో ప్రకృతి సంస్కృతిని తన కెమెరాలో బంధిస్తూ వస్తున్న రాజు వరుస జాతీయ పురస్కారాలు సాధించడం పట్ల జమ్మికుంట ప్రెస్ క్లబ్ సభ్యులుస్థానిక ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# సాంకేతిక యుగానికి రాజీవ్ బాట: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట ఆగస్టు 20 ప్రజావాణి** ఆధునిక డిజిటల్ భారత్‌కు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అసలైన శిల్పి అని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడుతూ.. 40 ఏళ్లకే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఐటీ, టెలికాం రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ఆద్యుడిగా నిలిచారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేయడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి జీవం పోశారని తెలిపారు. భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, వివిధ హోదాల నాయకులు, సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు మానుకోవాలి: కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట ఆగస్టు 20 ప్రజావాణి** బీఆర్ఎస్ నాయకులు శవ, విగ్రహ రాజకీయాలు మానుకోవాలని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపై శవ రాజకీయాలు చేస్తూ, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై దుష్ప్రచారం చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి గ్రీన్‌చానల్ ద్వారా చికిత్స అందించడంతో పాటు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని గుర్తు చేశారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# రూపారెడ్డి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్ష విధించాలి

● ట్రస్మా ఆధ్వర్యంలో పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ
● నేటి పాఠశాలల బ ంద్ కు ట్రస్మా సంపూర్ణ మద్దతు



**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 20** నల్లగొండ జిల్లాలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి ని దారుణంగా హత్య చేసిన నిందుతులను కఠినాతి కఠినంగా శిక్షించాలని మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ రూపారెడ్డి ని దారుణ హత్య ఘటనపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులపైనే విద్యార్థులు దాడులకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రస్మా మండల అధ్యక్షుడు పెద్దపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో పెరుగుతున్న డ్రగ్స్ సంస్కృతి, చిన్నారులకు విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తున్న సెల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, హింసాత్మక కంటెంట్ లు విద్యార్థులను పెడదోవ పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను హతమార్చే స్థాయికి విద్యార్థులు దిగజారడం సమాజానికి తీరని మచ్చ అని తెలిపారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ నిర్మూలనకు ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ట్రస్మా మండల గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ,రూపారెడ్డి హత్య ఘటన రాష్ట్రాన్ని కలచివేసిం దన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలిని విద్యార్థులే అత్యంత కిరాతకంగా హత్య చేయడం సమాజం సిగ్గుపడాల్సిన విషయమని తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై, మానవత్వాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల అతిగారాబం, క్రమశిక్షణ లోపం వల్ల విద్యార్థుల్లో బాధ్యతారాహిత్యం పెరుగుతోందని, పాఠశాలల్లో క్రమశిక్షణ అమలు చేసే విషయంలో ఉపాధ్యాయులకు తగిన స్వేచ్ఛ, హక్కులు కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతో పాటు రూపారెడ్డి హత్య కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఘటనను నిరసిస్తూ పట్టణంలోని మార్కెట్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ, కుల, ప్రజా సంఘాల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు మద్దతు తెలుపుతూ, ర్యాలీలో భాగస్వాములయ్యారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లా సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే పాఠశాలల బంద్ కు ట్రస్మా నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు,సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు, మేధావులు, ప్రజలు ఈ నిరసన కార్యక్రమాలకు సహకరించి,అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రస్మా మండల ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, రాష్ట్ర నాయకులు రామ్ వేణు, వెంకటేశ్వర్లు, రవీందర్ లు పాల్గొన్నారు.

# బొలెరో ఢీకొని సింగరేణి ఉద్యోగి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు



**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 20** జిల్లాలోని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల వద్ద గల పంచముఖ హనుమాన్ విగ్రహం సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్హెచ్ఓ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి యడమనూరి కొమురయ్య పెద్ద కుమారుడు యడమనూరి సురేష్ (39) సింగరేణి సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. సురేష్ బుధవారం రాత్రి, తన స్నేహితుడైన గట్లే చిరంజీవి తో కలిసి కన్నాల నుండి బెల్లంపల్లి వైపుగా పల్సర్ బైక్ పై వస్తున్న క్రమంలో, రెబ్బెన నుండి హైదరాబాద్ వైపు అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన బొలెరో వాహనం (టిఎస్ 20 టి 1346) వీరి బైక్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్ తల, నడుము, కాళ్ళకు తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతని స్నేహితుడు గట్లే చిరంజీవికి తల, చేతులు, కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, బంధువులు వెంటనే క్షతగాత్రుడైన చిరంజీవిని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన బొలెరో డ్రైవర్ ఘటన జరిగిన వెంటనే వాహనాన్ని వదిలిపెట్టి, అక్కడి నుండి పరారయ్యాడని, బొలెరో డ్రైవర్ ను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలానికి మోర్లే మహేందర్ గా గుర్తించామని తెలిపారు. మృతుడి తండ్రి యడమనూరి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అనుమానితులు ఎదురైతే సమాచారం ఇవ్వాలి

● కమాన్ పూర్ ఏఎస్ఐ రహీం.



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 20.** అనుమానితులు ఎవరైనా ఎదురైతే సమాచారం ఇవ్వాలని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ రహీం అన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశాల మేరకు.పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ క్రాస్ రోడ్ ప్రజలతో అవగాహన కల్పించారు.ప్రజలు సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని అన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.ఎవరైనా బ్యాంకు వారని ఓటీపీలో అడిగితే చెప్పకూడదని అన్నారు.సైబర్ మోసాలు తీవ్రంగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ అలర్ట్ గా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబులు బాబు, మధునయ్య,సిబ్బంది అంజలి,తదితరులు పాల్గొన్నారు.

# తెర్లుమద్ది గ్రామ ప్రజల బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు

● బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు సర్పంచ్ బైతి దుర్గమ్మ వినతి.


గ్రామ పంచాయతి కార్యాలయము, తెర్లుమద్ది
Baithi Durgamma
SARPANCH

**ప్రజావాణి , ముస్తాబాద్** తెర్లుమద్ది గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ సిద్దిపేట బస్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి నుంచి ఉదయం 6 గంటలకు బస్సు ప్రారంభించి, సాయంత్రం 6 గంటలకు సిద్దిపేట నుంచి బస్సు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే సిద్దిపేట--కామారెడ్డి మధ్య నడిచే బస్సును ఇబ్రహీంపూర్, తెర్లుమద్ది మీదుగా నడిపించి, గ్రామస్థులకు కామారెడ్డికి వెళ్లే సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తే తెర్లుమద్ది గ్రామంలోని విద్యార్థులు, రోజువారీ కూలీలు, ఉద్యోగులు, ఇతర గ్రామస్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ బైతి దుర్గమ్మ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్సు సర్వీసు ప్రారంభించాలని ఆమె కోరారు.

# విద్యుత్ భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి:

● సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 20** వినియోగదారులతో సిబ్బంది సత్సంబంధాలు కొనసాగించాలి.. 1912 సేవలపై విస్తృత ప్రచారం కల్పించాలి టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, ఐఏఎస్ గురువారం పెద్దపల్లి సర్కిల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓఅండ్ఎం సిబ్బందితో సమావేశమై విద్యుత్ సరఫరా, వినియోగదారుల సేవలు, భద్రతా చర్యలు, విద్యుత్ అంతరాయాల నివారణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులు, సిబ్బంది మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. వినియోగదారుల సమస్యలను సానుకూల దృక్పథంతో స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా సంస్థపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యుత్ రంగంలో నిరంతరం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని సీఎండీ పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ భద్రతే ప్రథమ ప్రాధాన్యత విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎండీ స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా 'వన్ మినిట్ రూల్' పాటించాలని సూచించారు. ఏదైనా పని ప్రారంభించే ముందు ఒక నిమిషం ఆలోచించి,





ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను గుర్తించి, అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్న తర్వాతే పనిని ప్రారంభించాలని తెలిపారు. విద్యుత్ పనుల్లో భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదని, ప్రతి ఉద్యోగి తన భద్రతతో పాటు సహోద్యోగులు, వినియోగదారుల భద్రతకు కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని ఓఅండ్ఎం సిబ్బంది సీఎండీకి హామీ ఇచ్చారు. 1912 సేవలపై విస్తృత ప్రచారం వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అందుబాటులో ఉన్న 1912 టోల్‌ఫ్రీ విద్యుత్ సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సీఎండీ సూచించారు. ప్రతి వినియోగదారుడికి 1912 సేవల గురించి తెలియజేసి, విద్యుత్ సమస్యలు, ఫిర్యాదులను నమోదు చేసుకునేందుకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.
విద్యుత్ అంతరాయాలను మరింత తగ్గించేందుకు క్షేత్రస్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని, లోపాలను వేగంగా గుర్తించి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎండీ సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం, విద్యుత్ అంతరాయాలను తగ్గించడం, భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయడం, సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా పనిచేయడం వంటి అంశాల్లో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఎండీ దిశానిర్దేశం చేశారు. అనంతరం ఓఅండ్ఎం సిబ్బంది సీఎండీ సూచనలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాల నివారణ, వినియోగదారుల సేవల మెరుగుదల, విద్యుత్ అంతరాయాల తగ్గింపునకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్, డివిజనల్ ఇంజినీర్లు ఎస్. బాలయ్య, సీహెచ్. బ్రహ్మాచారి, ప్రభాకర్, ఎస్ఏఓ టి. తిరుపతయ్యతో పాటు పెద్దపల్లి జిల్లాకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భీమారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ భాస్కర్





**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 20** వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లాలోని మంచిర్యాల జోన్, జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది కిట్ సామగ్రి, దుస్తుల ధరింపు, క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి, వారి విధుల నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, ముఖ్యమైన రికార్డులు, కేసు దస్త్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని, కేసులు, ఇతర వివరాలను సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, న్యాయస్థానాలతో సమన్వయంతో పనిచేస్తూ, కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలతో మమేకమై పనిచేయాలని, నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కను నాటారు. ఈ తనిఖీలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వందలాది లీటర్లు వృథాగా పోతున్నా కదలని పంచాయతీ యంత్రాంగం

● మురుగునీరు కలిసిపోతోందని రోగాల భయంలో గ్రామస్థులు.



**చెన్నారావుపేట ఆగస్టు 20 ప్రజావాణి** ఒకవైపు చుక్క నీటికి అల్లాడే పరిస్థితులు కనిపిస్తుంటే.. మరోవైపు అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల శుద్ధి చేసిన మంచినీరు వృథాగా వీధులపాలవుతోంది. మండల కేంద్రంలోని అమీనాబాద్ (మామిళ్ళపల్లి) గ్రామపంచాయతీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో గత కొన్ని రోజులుగా ప్రధాన మంచినీటి పైప్లాన్ తీవ్రంగా లీకేజీ అవుతున్నా, పంచాయతీ పాలకులు కానీ, సంబంధిత అధికారులు కానీ కనీసం కన్నుతెరిచి చూడటం లేదని వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజలు, వార్డు వాసులు పలుమార్లు గ్రామపంచాయతీ కార్యాలయం మెట్లు ఎక్కినా ఫలితం శూన్యమని తేలిపోయింది. అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం.. నోటిమాటగా చెప్పాం.. అయినా ఏ ఒక్కరూ వచ్చి పరిశీలించిన దాఖలాలు లేవు అని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ వల్ల నిత్యం వేలాది లీటర్ల తాగునీరు వృథాగా మురుగుకాల్వల పాలవుతుంటే, మరోవైపు ఇళ్లకు అందాల్సిన నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆరోపించారు.
రోడ్డుపై నీరు.. వ్యాధుల భయం!
పైప్లాన్ నుంచి నీరు ఉబికి రావడంతో ఆ వీధిలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. కాలినడకన వెళ్లేందుకు కూడా వీలులేకుండా నీరు నిలిచిపోతుండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైగా, లీకేజీ ఉన్న చోట మురుగునీరు కూడా మంచినీటి పైపైన్లోకి చేరే ప్రమాదం ఉందని, అదే నీటిని తాగి రోగాల బారిన పడాల్సి వస్తుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిద్రమత్తు వదిలి తక్షణమే స్పందించాలని.. లీకేజీకి పూడ్చివేత పనులు (రిపేర్లు) చేపట్టి తమను ఈ సమస్య నుంచి గట్టెక్కించాలని తొమ్మిదవ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ప్రజావాణి శాయంపేట** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఐటీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విప్లవాత్మకమైన చైతన్యానికి కారణం రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. టెక్నాలజీ మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. మహిళలకు ప్రాధాన్యం ఉండాలని మహిళా సాధికారతకు అడుగులు వేసినవారు రాజీవ్ గాంధీ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సదర్ లాల్ సతీష్ లక్ష్మణరావు నాయకులు చల్లా చక్రపాణి చిందం రవి , వైనాల కుమారస్వామి నిమ్మల రమేష్ కొమ్ముల భాస్కర్ బాసని ప్రకాష్ మారపల్లి కటయ్య వరదరాజు సుదర్శన్ దామెరకొండ కొమురయ్య బాసని మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దు

● జీఓ నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి
● ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్

**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 20** రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ బోర్డ్ అయిన ఎస్బిటెట్ ని శక్తి స్కీమ్ లో విలీనం చేయడానికి తీసుకొచ్చిన జిఓ నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని పాలిటెక్నిక్ విద్యార్థులు, పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ను పాలిటెక్నిక్ విద్యార్థులు ముట్టడించారు. ఈ కార్యక్రమానికి వామపక్ష విద్యార్థి సంఘాలైన పిడిఎస్యూ, యూఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) నాయకులు మద్దతు ప్రకటించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని మానుకోవాలని సూచించారు. ఎన్నో రోజులుగా ఎస్బిటెట్ ద్వారా విద్యను



కొనసాగిస్తూ, భవిష్యత్తు ఇంజనీర్లు కావాలని పాలిటెక్నిక్ లో చేరుతున్న విద్యార్థులను, శక్తి అనే కొత్త స్కీమ్ తీసుకొచ్చి వారి భవిష్యత్తును అగమ్యగోచరంగా చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకే ఉద్యోగాలు కల్పించలేక నిరుద్యోగులుగా మిగులుతున్న సమయంలో, ఇంజనీరింగ్ లేదా ప్రోగ్రామింగ్ నేర్చుకుని, సాఫ్ట్వేర్ లేదా ఇంజనీరింగ్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలనుకునే విద్యార్థులను తీసుకొచ్చి, శక్తిలో



కలిపి వీరిని సైతం నిరుద్యోగులుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడిచిపెట్టి జిఓ నెంబర్ 97 ను వెంటనే రద్దు చేసి, ఎస్బిటెట్ ను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఢిల్లీ తరహాలో మరో జెన్ జెడ్ ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. దాని వల్ల ముఖ్యమంత్రి కుర్చీ పోతుందని గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, సన్నీ గౌడ్, తిరుపతి, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన గణన పత్రాలలో ఓబీసీ కాలాన్ని చేర్చాలి

● బీసీ సంఘాల ఆధ్వర్యంలో జనగణన పత్రులు దహనం

**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 20** కేంద్ర ప్రభుత్వం జనగణన పత్రాలలో ఓబీసీ కాలాన్ని చేర్చాలని బీసీ హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జన గణన ప్రతులల్లో ఓబీసీ కాలాన్ని చేర్చకపోవడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గల ఐబి చౌరస్తాలో సంఘం ఆధ్వర్యంలో జన గణన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, జన గణనలో భాగంగా బీసీ కులగణన చెప్పడతామని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ ఆ మాటను విస్మరించి, బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 1,2025న కేంద్ర క్యాబినెట్



సమావేశంలో దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చెప్పడతామని ప్రధాని ప్రకటించారని గుర్తు చేశారు. అయినప్పటికీ జనగణనలో భాగంగా కుటుంబాల తొలి దశ లెక్కింపులో ఓబీసీ కుటుంబాలను చేర్చాలన్న డిమాండ్ ను పట్టించుకోలేదని, 2వ దశలో కులగణన చెప్పడతామని హామీ ఇచ్చారని, కులగణన చేపడితే ప్రస్తుతమున్న రిజర్వేషన్ లు పెంచాల్సి వస్తుందన్న ఉద్దేశంతో, అదేవిధంగా చట్ట సభల్లో రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ ముందుకు వస్తుందని బీసీల లెక్కింపులో ఓబీసీలపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీసీల ఉద్యమ ఆకాంక్షను గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వచ్చే విదంగా బీసీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, ప్రజావాణి సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ వర్మ, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా మహమ్మద్ లతీఫ్, న్యాయవాది సురేందర్ చారి, బీసీ నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, పెద్దల చంద్రకాంత్ ,అంకం సతీష్ ,పడాల శివతేజ, ఆరండుల రాజేశం, బూర రవీందర్, బొంగోని విద్యాసాగర్ లు పాల్గొన్నారు.

# రూపారెడ్డిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

● కోదాడలో బీఆర్ఎస్వీ
● ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన, సంతాపం..

**కోదాడ, ఆగస్టు 20/ ప్రజావాణి** నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయురాలు రూపారెడ్డిని దారుణంగా హత్య చేసిన సైకో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) కోదాడ పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని డిమాండ్ చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో గంజాయి సేవిస్తున్న కొందరు విద్యార్థులను ఉపాధ్యాయురాలు రూపారెడ్డి మందలించినందుకు, వారు సైకోలుగా మారి ఆమెను కీచకంగా ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఉదంతాన్ని ఖండిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం కోదాడ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో రూపారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ.. చదువు చెప్పే గురువులపై ఇలాంటి ఘోరమైన దాడులకు పాల్పడడం సమాజానికే సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థి లోకం గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వారు హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పే మంచి మాటలను వింటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దారుణమైన ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థలు కఠినమైన జాగ్రత్తలు మరియు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన, సంతాప కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయుమ్, పార్టీ ముఖ్య నాయకులు సంపేట ఉపేందర్, షేక్ కరిముల్లా, మీరా, చలిగంటి వెంకట్, సతీష్, మణికంఠ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు ఆసిఫ్, కార్యదర్శులు, విద్యార్థి సంఘం నాయకులు తరుణ్, నవీన్, సిద్ధు, దీపక్, వితేష్, శివ, అవినాష్, లింగరాజు తదితరులు పాల్గొని రూపారెడ్డి అమరత్వానికి జోహార్లు అర్పించారు.

# నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మేయర్ దర్శి మధుకర్

**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 20** జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తీగల్పహాడ్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్, కార్పొరేటర్ తాళ్ళ సంపత్ రెడ్డి లు ప్రారంభించారు. ఈసందర్భంగా దర్శి మధుకర్ మాట్లాడుతూ, నేటి ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, చిన్ననాటి నుంచే సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని తెలిపారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు మొక్కలను సంరక్షిస్తూ, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



